


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 278 • పేజీలు : 12 • ఆదివారం 30 జూన్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## జగజ్జేతగా భారత్




విజయవాడ, జూన్ 29 (ఆంధ్రపత్రిక):5 ఓవర్లు.. 30 రన్స్. క్రీజులో డేంజరస్ బ్యాటర్లు హెన్రిచ్ క్లాసెన్.. డేవిడ్ మిల్లర్.. ఈ పరిస్థితులు చూస్తే ఎవరైనా దక్షిణాఫ్రికాదే విజయమనుకుంటారు. కానీ భారత బౌలర్లు అద్భుతం చేశారు. మొదట క్లాసెన్‌ను ఔట్ చేసి దక్షిణాఫ్రికాను ఒత్తిడిలోకి నెట్టారు. పదునైన బంతులు వేస్తూ సౌతాఫ్రికా బ్యాటర్లను బెదరగొట్టారు. మధ్యలో వికెట్లు తీస్తూ మ్యాచ్ పై పట్టు బిగించారు. చివరకు 7 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించి ప్రపంచ ఛాంపియన్లుగా నిలిచారు. 177 పరుగుల లక్ష్య ఛేదనలో ఒకానొకదశలో దక్షిణాఫ్రికా విజయం సాధించినట్లే అనిపించింది. కానీ చివరి 5 ఓవర్లలో భారత బౌలర్లు అనూహ్యంగా పుంజుకున్నారు. దక్షిణాఫ్రికాను ఒత్తిడిలోకి నెట్టేశారు. ఫలితంగా సఫారీలు విజయానికి 7 పరుగుల దూరంలో ఆగిపోయారు.



## మొదలైన అమర్‌నాథ్ యాత్ర

- భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రారంభం
- భక్తుల రక్షణ కోసం రక్షణ సిబ్బంది మోహరింపు

7లో



ధర్మపురి శ్రీనివాస్ మృతికి
## చంద్రబాబు సంతాపం

- ఆయన మృతి రాజకీయాల్లో తీరని లోటు
- ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి : ఏపీ చంద్రబాబు

7లో

## నేరుగా ప్రజల నుంచి
# వినతులు స్వీకరణ



- ప్రజా సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తాం
- సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత నాపై ఉంది
- అందరి నుండి వినతి పత్రాలు తీసుకున్న సీఎం చంద్రబాబు
- ప్రజల వినతులు చూస్తుంటే గత ఐదేళ్లలో ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుస్తోంది
- గత ప్రభుత్వం సరిగా పనిచేయకపోవడం వల్లే ప్రజలకు ఇన్ని సమస్యలు..
- ప్రజల ఇబ్బందులు చూస్తుంటే చాలా బాధగా ఉంది
- రహదారులను పట్టించుకోని గత ప్రభుత్వం
- వర్షాకాలం రావడంతో ప్రజలు రోడ్లపై తిరగలేక అవస్థలు
- రహదారులకు వెంటనే మరమ్మతులు చేయిస్తాం
- ప్రజలను కలిసేందుకు ఇకపై ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తాం



**అమరావతి, జూన్ 29 (ఆంధ్రపత్రిక):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తానని సీఎం. చంద్రబాబు అన్నారు. ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి వెళ్తానని ఇటీవల హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆయన ఎన్టీఆర్ భవన్‌కు వెళ్లారు. అక్కడే ప్రజల నుంచి మిగతా 7లో





## వారాహి అమ్మవారి
# సేవలో..

- కొండగట్టును దర్శించుకున్న పవన్ కళ్యాణ్
- ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం
- దారిపొడవునా అభిమానుల నీరాజనాలు
- పవన్‌కు ఘనస్వాగతం పలికిన ఆలయ సిబ్బంది
- 11 రోజుల పాటు దీక్షను పాటించనున్న పవన్

7లో

## పోలవరాన్ని అందరూ కలసి
# దెబ్బతీశారు



**విజయవాడ, జూన్ 29 (ఆంధ్రపత్రిక):** పోలవరం ప్రాజెక్ట్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్లుగా పోలవరం విధ్వంసానికి అసలు కారకులు బీజేపీ, టీడీపీ, వైసీపీ పార్టీలే కారణమని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ కట్టి 28లక్షల మిగతా 7లో

- పోలవరం విధ్వంసానికి బీజేపీ, టీడీపీ, వైసీపీలే కారణం
- ప్రాజెక్ట్ విషయంలో పంతాలకు పోయారు
- పోలవరంపై బిజెపిది సవతి తల్లి ప్రేమ..
- చంద్రబాబు మొదటి ఐదేళ్లలో చేసింది శూన్యం
- పోలవరం, సోమవారం అంటూ హడావిడి..
- రాష్ట్రంపై ఆర్థిక భారం పడకుండా చూడాలి
- బిజెపి, టిడిపి, వైసిపిలపై షర్మిల విమర్శలు



## రేషన్ మాఫియాకు అడ్డాగా
# కాకినాడ

- మాఫియాపై సీఐడీ విచారణ కోరతా
- పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- మంత్రి నాదెండ్ల మనోహర్

**కాకినాడ, జూన్ 29 (ఆంధ్రపత్రిక):** రేషన్ మాఫియాకు కాకినాడ అడ్డాగా మారిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పౌరసరఫరాల శాఖపై కాకినాడలో రెండో రోజు మిగతా 7లో

## 1న ఉదయమే పెన్షన్ల పంపిణీకి
# ఆదేశాలు

- చంద్రబాబు చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ
- పెనుమాకలో నేరుగా అందచేయనున్న బాబు
- పెన్షన్‌దారులకు చంద్రబాబు బహిరంగలేఖ
- మీ ఆశలు నెరవేర్చడమే తక్షణ కర్తవ్యం
- మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఒకేసారి రూ.1000 పింఛన్ పెంపు
- లేఖలో చంద్రబాబు వెల్లడి






**అమరావతి, జూన్ 29 (ఆంధ్రపత్రిక):**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వృద్ధాప్య పెన్షన్లను భారీగా పెంచారు. అన్ని రకాల పెన్షన్లను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తానే స్వయంగా వెళ్లి పంపిణీ చేయాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. తాడేపల్లి మండలం పెనుమాకలో పెన్షనర్ల మిగతా 7లో



## సరిహద్దుల్లో ఐదుగురు
# జవాన్లు మృతి

- వరద ఉధృతికి కొట్టుకు పోయిన ట్యాంక్
- ట్యాంక్‌తో సహ కొట్టుకు పోయిన ఐదుగురు జవాన్లు
- ఆకస్మిక వరదలే కారణమని రక్షణ శాఖ వెల్లడి
- తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన రాజ్‌నాథ్ సింగ్

7లో



## 1575 ఎకరాలు
# నోటీపై

- ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలను నోటీపై
- వెల్లడించిన సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్

7లో

## ప్రతిపక్షాల ఆరోపణలు
# సరికాదు

- విమానాశ్రయ ఘటనపై రాజకీయ విమర్శలు
- రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు
- కూలిన భవనం 15 ఏళ్ల క్రితంది
- అసత్యాలు ప్రచారం చేస్తున్నారు
- మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థికసాయం అందజేస్తాం
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు

న్యూఢిల్లీ, జూన్ 29: భారీ వర్షాల కారణంగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కూలిన ఘటనపై ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు విమర్శించారు. ఈ ఘటనతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. శనివారం మిగతా 7లో





## ఏయూలో అక్రమాలు,
# అన్యాయాలు

- వీసీ ప్రసాదరెడ్డి రాజీనామా చేసినా వదిలిపెట్టేది లేదు
- ఆంధ్ర విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకువస్తాం
- కూటమి ప్రజా ప్రతినిధులు ఏయూ సందర్శన

**విశాఖపట్నం, జూన్ 29 (ఆంధ్రపత్రిక):**దేవాలయం లాంటి ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని వైసిపి రాజకీయ కేంద్రంగా మార్చి భ్రష్టు పట్టించారని మాజీ వైస్ ఛాన్సలర్ మిగతా 7లో

## కాంగ్రెస్ సీనియర్ నేత ధర్మపురి శ్రీనివాస్
# మృతి



- రాజకీయాలకు అతీతమైన వ్యక్తి డిఎస్
- భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన వెంకయ్య
- కాంగ్రెస్ కండువా కప్పి నివాళి అర్పించిన మంత్రులు
- సిఎం రేవంత్, కెసిఆర్ సంతాపం

7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు


# ఐరోపా పాఠాలు

యూరప్‌ను వలసలు చుట్టుముట్టేస్తున్నాయి. ఈ ఖండంలోని చాలా దేశాలు విలవిలలాడిపోతున్నాయి. ప్రభుత్వాలు కూలిపోతున్నాయి. అల్లర్లు, నేరాలు, ఘోరాలు, అశాంతి ఆ దేశాలను అల్లకల్లోలం చేస్తున్నాయి.వీటికి పరిష్కారం లభించకపోగా,మరింత రగిలే ప్రమాద ఘంటికలే వినిపిస్తున్నాయి. వలసలు ఏ ఖండానికి, ఏ దేశానికి కొత్తకాదు.ఇతర దేశాల నుంచి అక్రమంగా వలస వచ్చినవారితోనూ,సక్రమంగా వలస వచ్చినవారితోనూ సమస్యలు పెరుగుతూనే వున్నాయి. భారతదేశం కూడా అందుకు మినహాయింపు కాదు. ప్రస్తుత అంశం యూరప్ విషయానికి వస్తే, వలసలు ప్రబలి, రోజుకొకరకమైన దుర్వార్త అక్కడి నుంచి వినాల్సివస్తోంది. ఇప్పటికే ఫ్రాన్స్‌లో అల్లర్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. నెదర్లాండ్‌లో ప్రభుత్వమే కూలిపోయింది. స్వీడన్‌లో ఘర్షణలు లేని రోజంటూ లేదు. స్విట్జర్లాండ్‌లో అశాంతి రాజ్యమేలుతోంది. బెల్జియం, జర్మనీలో అల్లర్లు,నేరాలుఘోరాలకు అదుపే లేదు. మానవతా దృక్పథంతో శరణు ఇచ్చినందుకు యూరప్ మొత్తం మూల్యం చెల్లించాల్సి వస్తోంది. శరణుకోరి ఆ యా దేశాలలో ప్రవేశించినవారి సంఖ్య కోట్లకు చేరుకుంది. వీరంతా మిగిలిన సామాజిక సమస్యలను సృష్టించడమే గాక, రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారు.ప్రభుత్వాల మనుగడే ప్రశ్నార్థకమవుతోంది. యుద్ధాలు, అంతర్యుద్ధాల కారణంతో యుగొస్లావియా, ఉక్రెయిన్, సిరియా, ఆఫ్ఘనిస్థాన్ మొదలైన దేశాలలో బాధపడేవారు యూరప్ దేశాల వైపు వస్తున్నారు. అతి ప్రమాదకరమైన విధానాల్లో సముద్ర ప్రయాణాలు చేస్తూ, కొందరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు.ముఖ్యంగా 2015లో వలసలు పెద్దఎత్తున పోటెత్తాయి. ఆ సంవత్సరాన్ని 'వలసల సంవత్సరం'గా అభివర్ణించారు. 2007-2011మధ్య కూడా వలసలు పెద్ద సంఖ్యలోనే జరిగాయి.ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదం పెరగడం కూడా వలసలపైన కీలక ప్రభావం చూపించింది, ఇంకా చూపిస్తూనే వుంది. 2022నాటికి వలసవచ్చిన జనాభా చూస్తే, జర్మనీలో 10.9మిలియన్లు, స్పెయిన్‌లో 5.4మిలియన్లు, ఫ్రాన్స్‌లో 5.3మిలియన్లు, ఇటలీలో 5మిలియన్లు ఉన్నట్లు సమాచారం. ఒక్క 2022లోనే యూరోపియన్ యూనియన్‌లో ఆశ్రమం కోరిన వారి సంఖ్య 6,32,430.అందులో ఆమోదం పొందిన వారి సంఖ్య 3.10 లక్షలు.ఇన్నేళ్ల పాటు వచ్చినవారు, వస్తున్నవారిలో అధికారికంగా కంటే అనధికారికంగా వచ్చిన వారి సంఖ్య అంచనాలకు మించి వుంటుంది. లక్షల్లో వలసవస్తున్న వీరిని కొన్ని దేశాలు అడ్డుకుంటున్నాయి. జర్మనీ వంటి కొన్ని దేశాలు మాత్రం ఆదుకుంటున్నాయి. పశ్చిమాసియా, దక్షిణాసియా, ఆఫ్రికా నుంచి పెద్ద సంఖ్యలో వలసలు జరిగాయి. అరబ్ విప్లవం తర్వాత టునీసియా, లిబియా, ఈజిప్ట్, యెమెన్, అల్జీరియా వంటి దేశాల నుంచి వలసలు వెల్లువెత్తాయి. చట్టవిరుద్ధంగా ప్రవేశించి నవారిలో ఎక్కువమంది గ్రీస్ ద్వారా వెళ్లినట్లు తెలుస్తోంది.వలసల ప్రభావం ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యవస్థలపై పడుతోంది.నివాసం, ఉపాధి కల్పించడం ప్రభుత్వాలకు పెనుసమస్యగా మారింది. వివిధ సమాజాల మధ్య సాంస్కృతిక ప్రయాణం పెద్దసవాల్ విసురుతోంది. ప్రస్తుతం యూరప్ లో ప్రముఖంగా కనిపిస్తున్న ఈ జాడ్యం మిగిలిన ఖండాలలోనూ రేపోమాపో శృతిమించ కపోదు. భిన్న సంస్కృతులకు,మతాలకు నిలయమై,అనేక దాడులకు ఆలవాలమై,ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా అవతరిస్తున్న భారతదేశం వలసల విషయంలో, ముఖ్యంగా మిగిలిన దేశాల నుంచి అక్రమంగా చొరబడిన వారి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. యూరప్ వలసల అంశంపై ప్రపంచ దేశాధినేతలు దృష్టి పెట్టాలి. ఆ యా దేశాల అంతర్గత సమస్యలను అరికట్ట డంలోనూ, మతోన్మాద ఉగ్రవాదం ప్రబలకుండా చూడడంలోనూ అందరూ కలిసి సాగాలి. యూరప్ అనుభవాలు మిగిలిన ఖండాలకు పెద్దగుణపాఠం!

# చర్చ సాగాలి!

పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చ సాగాల్సిందే. చర్చకు విపక్షాలు పట్టుబట్టాల్సిందే. చర్చలకు ప్రభుత్వం సహేతుకంగా సమాధానం ఇవ్వాల్సిందే. ఇటీవల నీట్ పరీక్షలపై దుమారం చెలరేగింది. పేపర్ లీకేజీ వ్యవహారం చూస్తుంటే ఇదంతా కొందరు ఆడిన డ్రామాగా కనిపిస్తోంది. లక్షలాదిమంది విద్యార్థులను మోసం చేసి..కొందరు తమ స్వార్థం కోసం పేపర్ లీక్ చేశారని అర్థం అయ్యింది. దీనిపై చర్చించాలని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. ఆయన పట్టుబట్టడం.. వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించడం జరిగింది. పార్లమెంట్ వాయిదా పడడంతో ఒకరోజు పార్లమెంట్ వృధా అయ్యింది. ప్రధాన ప్రతిపక్షం సమస్యలను ప్రస్తావించే క్రమంలో రూల్ పొజిషన్ కూడా స్టడీ చేయాలి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదించడం అవసరం. దీనిపై చర్చ జరుగుతుంది. ఈ చర్చలో నీట్‌పైనా చర్చించే అవకాశం ఉంటుంది. విపక్షం ఈ సందర్భంగా నీట్ అంశాన్ని ఉపయోగించుకుని ఉండాల్సింది. కానీ చర్చకు పట్టుబట్టడంతో పార్లమెంట్ ఉభయసభలు వాయిదా పడ్డాయి. పార్లమెంట్ స్తంభించిందన్న వార్తలు వచ్చాయి. దీంతో ఈ సమస్య ఆ ఒక్కరోజుతోనే ముగిసింది. కానీ చర్చ సాగివుంటే నిజాలు బయటకు వచ్చేవి. నిజానికి అనేక అంశాలు గత పదేళ్లుగా నానుతున్నాయి. వీటన్నింటిని చర్చించే సత్తా కలిగిన విపక్షం ఇప్పుడు లోక్‌సభలో ఉంది. పార్లమెంట్ సమావేశాలు నిముషం కూడా వృధా కాకుండా చూస్తూనే.. చర్చకు తెరలేపాలి. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం, వాకౌట్లు చేయడం పాతపద్ధతి. రూల్ పొజిషన్ మేరకు నోటీసులు ఇచ్చి చర్చ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విపక్షం వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. అప్పుడే సమస్యల వ్యవహారం ప్రజల ముందుకు వస్తుంది. పార్లమెంటులో పాలకుల దుర్నీతిని ఎండగట్టేందుకు వ్యూహం కూడా కావాలి. అధికారపక్షం పార్లమెంట్ వాయిదానే కోరుకుంటుంది. ఇది గమనించాల్సి ఉంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటు ఉభయసభలు శుక్రవారం దద్దరిల్లాయి. నీట్‌పై సమగ్ర చర్చను చేపట్టాలన్న తమ డిమాండ్‌కు అధికారపక్షం అంగీకరించకపోవటంతో ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తొలుత చర్చిద్దామని, ఆ సందర్భంగా నీట్‌పైనా చర్చ జరపవచ్చున్న ప్రభుత్వ సూచనకు విపక్షాలు అంగీకరించలేదు. దీంతో ఉభయసభల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఫలితంగా పలుమార్లు వాయిదా పడ్డాయి. ఉదయం లోక్‌సభ సమావేశం కాగానే.. నీట్‌తోపాటు ఇతర పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైన ఘటనలపై చర్చను కోరుతూ కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇతర కార్యకలాపాలను రద్దు చేసి పేపర్ లీకేజీలపై చర్చను చేపడదామని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. ఇటీవల దివంగతులైన 13 మంది మాజీ ఎంపీలకు తొలుత నివాళి అర్పిద్దామన్నారు. నివాళి ముగియగానే విపక్ష ఎంపీలు మళ్లీ తమ డిమాండ్‌ను కొనసాగించారు. నీట్ చాలా ముఖ్యమైన అంశమని, దానిపై చర్చ అవసరమని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అయితే, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరపాలని ఇప్పటికే నిర్ణయించామని, ఆ చర్చలోనే అన్ని అంశాలనూ లేవనెత్తవచ్చని, తగిన సమయం ఇస్తానని స్పీకర్ చెప్పారు. దీనిని అవకాశంగా తీసుకుని నీట్‌పై చర్చ చేసివుంటే లక్ష్యం నెరవేరేది. కానీ ఈ అవకాశాన్ని విపక్షం వృధా చేసుకుంది. సభలో ప్రతిష్టంభన నేపథ్యంలో స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇటువంటి గందరగోళమే నెలకొంది. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చను పక్కనపెట్టి, ముందుగా నీట్‌పై చర్చిద్దామని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఇలా చేయడం విపక్షానికి తగిన పనికాదు. విపక్షం తమ పంతం నెరవేరిందని, సభ వాయిదా పడిందని అనుకుంటే పప్పులో కాలేసినట్లే. గతంలో లాగా ప్రతిష్ఠంభన కార్యక్రమాలతో ప్రజల సమస్యలకు పరిష్కారం దొరకదు. చర్చలు జరిపి ప్రభుత్వం దిగివచ్చేలా చేయాలి. నిజానికి దేశం ఇప్పుడు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటోంది. గత పదేళ్లుగా మసిపూసి మారేడుగాయ చేశారు. రూపాయి విలువ రోజురోజుకూ పతనం అవుతోంది. దేశంలో ఆర్థిక దుస్థితిని పరిశీలించి అడ్డుకట్ట వేసే చర్యలు కానరావడం లేదు. ధరలు మోత మోగిస్తున్నాయి. సగటు కుటుంబానికి నెలకు 50వేలు లేనిదే పూట గడవలేని దుస్థితి నెలకొంది. జిఎస్టీలు తగ్గించడం, ఇన్‌కమ్ టాక్స్ పరిమితి పెంచడం, ఉపాధి రంగాలను బలోపేతం చేయడం వంటి అత్యవసర చర్యలపై కేంద్ర,రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. ఆర్థికంగా దేశాన్ని బలోపేతం చేసే చర్యలపై మోడీ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడంలేదు. అసత్యాలు, అర్థసత్యాలతో ఎప్పటికప్పుడు నెట్టుకురావడం కాక, ప్రజల మనసుల్లో రక్షకులుగా చిరస్థాయి గా నిలిచి పోయేందుకు పాలకులు కృషి చేయాలి. అలాగే ఆర్థికంగా అతిపెద్ద చర్యలకు ఉపక్రమించాలి. ప్రధానంగా ఉపాధిరంగాలను విపరీతంగా ప్రోత్సహించాలి. ప్రజలకు అవసరమైతే వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. చిన్నాచితకా వ్యాపారాలు, ఉపాధి అవకాశాలకు ప్రోత్సాహకాలు ఇవ్వనతవరకు దేశ అర్థికస్థితి కుదుట పడదని గుర్తించాలి. ఇవన్నీ కూడా చర్చించడానికి వేదిక లేదు. మోడీ ఏకీకృత సామ్రాజ్యం నిర్మించు కోవడంతో ఆ కోటలోకి ప్రవేశించే ఆస్కారం లేకుండా పోయింది. అందువల్ల ఈ సమస్యలను కేవలం పార్లమెంటులోనే చర్చించేలా విపక్షం పక్కాగా వ్యూహం పన్నాలి. అప్పుడే పార్లమెంటులో ప్రజల సమస్యలు చర్చకు వస్తాయి. అందుకు అనుగుణంగా విపక్షం నడుచుకోవాలి. పార్లమెంట్ స్తంభన అన్న పాతపద్ధతులకు దూరంగా ఉంటేనే మేలు.

# అసమాన మేధావి నాగేశ రామచంద్ర రావు

**చింతామణి నాగేశ రామచంద్ర రావు జయంతి**



సి.ఎన్.ఆర్.రావుగా ప్రసిద్ధిచెందిన చింతామణి నాగేశ రామచంద్ర రావు (జూన్ 30, 1934) భారతీయ శాస్త్రవేత్త. భారత రత్న పురస్కార గ్రహీత. ప్రొఫెసర్ సీఎన్ఆర్ రావు రసాయన శాస్త్ర పరిశోధకులు.సాలిడ్ స్టేట్, స్ట్రక్చరల్ కెమిస్ట్రీ విభాగంలో అనేక అంశాలు ఆయన వెలుగులోకి తెచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 60 విశ్వ విద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. సి.వి.రామన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంల తరువాత భారతరత్న అవార్డుకు ఎంపికైన మూడవ శాస్త్రవేత్త. ఆయన 1934 జూన్ 30న బెంగళూరులో ఓ కన్నడ భాష మాట్లాడే దేశస్థ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి హనుమంత నాగేశ రావు విద్యాశాఖలో ఉద్యోగి. అమ్మ నాగమ్మ. నాగమ్మ ప్రాథమిక విద్య వరకే చదివినా ఆయనకు ఆమే తొలి గురువు. భారత రామాయణ కథలు, పురందర దాసు కీర్తనలు మొదలైనవి వినిపించేది. నాన్న ఆంగ్లం నేర్పించేవారు. రామచంద్ర ఉన్నత పాఠశాలలో ఉన్న సమయంలో భారత స్వాతంత్ర్యోద్యమం ఊపందుకుంది. ఆ సమయంలో సుభాష్ చంద్రబోస్ ఆయనకు ఆరాధ్య నాయకులు. నేతాజీ పోరాటాన్ని గురించి మిత్రులకు కథలుగా చెప్పేవారు.పదేళ్ళు నిండక మునుపే లోయర్ సెకండరీ పరీక్షల్లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడయ్యారు. పెద్దయ్యేకొద్దీ స్వాతంత్ర్యోద్యమ తీవ్రత కూడా పెరిగింది. అందుకు గాంధీ టోపీ, ఖద్దరు ధరించారు. ఉన్నత పాఠశాల విద్య పూర్తయ్యే సరికి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ మైసూరు సంస్థానం మాత్రం ఇంకా మహారాజుల పాలనలో ఉండేది. దాన్ని భారత్ లో విలీనం చేయాలంటూ పోరాటం మొదలైంది. రామచంద్ర కూడా ఆ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ చదువును మాత్రం నిర్లక్ష్యం చేయలేదు. పదిహేడేళ్ళకే బీయెస్సీ పట్టా అందుకుని మైసూరు విశ్వ విద్యాలయంలో సరికొత్త రికార్డు నెలకొల్పారు.మైసూరు విశ్వవిద్యాలయం నుంచి 1951లో, ఆయన బీ.ఎస్సీ. డిగ్రీ పుచ్చుకున్న తరువాత కాశీ హిందూ విశ్వ విద్యాలయంలో మాస్టర్స్ చదువు పూర్తి చేసుకొని, 1958లో పుర్ద్యూ యూనివర్సిటీలో పి.హెచ్.డి. సాధించి బెంగళూరు లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో లెక్చరర్‌గా చేరారు. 1963లో కాన్పూర్ ఐఐటీలో అధ్యాపకునిగా చేరారు.1984-1994 మధ్య కాలంలో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కి డైరెక్టరుగా పనిచేశారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం, కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయం, కాలిఫోర్నియా విశ్వ విద్యాలయాలలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. "జవహర్ లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రిసెర్చి" సంస్థను స్థాపించారు. ఇంకా చాలా ఉన్నత పదవులు నిర్వహించారు. సాలిడ్ స్టేట్ కెమిస్ట్రీ, మెటీరియల్ సైన్సు రంగాలలో సి.ఎన్. ఆర్. రావు శాస్త్రవేత్తగా ప్రసిద్ధుడ య్యారు. ట్రాన్సిషన్ మెటల్ ఆక్సైడుల గురించి అతని పరిశోధనలు ఆ రంగంలో ముఖ్యమైనవి. నానో పదార్థాల రంగంలో రావు విశేష కృషి చేశారు. 1400 పరిశోధన పత్రాలను వెలువ రించారు. 45 పుస్తకాలు ప్రచురించారు. పద్మశ్రీ, పద్మ విభూషణ్, కర్ణాటక అత్యున్నత పురస్కారం కర్ణాటక రత్న పురస్కారాలను అందుకున్నారు. 2000 సంవత్సరంలో రాయల్ సొసైటీ ఆయనకు హ్యూగ్స్ మెడల్‌ను అందించింది. 2005 నుంచి ప్రధాన మంత్రి శాస్త్రీయ సలహా మండలికి అధిపతిగా ఉన్నారు. ఆయన 1963 నుంచి 1976 వరకూ కాన్పూర్ ఐఐటీలో డీన్‌గా వ్యవహరించారు.1984 నుంచి పదేళ్ల పాటు ఐఐఎస్‌సీకి సంచాలకులుగా పని చేశారు. సాలిడ్ స్టేట్, స్ట్రక్చరల్ కెమిస్ట్రీ విభాగానికి, పదార్థ పరిశోధన ప్రయోగ శాలకు వ్యవస్థాపక ఛైర్మన్. బెంగళూరులోని జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్‌కు ఆయన వ్యవస్థాపకులు. 1968-శాంతి స్వరూప్ భట్నాగర్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రైజు, 1974-పద్మశ్రీ, 1985-పద్మ విభూషణ్, 2000-కర్ణాటకరత్న, 2000-హ్యూస్ మెడల్ - రాయల్ సొసైటీ, 2004-భారత ప్రభుత్వం నుండి ఇండియా సైన్సు అవార్డు పొందిన మొదటి వ్యక్తి. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్, అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్, ఫ్రెంచ్ అకాడమీ, జపాన్ అకాడమీ, ఫ్రాన్సు ప్రభుత్వంచే అవార్డులు, 2013లో అత్యున్నత -భారతరత్న అవార్డు పొందారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల

# దేశసేవకే జీవితం అర్పించిన దేవులపల్లి సత్యవతమ్మ

సంపన్న కుటుంబంలో జన్మించారు. అల్లారుముద్దుగా పెరిగారు. 25 ఏళ్ళు నిండకుండానే వైధవ్యం ప్రాప్తించింది. ఖద్దరు ధరించటం ప్రారంభించి, జీవితాంతం కొనసాగించారు. స్వయంగా రాట్నం వడకటం ప్రారంభించారు. ఖద్దరు వస్త్రాలు, ఉప్పు అమ్మటం కొనసాగించారు. శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నారు. అరెస్టు చేయబడి జైలు జీవితం గడిపారు. నిరుపేద కుటుంబాల వారిని, వితంతువులను అక్షరాస్యులుగా మార్చటానికి అహర్నిశలూ శ్రమించారు. బాలసరస్వతి సేవాసమాజం ప్రారంభించారు. మహిళలకు చేతివృత్తులు నేర్పటం కొనసాగించారు. చక్కటి భాషతో స్వాతంత్ర్యోద్యమ విషయాలను, గాంధీజీ నాయకత్వాన్ని ఉటంకిస్తూ చక్కటి గేయాలు రాసి, వినిపించటం కొనసాగించారు. 94 ఏళ్ళ వయస్సులో స్వర్గస్తురాలైనారు దేవులపల్లి సత్యవతమ్మ. సత్యవతమ్మ 1893 జూన్ 15న జన్మించింది. పశ్చిమ గోదావరి జిల్లాలోని అత్తిలి వీరి జన్మస్థలం. వంగల సుబ్బమ్మ, వాసుదేవుడు దంపతులు ఈమె తల్లిదండ్రులు. అయిదుగురు మగపిల్లల తర్వాత జన్మించిన సత్యవతమ్మ అల్లారుముద్దుగా పెరిగారు. సోదరులు కూడా ఆమె పట్ల అనురాగంగా వుండేవారట. ప్రాథమిక విద్యను అత్తిలిలో పూర్తి చేసిన సత్యవతమ్మ మాధ్యమిక విద్య నేర్పటానికి రాజమండ్రి వెళ్ళారు. కుటుంబమంతా గారాబంగా చూడటం వల్ల, రాజమండ్రిలో మాధ్యమిక విద్యను పూర్తి చేయకుండా తిరిగి వచ్చేశారు. తల్లి సుబ్బమ్మ మంచి సాహిత్యపరురాలు. సత్యవతమ్మ గారాబంగా పెరిగినా తల్లి వద్ద సాహిత్య విలువలు ఆకళింపు చేసుకున్నారు. క్రమక్రమంగా సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. సాహిత్యంపై పట్టు సాధించాలంటే తాను మధ్యలో ఆపేసిన చదువు పూర్తి చేయాలనే నిర్ణయానికి వచ్చారు. తిరిగి పాఠశాలలో చేరారు. ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తి చేశారు. 1911లో (18వ ఏట) పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన దేవులపల్లి రామమూర్తితో సత్యవతమ్మ వివాహం జరిపించారు తల్లిదండ్రులు. ఆడపిల్లకు జన్మనిచ్చింది. విధి వక్రించింది. దేవులపల్లి రామమూర్తి మరణించారు. వైధవ్యం అనుభవిస్తూ పుట్టింటనే కాలం గడుపుతూ, స్వాతంత్ర్యోద్యమ సమాచారం తెలుసుకుంటూ కాలం గడిపేవారు. సోదరుడు వంగల దీక్షితులు ఆమెకు అండగా వుంటూ ముందుకు నడిపించారు. 1920లో అఖిల భారత చరఖాసంలో సభ్యురాలిగా చేరారు. రాట్నంపై నూలు వడకటం నేర్చుకున్నారు. వైధవ్యం ప్రాప్తించినప్పటి నుంచి తెల్లవస్త్రాలు ధరించటం ప్రారంభించిన సత్యవతమ్మ చరఖా తిప్పటం మొదలెట్టినప్పటి నుంచి ఖద్దరు వస్త్రాలు ధరించటం ప్రారంభించారు. అదే పరమార్థంగా భావించి జీవితాంతంకొనసాగించారు. జాతీయోద్యమం పట్ల మక్కువ పెంచుకొని ఖద్దరు వస్త్రాలు విక్రయించటం ప్రారంభించారు. 1923లో కాకినాడలో నిర్వహించబడిన కాంగ్రెసు మహాసభలకు వెళ్ళారు. ఆ సందర్భంగా దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌తో పరిచయమైంది. ఆ పరిచయం జాతీయోద్యమంపై మరింత మక్కువ పెంచింది. ఖద్దరు, ఉప్పు అమ్మకం కొనసాగించారు. 1930లో ప్రారంభమైన ఉప్పు సత్యాగ్రహంలో చురుకైన పాత్ర పోషించారు. 1930 ఏప్రిల్ 11న మట్లపాలెంలోను, 13న నాగిడిపాలెంలోను ఉప్పు శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నారు. ఏప్రిల్ 16, 17 తేదీల్లో తణుకులో గాంధీచౌక్ వద్ద స్వాతంత్ర్య సమరయోధుల బహిరంగసభ నిర్వహించబడింది. యర్రమిల్లి రామనాథం దీనికి అధ్యక్షత వహించారు. సత్యవతమ్మ, జవ్వాది సుబ్బమ్మల వలె ప్రతి మహిళ జాతీయోద్యమం పట్ల మక్కువ పెంచుకోవాలని, ఉద్యమం ఉధృతరూపం దాల్చేలా ప్రతి మహిళ వ్యవహరించాలని యర్రమిల్లి రామనాథం ప్రశంసించారు. అధ్యక్షుల ప్రసంగం తర్వాత సత్యవతమ్మ భీమవరం సత్యాగ్రహ శిబిరం నుండి తెచ్చిన సత్యాగ్రహ లవణం (ఉప్పు) విక్రయించారు. సుమారు 100 మంది సత్యాగ్రహం లవణాన్ని కొనుగోలు చేశారట. ఏప్రిల్ 22న తణుకు కాంగ్రెసు కమిటీ సమావేశమై తాలూకా మొత్తం ఖద్దరు ప్రచారం చేయటం కోసం యర్రమిల్లి రామనాథం అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటయింది. దానిలో తొమ్మిది మంది సభ్యులు కాగా, సత్యవతమ్మ మాత్రమే మహిళాసభ్యురాలు కావటం విశేషించదగ్గ విషయం. కొవ్వలి సుబ్బారావు, కనకమ్మలతో కలిసి సత్యవతమ్మ ఖద్దరు మూటలు నెత్తిన పెట్టుకొని తాలూకా మొత్తం తిరుగుతూ ఖద్దరు ప్రచారం చేస్తూ, ఖద్దరు అమ్మకాలు కొనసాగించారు. 1931లో బొంబాయిలో అఖిల భారత సేవాదళ శిబిరం తరఫున స్త్రీలకు ప్రత్యేక శిక్షణ యిచ్చారు. సత్యవతమ్మ ఈ శిక్షణకు హాజరై కర్రసాము, డ్రిల్లు, మార్చింగ్ లాంటి వాటిలో శిక్షణ పొందారు. ఆ సందర్భంగానే కమలా బాయ్ ఛటోపాధ్యాయ్, సరోజినీనాయుడు లాంటి వారితో పరిచయాలు ఏర్పడ్డాయి. ఆ తర్వాత మరింత అంకితభావంతో ముందుకు సాగారు. గాంధీజీ రెండవ రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరయ్యేందుకు బొంబాయి వచ్చినప్పుడు హార్బరులో జాతీయ పతాకాలతో స్వాగతం పలికిన స్త్రీ సేవాదళంలో సత్యవతమ్మ కూడా ఒకరు. 1932లో శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభమైనప్పుడు తణుకు పట్టణంలో విధించిన 144 సెక్షన్‌ను సత్యవతమ్మ ధిక్కరించి మద్యం దుకాణాలు, విదేశీ వస్త్ర దుకాణాలు మూయించి, పోలీసుల చేత లాఠీ దెబ్బలు తిన్నారు. సత్యవతమ్మను పోలీసులు అరెస్టు చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా ఆరు నెలలు కఠిన కారాగార శిక్షతో పాటు 200 రూపాయల జరిమానా కూడా విధించారు. సత్యవతమ్మ వాడుకునే రాట్నం, ఆమె చేతి బంగారుగాజులు పోలీసులు తస్కరించారు. ఈ విషయాలు పొందుపరుస్తూ సత్యవతమ్మ హైకోర్టును ఆశ్రయించగా, పోలీసులను మందలించి, శిక్ష తగ్గించిన హైకోర్టు, ఆమె శిక్షాకాలం పూర్తి కాకుండానే విడుదల చేసింది. అకాల మరణం పాలైన కూతురు పేరున బాలసరస్వతి సేవాసమాజం స్థాపించారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో సంస్కృత పాఠశాల, బాలికల హైస్కూలు, గ్రంథాలయాలను కొనసాగించారు. మహిళలకు టైపు, చేతివృత్తులలో శిక్షణ యిప్పించే ఏర్పాట్లు చేశారు. చక్కని భాషలో అనేక గేయాలు రచించి, జాతీయోద్యమం ముందుకు సాగటానికి దోహదపడ్డారు. 1974లో రాష్ట్ర ప్రభుత్వం తామ్రపత్రంతో సత్యవతమ్మను సత్కరించింది. 1976లో స్వాతంత్ర్య దినోత్సవం రోజున రాజమండ్రి ఇన్నర్ వీల్ క్లబ్ ఘనంగా సత్కరించింది. దేశసేవకే జీవితాంతం కృషి సల్పిన సత్యవతమ్మ 1987 జూన్ 30న స్వర్గస్తురాలైనారు.

- దాసరి ఆళ్వారస్వామి

# కుంభకర్ణుడు నిద్ర?

ఎంత లేపినా నిద్ర లేవకపోతే కుంభ కర్ణుడిలా నిద్ర ఏంటి?అని అంటాం. అసలు కుంభకర్ణుడు అంతలా నిద్రపోవటానికి కారణం ఏంటి? అసలేం జరిగింది? కైకసి పుత్రులైన రావణ, కుంభకర్ణ, విభీషణులు బ్రహ్మదేవుణ్ని సంతోషపెట్టి వరాలు పొందాలని ఘోరమైన తపస్సు ప్రారంభిస్తారు. రావణుడు వెయ్యి సంవత్సరాల తపస్సు పూర్తికాగానే ఒక తలను పూర్ణాహుతి కావిస్తూ పదివేల సంవత్సరాలు తపస్సు చేసి తన పదో తలను కూడా ఆహుతి చేయబోతుండగా బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకొమ్మంటాడు. తనకు మరణం లేని వరం ప్రసాదించమంటాడు. అలాంటి వరం ప్రసాదించడం అసాధ్యమంటూ మరేమైనా కోరుకొమ్మంటాడు బ్రహ్మ. మానవులు తనకు గడ్డిపరకల వంటివారని, కనుక దేవతలు, గరుడ, గంధర్వ, పన్నగ, యక్షుల చేతిలో చావు లేకుండా వరం కోరుకుంటాడు రావణుడు. అలాగేనని అనుగ్రహించిన బ్రహ్మ రావణుడు బలి ఇచ్చిన తొమ్మిది తలలు తిరిగి పుట్టేలా కూడా వరం ఇస్తాడు. కుంభకర్ణుడు గ్రీష్మ రుతువులో అగ్ని మధ్య నిలబడి, వర్షరుతువులో వానలో తడుస్తూ, శిశిరరుతువులో నీటి నడుమ నిలబడి పదివేల సంవత్సరాలు తపస్సు చేస్తాడు. అతడి తపస్సుకు మెచ్చి పరమేష్టి వరమీయ సంకల్పించగానే అతడికి వరాలు ప్రసాదించవద్దని దేవతలు అడ్డుపడతారు. సరస్వతీదేవిని కుంభకర్ణుడి నాలుకపై ప్రవేశపెట్టి బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై వరం కోరుకొమ్మంటే- నిర్దయ బదులు సరస్వతీదేవి ప్రేరణతో నిద్దుర కావాలంటాడు కుంభకర్ణుడు. తథాస్తు అంటాడు కమలాసనుడు. విభీషణుడు ఒంటికాలిపై నిలబడి అయిదు వేల సంవత్సరాలు, సూర్యుడి గతిని అనుసరించి తిరుగుతూ మరో అయిదువేల సంవత్సరాలు తపస్సు చేస్తాడు. అతడి తపస్సుకు మెచ్చి బ్రహ్మ వరం కోరుకొమ్మంటే విభీషణుడు కష్టాలు అనుభవిస్తున్న సమయంలోనూ తన బుద్ధి ధర్మమందే నిలిచి ఉండాలని, సర్వకాల సర్వావస్థల్లో తన బుద్ధి ధర్మమార్గాన్ని వీడిపోకుండా ఉండేలా అనుగ్రహించమని కోరతాడు. ముగ్గురు సోదరులు ఒకేసారి పదివేల సంవత్సరాలు ఘోర తపస్సు చేసినా వారి బుద్ధులను బట్టి వరాలు పొందగలిగారు. లోకాలను జయించి చిరంజీవి కావాలనుకున్న రావణుడి కోరిక నెరవేరలేదు. కోరకుండానే చిరంజీవి కాగలిగాడు విభీషణుడు.



కుంభకర్ణుడు శయన మందిరంలో నిద్రావస్థలో ఉండిపోయాడు. ఇది కుంభ కర్ణుడి నిద్ర వెనుక ఉన్న కారణం. శ్రీరాముడు కుంభకర్ణుడుని సంహరించుట సుగ్రీవుడు కుంభకర్ణుడి చెవులూ, చెక్కిళ్ళూ కొరికి ఒక్క గంతుతో రాముడి వద్దకు వెళ్ళి పోయాక కుంభకర్ణుడు దేహమంతా రక్త ధారలు కారుతూ ఒక్క క్షణంపాటు కొండలాగా నిలబడిపోయి తిరిగి యుద్ధభూమికే బయలుదేరాడు. తన చేతిలో ఆయుధం లేదని జ్ఞాపకం వచ్చి అతనొక భయంకరమైన ముద్గరాన్ని దారి లోనే ఎత్తుకుని యుద్ధరంగానికి వెళ్ళాడు. అక్కడ తన కోపావేశంతో కనిపించిన ప్రాణులన్నిటినీ పట్టుకుని తినసాగాడు. వారిలో వానరులతోబాటు రాక్షసులు కూడా తన నోట పడుతున్న సంగతి కూడా కుంభ కర్ణుడు గమనించలేదు. వానరులు అతనికి అందకుండా పారి పోతుంటే కుంభకర్ణుడు వారిని వెన్నంటి తరిమి పట్టుకుని 'వేల సంఖ్యలో తినేశాడు. ఇది చూసి లక్ష్మణుడు కుంభకర్ణుణ్ణి ఎదిరించి, అతని పై బాణాలు వేశాడు. కాని బాణాలను కుంభకర్ణు డే మాత్రమూ లక్ష్య పెట్టలేదు. అతను అందిన వానరు లను పట్టుకుని తింటూ రాముడి కేసి పోసాగాడు. రాముడొక భయంకరమైన అస్త్రాన్ని వేసి కుంభకర్ణుడి రొమ్ములో కొట్టాడు. ఆ దెబ్బకు కుంభకర్ణుడి నోట జ్వాలలు వెలువడ్డాయి. అతను పడిపోయాడు. కుంభకర్ణుడు మళ్ళీ లేవకుండా అతనిపై ఎక్కినుంచోమని లక్ష్మణుడు వానరులతో చెప్పాడు. అయితే కుంభకర్ణుడు తన పైకి ఎక్కిన వానరులను చీమలను దులిపినట్టు దులిపేశాడు. అది చూసి రాముడు కుంభకర్ణుణ్ణి సమీపించి తన వింటి నారిని మోగించాడు. కుంభకర్ణుడు లేచి నిలబడి పెద్దపర్వతంలాగా రాముడికెదురు వచ్చాడు. రాముడతన్ని చూసి, "కుంభకర్ణా భయపడకు! రా! ఇంద్రుణ్ణి జయించావు కాబోలు. నేను ఇంద్రుణ్ణి కాదు, రాముణ్ణి! నిన్నిప్పుడే ఒక్క క్షణంలో చంపబోతున్నాను," అన్నాడు. "నేను కూడా విరాధుణ్ణి కాను, కబంధుణ్ణి, ఖరుణ్ణి, వాలినీ, మారీచుణ్ణి కూడా కాను, కుంభకర్ణుణ్ణి! వచ్చాను! నీ ప్రతాప మేమిటో నాకు చూపించు, ఆ తరవాత నిన్ను తినేస్తాను," అన్నాడు కుంభకర్ణుడు. రాముడు వేసిన మామూలు బాణాలు కుంభకర్ణుణ్ణి ఏమీ చెయ్యలేక పోయాయి. సాలవృక్షాలను ఛేదించి, వాలిని చంపిన బాణాలు కూడా కుంభకర్ణుడి పైన వ్యర్థమై పోయాయి. చేతిలో ఉన్న ముద్గరాన్ని గుండ్రగా తిప్పుతూ రాముడి బాణాలలో కొన్ని తనకు తగలకుండా చేసుకున్నాడు కుంభకర్ణుడు. అప్పుడు రాముడు కుంభకర్ణుడి పైన వాయువ్యాస్త్రం ప్రయోగించాడు. అది ముద్గరం పట్టి ఉన్న కుంభకర్ణుడి చేతిని ఖండించేసింది. కుంభకర్ణుడు పెద్దగా అరిచాడు. అతడి చెయ్యి తెగినప్పుడు దాని కింద పడి కొందరు వానరులు నలిగి చచ్చారు. కుంభకర్ణుడు ఒక చెయ్యి పోగొట్టుకుని, రెండో చేత్తో ఒక మహా వృక్షాన్ని పెరికి రాముడి పైకి వచ్చాడు. రాముడు ఐంద్రాస్త్రంతో కుంభకర్ణుడి రెండో చేతిని కూడా, చెట్టుతో సహా, నరికేశాడు. తరువాత అతను రెండు అర్ధచంద్ర బాణాలతో కుంభకర్ణుడి పాదాలు నరికేశాడు. కుంభకర్ణుడు పర్వతం లాగా విరుచుకు పడిపోయి, గుహలాటి నోరు తెరిచి గర్జిస్తుంటే, రాముడా నోటి నిండా బాణాలు కొట్టాడు. కుంభకర్ణుడు మూర్ఛ పోయి ఉన్న స్థితిలో రాముడొక దివ్యాస్త్రంతో కుంభకర్ణుడి తల నరికేశాడు. మహా బలశాలి అయిన కుంభకర్ణుడు చావటంతో రాక్షసులు హాహాకారాలు చేశారు. వానరుల ముఖాలు వికసించాయి. కుంభకర్ణుడు రాముడి చేత చచ్చాడన్న వార్త వింటూనే రావణుడు కొంచెం సేపు మూర్ఛ పోయి తరువాత తమ్ముడి కోసం దుఃఖించాడు. అతనితో బాటు మిగిలిన రాక్షస వీరులు కూడా దుఃఖించారు.

- సేనాధిపత్యం రమేష్

# స్వచ్ఛ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు నడుంబిగిద్దాం

## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** నగరాన్ని స్వచ్ఛ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరిం చాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ శనివారం ఉదయం నగరపా లక సంస్థ కార్యాలయంలో కమిషనర్, వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహిం చి నగరంలో శానిటేషన్, త్రాగునీటి సరఫరా, పన్నుల వసూళు, నగర పాలక సంస్థ ఆదాయ వ్యయాలపై సమీక్షించారు. నగరంలో ఇంటిం టికి, చెత్త సేకరణ గురించి కలెక్టర్ ఆరా తీశారు. వాహనాల ద్వారా చెత్త సేకరణ రెగ్యు లర్‌గా జరగాలన్నారు. శానిటేషన్ సిబ్బంది డివి జన్ల వారీగా ఎంతమంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను వసూళు సంబంధించి పెద్ద మొత్తంలో బకాయిలు పడిన వారి నుండి వసూళ్లకు ప్రాధాన్యత నివ్వాలని అధికారులను ఆదేశించారు.

**కోనేరు సెంటర్‌లో శానిటేషన్ పరిస్థితి పరిశీలిం చిన కలెక్టర్:** అనంతరం కలెక్టర్ స్థానిక కోనేరు సెంటర్ సంద ర్శించి డస్ట్ బిన్ వద్ద పరిస్థితి పరి శీలించారు. పండ్ల వర్తక వ్యాపారులతో మాట్లాడి, నగర పౌరు లను కలిసి శానిటేషన్,చెత్త సేకరణ గురించి ఆరా తీశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్తకులు, షాపులు మూసే సమయంలో వారి నుండి వెంటనే చెత్త సేకరిం చాలని సిబ్బందిని ఆదేశించారు. చెత్త రోడ్లపై లేకుండా చూడాలని అన్నారు. పగలు, రాత్రుళ్ళు నగరంలో రోడ్లపై పశువుల సంచారం ఎక్కువగా ఉంటున్న దని కొంతమంది పౌరులు కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కోనేరు సెంటర్లో తానే స్వయంగా మైక్ లో మాట్లాడుతూ స్వచ్ఛ సుందర నగరంగా మచిలీపట్నం నగరాన్ని తీర్చిదిద్దేందు కు ప్రజలందరూ సహకరించాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వాహనాల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరిగేందుకు కృషి చేస్తామన్నారు. తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత తో పాటు నగరం పరిశు భ్రంగా ఉండేలా చూడవలసిన బాధ్యత ప్రజలదేన న్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పౌరులు సహకరిం చాలని సూచించారు. నగరంలో శానిటేషన్ పరిస్థితి మెరుగు పరిచేందుకు డివిజన్లలో దఫ దఫాలుగా స్పెషల్ డ్రైవ్ చేపడతామన్నారు. ఎక్కువగా చెత్త పోగయ్యే బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు డస్ట్ బిన్స్ తొలగించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కాపలా ఉంచాలని కమిషనర్ ను ఆదేశించారు. వాహనాల ద్వారా చెత్త సేకరించే విధానం సంపూర్ణంగా అమలు చేసి, డస్ట్ బిన్ ఫ్రీ నగరంగా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నేను ఎల్లప్పుడూ ప్రజల మనిషినే

## విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని



**విజయవాడ పశ్చిమ, జూన్ 29, (ఆంధ్రపత్రిక):** తానుఎప్పుడూ అందరి మనిషిని, ప్రజల మనిషిని అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంక న్న ఇంటివద్ద జరిగిన అభినందన సభలో విజయ వాడ ఎంపి కేశినేని శివనాథ్‌ను తెలుగుదేశం నా యకులు బుద్దా వెంకన్న, నాగుల్ మీరా, చెన్ను పాటి శ్రీనివాస్, పట్టాభి, కాంద్రేగుల రవీంద్ర తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతు బుద్దా వెంక న్న, నాగుల్ మీరా ప్రోత్సాహంతోనే నేను రాజకీ యాల్లోకి వచ్చానని చెప్పారు. కేశినేని నాని ఆనా డు చేసిన వ్యాఖ్యలు నన్ను బాధించాయని అన్నా రు. చంద్రబాబుకు నేను మొదటి నుంచీ అభిమా నినని,ఆయన సారధ్యంలో పని చేసే అవకాశం నాకు వచ్చిందని చిన్ని చెప్పారు. మీ అందరి కష్టం వల్లే నేను ఎంపిగా గెలిచానని,.ఇంత భారీ విజయంతో నాపై బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. అభివృద్ధి కోసం నా శక్తి వంచన లేకుం డా పనిచేస్తానని, టిడిపి కోసం పని చేసిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. బుద్దా వెంకన్న ఆయన సీటు కన్నా..నా సీటు కోసం చా లా కష్టపడ్డారని,నాగుల్ మీరా కూడా నా కోసం పని చేశారన్నారు. మాజీ ఎమ్మెల్సీ, టిడిపి నేత బుద్దా వెంకన్న మాట్లాడుతు రాజకీయాల్లో పదవు లు వస్తాయి,పోతాయని కానీ కమిట్మెంట్ చాలా ముఖ్యమని,అటువంటి కమిట్మెంట్ ఉన్న నేత కేశినేని శివనాథ్ చిన్ని అని కొనియాడారు. అవ తల వారు వ్యక్తిగత దూషణలు చేసినా సమన్వ యంతో ఉన్నారని ప్రశంసించారు. తిరుగులేని విజయంతో చిన్ని రికార్డు సృష్టించారని అన్నా రు. కేశినేని శివనాథ్ చిన్ని ఇదే నియోజకవర్గం నుంచి ఎంపీగా హ్యాట్రిక్ సాధిస్తారన్నారు. శ్రీరాముడికి ఆంజనేయుడు ఎలాగో చంద్రబాబు కు ఈ బుద్దా వెంకన్న అంతే అని అన్నారు. చంద్రబాబు సిఎంగా రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని వెంకన్న అన్నారు.గతంలో కేశినేని నాని ఎంపిగా ఎన్నికైన తరువాత చంద్రబాబుకు వ్యతి రేకంగా వ్యాఖ్యలు చేశారని,అందువల్ల మేమంతా ఆయన్ని వ్యతిరేకించామన్నారు. ఇప్పుడు కేశినేని చిన్ని సారధ్యంలో మేమంతా పని చేస్తామని,టీం టిడిపి అధ్యక్షుడుగా కేశినేని శివనాథ్ చిన్ని మా కు నాయకత్వం వహిస్తారన్నారు. పశ్చిమ నియో జకవర్గంలో మేమంతా కేశినేని చిన్నితో ప్రయాణి స్తామని, ఎవరైనా ఆయన పై అనవసరంగా నోరు పారేసుకుంటే మా పోరాటం ఇక్కడ నుంచే మొదలు పెడతామని అన్నారు.తెలుగుదేశం నాయకులు నాగుల్ మీరా మాట్లాడుతు కేశినేని శివనాథ్ చిన్ని వంటి నేత ఎంపి కావడం మన అదృష్టమని అన్నారు. చంద్రబాబు బాధ్యత అప్పగించిన వెంటనే యన్టీఆర్ జిల్లాలో ప్రతి పల్లెలో పర్యటించారని, అన్ని నియోజకవర్గాల్లో ప్రజలను కలిసి సేవలు అందించారని చెప్పారు. అందుకే 2.80లక్షల మెజారిటీ తో చిన్ని కి ఎంపిగా ప్రజలు పట్టం కట్టారన్నారు. ఒక్క పశ్చిమ నియోజకవర్గం లోనే 55వేల మెజారిటీ వచ్చిందని చెప్పారు. చిన్ని వంటి నేత ను గెలిపించాలని కూటమి పార్టీల నేతలు చేసిన కృషి అభినందనీయమని అన్నారు. కాగా ఎంపీ శివనాథ్‌ను తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.

# దూలం నాగేశ్వరావు వ్యాఖ్యలను, తీవ్రంగా ఖండిస్తున్నాం

## స్థానిక సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు



**కలిదిండి జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జి ల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం వెంకటాపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలపై శుక్రవారం సాయంత్రం, పార్టీ మీటింగులో మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు మాట్లాడిన మాటలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని, స్థానిక గ్రామ సర్పం చ్ గూడవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ డిఎన్ ఆర్ మీటింగ్‌లో మాట్లాడిన మాటలు విన్న నేను దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని, వెంకటాపురం గ్రామపంచాయతీలో ఉన్న పాలి టెక్నిక్ కాలేజీకి స్థలం ఇచ్చినది, వెంకటాపురం గ్రామపంచాయతీ, అలాగే కాలేజీకి మంచినీటి కుళాయికలక్షన్ ఇచ్చినది, వెంకటాపురం గ్రామ పంచాయతీ, అలాగే కాలేజీ నిర్మాణమునకు కావ లసిన సహకారం అందించినది వెంకటాపురం గ్రామపంచాయతీ, అప్పటి మాజీ మంత్రివర్యులు కామినేని శ్రీనివాస్ 2014 సంవత్సరంలో ఎనిమి ది కోట్లు నిధులతో మంజూరు చేసి శంకుస్థాపన కూడా చేయడం జరిగింది. కానీ మాజీ శాసనస భ్యులు దూలం నాగేశ్వరావు మాట్లాడిన మాటలు దొంగే దొంగ దొంగ అన్నా చందంగా ఆయన మాటలు ఉన్నాయి. అంతేకాకుండా గ్రామపంచా యతీ ప్రోటోకాల్ ప్రకారం, వెంకటాపురం సర్పం చ్ పేరు లేకుండా, పంచాయతీ వార్డు సభ్యుల పేర్లు లేకుండా, శిలాఫల కంపై...? ఈ గ్రామపంచా యతీ స్థలం ఇచ్చి 8 కోట్లు నిధులు మంజూరు చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తే, ఈ గ్రామ పంచా యతీ పేరులేకుండా, పక్క గ్రామ పంచాయతీ కలిదిండి మండల సర్పంచ్ పేరును ఏ విధంగా శిలాఫల కంపై వేశారో, ఇది కాదా మీ అరాచక ప్రభుత్వం. డిఎన్ఆర్ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడా నికి, టిడిపి గుండాలు అని సంబోధించడం, దొంగే దొంగ దొంగ అన్న చందంగా ఉంది. టిడిపి అంటే క్రమశిక్షణకు మారుపేరు,అని మా అధినా యకుడు రాజకీయ విలువలు ఉన్న రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని, రౌడీయిజం గుండా యిజం, అక్రమాలు అరాచకాలు, మా ప్రభుత్వ ఎజెండా లోనే లేదని, సర్పంచ్ మండిపడ్డారు.

అక్ర మాలకు అవినీతికి అడ్డ వైసిపి పార్టీ. అక్రమ కేసులకు వైసిపి పెట్టింది పేరుని, అరాచకాలకు ఆయు పట్టు వైసిపి అని, అక్రమ మైనింగ్ పెట్టింది పేరు అక్రమ నిర్మాణానికి వైసిపి పార్టీ నిలువెత్తు నిదర్శమని, గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అక్రమ మైనింగ్, ఇళ్ల స్థలాల పేరుతో మట్టిపూడికపై, ప్రభుత్వం ఉంది కదా అని అధికారులను అడ్డం పెట్టుకుని ఇప్పించిన తప్పుడు నివేదికల పై, సిఐడిదర్యాప్తు, మరియు విజిలెన్స్ ఎంక్వైరీ త్వరలో చేపిస్తానని, స్థానిక సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు తెలియజేశారు.

# మంత్రి పార్ధసారధికి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు



**నూజివీడు జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** విజయవాడ క్యాంపు కార్యాలయంలో, మన నూజివీడు నియోజక వర్గ రథ సారధి కొలుసు పార్థసారథి శాసనసభ్యు నిగా ఎన్నిక్కై శ్రీ రఘునాథ స్వామి, ఆశీసులతో చంద్రబాబు మంత్రివర్గంలో కీలక మైన గృహనిర్మాణ శాఖ మరియు ప్రసార, ప్రజా సంబంధాల శాఖ ల మంత్రి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శుభ సమయంలో శనివారం శు భాకాంక్షలు తెలియజేసిన నూజివీడు నియోజక వర్గ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు. పాల్గొన్నవారు:గోగినేని శ్రీనివాస్ కుమార్ అప్పారావు, శివరాజ వసుంధర, వై ఎస్ దొరై, సాయిలు సత్యనారాయణ, వరుగు రఘు, వరుగు రవి, వరుగు శ్రీరాగం, బోనాలదశరథిరామయ్య ,చలంట్టి వేణు ,తదితరులు పాల్గొని నియోజకవర్గ సమస్యలపై మాట్లాడారు .

# విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని సత్కరించిన పేరాబత్తుల రమణ



**విజయవాడ పశ్చిమ, జూన్ 29, (ఆంధ్రపత్రిక) :** ఎంపీగా పార్లమెం ట్లో ప్రమాణస్వీకారం చేసి విజయ వాడకు విచ్చేసిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని)ని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న ఇంటి వద్ద జరిగిన అభినందన కార్యక్రమంలో 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షు లు పేరా బత్తుల రమణ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ నాయకులు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాల నాయకత్వంలో తాము ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించేందుకు తమ శాయశక్తులా కృషి చేసినట్లు తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని సారధ్యంలో విజయవాడ నగరం శరవేగంగా అభివృద్ధి చెందగలదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మైలవరపు వీరబాబు,39వ డివిజన్ తెలుగుదేశం నాయకులు రేగళ్ల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

## చదువే మార్గం, గమ్యం, లక్ష్యం

## కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** విద్యా ర్థులు లక్ష్యసాధనతో ఉన్నత చదువులు చదివి, అందరికీ ఆదర్శంగా నిలవాలని, చదువే మార్గం, లక్ష్యం, గమ్యం అని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. బంద రు మండలం కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థు లకు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులను అందించిన గోపు సత్యనారాయణ మాట్లాడుతూ వి ద్య వల్ల ఉన్నత స్థానానికి ఎదగవచ్చని, నిరంతర పట్టుద ల, అచంచల ఆత్మవిశ్వాసం, విద్యార్థులను ఉన్న త స్థితిలో నిలబెడుతుందని అన్నారు. విద్యార్థులు చిన్నతనం లోనే ఒక లక్ష్యం ఏర్పర్చుకుని దాన్ని సాధించే విధంగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. పిల్లల చదువు విషయంలో ఎలాంటి ఇబ్బందులున్నా తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు,తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరి స్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు కూటమి నాయకులు చిటికీనేటి అయ్యప్ప, గోపు వెంకట రమణ, బోలిశెట్టి నాని, పాము, ఈవన సత్యనారాయణ, వీర చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతు కార్డులను సకాలంలో అందజేయండి

## బంటుమిల్లి తహసిల్దార్



**బంటుమిల్లి 29 జూన్ (ఆంధ్రపత్రిక) :** స్థానిక బంటుమిల్లి తాసిల్దార్ కార్యాలయంలో శనివారం నాడు తాసిల్దార్ వై రవికుమార్ అధ్యక్షతన సి సి ఆర్ కార్డులు( కౌలు రైతు కార్డులు) 2024-2025 సంవత్సరానికి సంబంధించి కౌలు రైతులకు జారీ చేసే విషయమై రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణ మరియు గ్రామ రెవెన్యూ అధికా రులు గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లు పాల్గొన్నారు. కౌలు రైతులకు సంబం ధించి కార్డులు గ్రామాల వారీగా టార్గెట్లను సత్వరమే పూర్తి చేయవలసిం దిగా ఈ సందర్భంగా తాసిల్దార్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే వి.ఆర్.ఓ లు రైతుల వద్ద నుంచి నీటి తీరువా వసూళ్లను వేగవంతం చేయవలసిందిగా ఆయన ఆదేశించారు.

# జూలై 4న స్వర్గీయ వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు

## బిజెపి నాయకులు వడ్లాని మాధవరావు



**విజయవాడ పశ్చిమ, జూన్ 29, (ఆంధ్రపత్రిక) :** దివంగత శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహనరంగారావు జయంతి వేడుకలను జూలై 4వ తేదీన వన్ టౌన్ లోని శంకర్ కేఫ్ సెంటర్లో ఉన్న వివం రంగా విగ్రహం వద్ద నిర్వహించ నున్నట్లు బిజెపి నాయ కులు, కాపునాడు రాష్ట్ర నాయకులు వడ్లాని మాధవరావు చెప్పారు. శనివారం తన కార్యాలయంలో మీడియాతో ఆయ న మాట్లాడారు. పేద ప్రజల గుండెచప్పుడుగా స్వర్గీయ వంగవీటి మోహన రంగా నిలిచిపో యారని అన్నారు. స్వర్గీయ రంగా తన జీవితాం తం వరకు పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కాగా వంగవీటి మోహన రంగా జయంతి కార్యక్రమం లో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, బిజెపి నాయకులు సంజయ్ జైన్ తదిత రులు పాల్గొంటారని మాధవరావు తెలిపారు.

## ప్రకటన

మా క్లయింటును యన్.టి. ఆర్.జిల్లా, విజయవాడ టౌన్, చిట్టినగర్ కె. యల్ రావు నగర్ డోర్ నంబర్ 5-7/3-7/1 కాపురస్తులు

1. సరగడ రాములు గారి కుమారులు సరగడ. రాము వీరి భార్య
2. సరగడ భవానీ గార్ల సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా

సదరు మా క్లయింటు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థిని యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, కేదారేశ్వరావు పేట లోటస్ లాండ్ మార్క్, రోడ్ నెం.5, సెక్టార్- 1 స్ప్లెండర్ గార్డెన్స్ ఫ్లాట్ నంబర్ 104. కాపురస్తులు కొల్లిపర (లేటు) రామారావు గారి కుమారుడు కొల్లిపర కుమార్ గారి నుండి కొనుగోలు చేయుటకు ఒప్పందపడి 01-06-2024 న మా క్లయింట్లు క్రయ ప్రతిఫలమునకు కొంత అడ్వాన్స్ నగదు రూపంలో చెల్లించి సదరు 01-06-2024న కొల్లిపర కుమార్ గారిచే విక్రయ ఖరారు అగ్రిమెంటును వ్రాయించుకొని ఉన్నారు. సదరు విక్రయ ఖరారు అగ్రిమెంటు దాఖలా మిగిలిన క్రయ ప్రతిఫలము సదరు విక్రయ ఖరారు అగ్రిమెంటు కాలము నుండి 40 రోజులలోపు గాని, ఆనాటికి గాని, మా క్లయింట్లు పూర్తిగా చెల్లించి వారి ఖర్చులపై వారి పేరున గాని, వారు కోరినవారి పేరున గాని, కొల్లిపర కుమార్ గారు విక్రయ దస్తావేజు- లను వ్రాయించి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చే ఏర్పాటు అయి వున్నది.

సదరు విక్రయ ఖరారు అగ్రిమెంటులో పొందుపరచిన షరతులకు లోబడి మా క్లయింట్ల పేరులతో శ్రీ కొల్లిపర కుమార్ గారు సదరు అగ్రిమెంటును వ్రాయించి ఇవ్వడమైనది. తద్విదంగా మా క్లయింట్లు సదరు దిగువ షెడ్యూల్ ఆస్తిని క్రమమైన విక్రయ రిజిస్ట్రేషన్ ద్వారా పొంది మిగిలిన శేషక్రయము శ్రీ కొల్లిపర కుమార్ గారికి చెల్లించుటలో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు, లావాదేవీలు అలాగే సదరు దిగువ షెడ్యుల్ ఆస్థిపై భాగాలబ్ద తగాదాలు, మైనర్ క్లయింలు, తనఖా, అగ్రిమెంట్లు, ఈజ్‌మెంట్ హక్కులు దావా వగైరా తగాదాలు, ఇంజెక్షన్లు, అటాచ్‌మెంట్లు, ఇతరితర హక్కులు క్లయింలు వగైరాలు ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుండి పది రోజులలో మాకు గాని, మా క్లయింట్లకు గాని వారి అభ్యంతరాలను లిఖిత పూర్వకముగా తెలియ చేయవలెను. ఆ తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరాలు గాని, క్లయింలు గాని మాక్లయింటులను గాని, వారు రిజిస్ట్రేషన్ చేసుకున్న పక్షాన సదరు క్రయ ఆస్థిని గాని బద్దులను చేయజాలవు అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

**షెడ్యూల్ : -**

యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, శ్రీ విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన - విజయవాడ, విద్యాధరపురం, కె.యల్.రావు నగర్, ఆర్.యస్. నెం. 144/2, 3, 4, 5, 6ఎ, 145/2, 146/1,2, 147/2ఎ, 2బి, 149/1, 150/1ఎ, 2, 164/1ఎ మరియు 165/2 ర్లుకు మార్పు కాబడినట్టిన్నీ విజయవాడ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగము వారిచే ఆర్.సి. నెం. జి9 - 104324/ 2024 రుగా ది. 12-04-2024 వ తేదీన జారీ చేయబడిన ఎండార్సుమెంటు రీత్యా ప్రస్తుత రెవిన్యూ వార్డు నెం. 13 రు, బ్లాకు నెం. 22 రు, యన్.టి.యస్ . నెం. 10 రు, మునిసిపల్ వార్డు నెం. 5/2రు, ప్రస్తుత మునిసిపల్ వార్డు నెం. 31రు, లే అవుట్ ప్లాన్ నెం. 118/66రు, ప్లాటు నెం. 57, మరియు 58 ర్లు, అసెస్మెంటు నెం. 3517ఎ/123రు, న్యూ అసెస్మెంటు నెం. 33746రు, ప్రస్తుత అసెస్మెంటు నెం. 1073014237రు, డోరు నెం.5-7/3-1ర్లు దాఖలా పైవిధముగా నాకు హక్కు కలిగినట్టిన్నీ, యీ రోజున మీకు విక్రయించి, మీకు విక్రయ ఖరారు చేసిన చదరపు గజములు 166-2/3 లు స్థలము, అందలి ఆర్.సి.సి. బిల్డింగు కట్టడములు వగైరాలతో సహాగల స్థిరాస్థికి హద్దులు : -

తూర్పు : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు.

దక్షిణం : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు.

పడమర : ఎమ్. నాగయ్య గారి ఆస్థి కొంత వరకు మరియు ఎమ్. వెంకటేశ్వరరావు గారి ఆస్థి.

ఉత్తరం : కె. శ్రీనివాసరావు గారి ఆస్థి

ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.. 166.2/3 లు లేక చ.మీ. 139.357ర్లులు. స్థిరాస్థి నివేశన స్థలము, అందలి ఆర్.సి.సి. బిల్డింగు కట్టడములు, యిందుకు సంబంధించిన యావద్విశిష్ట కలప వగైరా సామానులతో సహాయూనూ, యిందలి లెట్రిన్, బాత్రూమ్ సహాయూన్నూ,యిందలి ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ తో సహాయున్నూ, కరెంటు సర్వీస్ కనెక్షన్ నెం. 37076/2825, 37077/2826, 37078/2824, 230662/3465, 245674/28146ర్లు గల అయిదు కరెంటు సర్వీసులు, వాటి సెక్యూరిటీ డిపాజిట్‌లతో సహాయూన్నూ , యిందలి మున్సిపల్ వాటర్ ట్యాప్‌తో సహాయూన్నూ వగైరా యావత్తు వనరులతో సహాయూన్నూ మరియు సదరాస్థిపై గల యావత్తు యాజ్‌మెంట్ హక్కులతో సహా ఈరోజున మీకు విక్రయించుటకు విక్రయ ఖరారు అగ్రిమెంట్ చేయడమైనది.

విజయవాడ,
తేదీ : 29-6-2024

ఇట్లు
రాంపిళ్ళ శ్రీనివాసరావు., బి.కాం, బి.ఎల్.,
అడ్వకేట్, విజయవాడ
సెల్: 93978 11733

## అభివృద్ధి, ప్రజా సంక్షేమమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

**ప్రతి శనివారం బందరు నియోజకవర్గ పార్టీ కేంద్ర కార్యాలయ ప్రాంగణంలో ప్రజా దర్బార్**

**అశేషంగా హాజరైన ప్రజలు**

**రాష్ట్ర ఎక్సైజ్, భూగర్భ, మైనింగ్, జియాలజీ శాఖామంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రతి వ్యక్తి ప్రగతి ఆశయంగా, ప్రతి శనివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు, రాష్ట్ర గనులు మైనింగ్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాదాపు 250 మందికి పైగా ప్రజలు మంత్రికి వినతి పత్రాలు అందించారు.ఇకనుండి ప్రతి శనివారం బందరు నియోజకవర్గ కేంద్రంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని తెలిపారు.శనివారం టిడిపి పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రాంగణంలో ప్రజా దర్బారు మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజా దర్బారు చిత్తశుద్ధితో లక్ష్య సాధనకై , ప్రజా సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని రవీంద్ర అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళగిరిలో ప్రజా దర్బారు ఏర్పాటు చేశారని ఆ స్ఫూర్తితో నగరంలో ప్రతి శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రవీంద్ర తెలిపారు. సమస్యలను విన్నవించుకున్న ప్రజలకు ప్రాధాన్యత క్రమంలో వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి తెలియజేస్తామని అన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద జులై 1 ఉదయం 6 గంటల నుండే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ఆధ్వర్యంలో టిడిపి, జనసేన బిజెపి, నాయకులు ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకుంటారని అన్నారు. 2024 ఏప్రిల్ నెల నుండి పెంచిన వెయ్యి రూపాయలు పెన్షన్ తో కలిపి జూలై నెలలో 7000 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే వికలాంగుల పెన్షన్ కూడా పెంపుదల చేయడం జరిగిందని వారికి కూడా ఆ ప్రకారం చెల్లిస్తామని అన్నారు. తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటు లో ఉంటానన్నారు.

పెన్షన్‌కు అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని గుర్తిస్తామని,వారికి పెన్షన్ అందేలాగా చూస్తామని, బోగస్ పెన్షన్‌లు ఉన్నట్టు గుర్తించా మని, అలాంటి బోగస్ పెన్షన్ లు రద్దు చేసే ఆలో చనలో ప్రభుత్వం ఉందని, పెన్షన్ల పంపిణీ పారద ర్శకంగా నిర్వహిస్తామని మంత్రి అన్నారు.200 రూపాయలు ఉన్న పెన్షన్ 2000 రూపాయలు కి పెంచిన ఘనత చంద్రబాబుదేనని, జగన్ ప్రభుత్వ హయాంలో 3000 రూపాయలు పెన్షన్ చేసినా, ఈ ఐదు సంవత్సరాలులో విడతల వారీగా పెంపు దల చేయడం జరిగింది తప్ప, ఒకేసారి పెన్షన్ పెంపుదల చేయలేదన్నారు. ఒకేసారి మూడు వేల రూపాయల నుండి నాలుగు వేల రూపాయలకు పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. నగరాభివృద్ధికి, నియోజకవర్గాల్లో గ్రా మాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, రోడ్లు ,పారిశుధ్యం, లైటింగ్ వ్యవస్థ పటిష్ట పరుస్తామని, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తామని, కూటమి ప్రభుత్వ పాలన నభూతో న భవిష్యత్ అన్న రీతిలో ఉంటుందని, నిరంతరం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తామని, రవీంద్ర అన్నారు. దాదాపు మూడు గంటలు పైగా సాగిన ప్రజా దర్బారులో మంత్రి రవీంద్ర ప్రతి ఒక్కరి సమస్యను ఆప్యాయంగా తెలుసుకుంటూ ఓపికగా విని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బందరు నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, కుంచే నాని, కార్పొరేటర్ అన్నం ఆనంద్, లంకి శెట్టి నీరజ, పెద్ద ఎత్తున టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పటిష్ట ప్రణాళికతో పెన్షన్ల పంపిణీపై దృష్టిపెట్టండి

**- జులై 1 ఉదయం 6 గంటలకే పంపిణీని ప్రారంభించాలి**

**- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**విజయవాడ, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద పెరిగిన పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందించేందుకు పటిష్ట ప్రణాళికతో, సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు.ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద చేపట్టే సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ నగరంలోని క్యాంపు కార్యాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ సృజన కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. లబ్ధిదారులకు వారి ఇళ్లవద్దే పెన్షన్ మొత్తాన్ని అందించే కార్యక్రమం సజావుగా జరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎస్ దిశానిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ సృజన డీఆర్‌డీఏ పీడీ, ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తేదీ ఉదయం ఆరు గంటలకు పెన్షన్ పంపిణీని ప్రారంభించి లబ్ధిదారులందరికీ పెన్షన్ మొత్తం అందించేందుకు కృషిచేయాలన్నారు. గౌరవ ప్రజాప్రతినిధులకు ముందుగా సమాచారమిచ్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. జిల్లాలో 2,35,477 మంది పెన్షన్‌దారులకు రూ. 160.53 కోట్ల మేర మొత్తాన్ని అందించాల్సి ఉందని... ప్రతి 50 మంది లబ్ధిదారులకు ఒకరు చొప్పున గ్రామ, వార్డు సచివాలయ, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను మ్యాపింగ్ చేసినందున.. మొదటిరోజే 99 శాతం మేర పంపిణీ ప్రక్రియను పూర్తిచేసేందుకు కృషిచేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా సిబ్బందికి సరైన విధంగా అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులకు గౌరవ ముఖ్యమంత్రి లేఖను అందించడంతో పాటు ఎకనాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలన్నారు. హెచ్‌ఐవీ బాధితులకు డీబీటీ ద్వారా పెన్షన్ మొత్తం అందుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ సృజన తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## మాజీ శాసనసభ్యులు దూల నాగేశ్వరరావు

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## కైకలూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు



**కైకలూరు జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** కైకలూరు మాజీ శాసనస భ్యులు దూలం నాగేశ్వరావు ఎన్డీఏ ప్రభుత్వంపై మరియు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై, కైకలూరు శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నేతలు పెద్ద ఎత్తున ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు మాట్లాడుతూ దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉంది డిఎన్ఆర్ మాటలు అని, గత ప్రభుత్వంలో వాళ్ళు ,, వాళ్ళ అనుచరులు చేసిన అక్రమాలు, అన్యాయాలు వాళ్లు మర్చిపోయిన, నియోజకవర్గ ప్రజలు కూటమి నాయకులు, మర్చిపోలేదని అందుకే భారీ ఓటమి పాలయ్యారని వ్యాఖ్యానించారు. కులం, మతం, రాజకీయ పార్టీలు చూడకుండా, ప్రజా పాలన చేసామని అంటున్న మీరు ఎవరికి ఏమి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా,తమ స్వలాభం కోసం ఎన్ని అరాచకాలు చేశారో ప్రజలకు తెలుసు కాబట్టే మీరు మాజీ అయ్యారని అన్నారు. వెంకటాపురం పాలిటెక్నిక్ కళాశాల గురించి, మాట్లాడే హక్కు నీకు లేదు, ఎందుకంటే పాలిటెక్నిక్ కళాశాల మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, మంజూరు చేయించాము. కలిదిండి వంతెనకు నిధులు మంజూరు చేపిచ్చలేని మీరు అంత పెద్ద కళాశాలకు నిధులు తెచ్చామని, మీరు అనుకోవటం హాస్యస్పదంగా ఉందన్నారు. కైకలూరు కోరుకొల్లు రోడ్లు లో మీరు చేసిన అక్రమానికి పంచాయతీకి చాలా నష్టం వస్తుందనిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పంపిణీలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగితకృష్ణ ప్రసాద్



**బంటుమిల్లి 29 జూన్ (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గం బంటు మిల్లి మండలం చోరం పూడి గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ నందు పాఠశా ల అధ్యాపకుల అధ్యక్షతన పెడన నియోజకవర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదగా చదువుకునే పిల్లలకు పుస్తకాలు, మరియు యూనిఫాం పంపిణీ చేయడం జరిగినది. కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడు తూ నేటి బాలలే రేపటి పౌరులని బాల బాలికలు ఉండవలసింది పనిలో కాదు బడిలో అని ఆయన తెలియజేస్తూ చదువుకునే స్తోమత లేక చాలామంది మధ్యతరగతి కుటుంబీకులు తమ పిల్లలను ఏదో ఒక పనిలో పంపించి జీవనోపాధి సాగిస్తున్నారని అటువంటి వారికి సైతం పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలను బడికి తీసుకువచ్చే ప్రయత్నం చేయవలసిందిగా పాఠశాల ఉపాధ్యాయులను కోరారు. ఇందువలన బాల కార్మికులు తగ్గుతారని ఈ విధంగా కృషి చేయడంలో ఉపాధ్యాయుల కీలక పాత్ర అవసరమని బాల కార్మికులు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండాలని వారు తెలియజేశారు .ఈ కార్యక్ర మంలో వీరితోపాటు బంటుమిల్లి మండల టిడిపి అధ్యక్షులు వీరబాబు ,గ్రామ సర్పంచ్ రేవు నాగలక్ష్మి , రేవు గోపాలకృష్ణ, రేవు శ్రీనివాసరావు, ఇల్లూరి లీలా కృష్ణ, జొన్నలగడ్డ కొండ ,ఇల్లూరి లీలా కృష్ణ, బొర్రా కాశి, ఉపాధ్యాయులు సౌకత్ హుస్సేన్, స్కూల్ హెచ్ ఎం తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు

# ఈకేవైసీ చేయించుకోండి



**ఆగిరిపల్లి జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి లో స్థానిక శ్రీ భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఈ కేవైసీ నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్యాస్ వినియోగదారుల నుండి ఈ కేవైసీ తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇవ్వ డంతో గత పది రోజులుగా విని యోగదారులతో ఈకేవైసీ నిర్వహిస్తు న్నామని,. ప్రతిరోజు కేవలం 150 మందికి మాత్రమే ఈ కేవైసీ నిర్వహించడం జరుగుతుందిని , ముందుగా వచ్చిన వారికి టోకెన్సు ఇచ్చి, టోకెన్ నెంబర్ ఆధారంగా కార్యాలయంలో ఈ కేవైసీ చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ, చివరి గడువ లేదని, ప్రతిరోజు ప్రతి వినియోగదారు నుండి ఈ కేవైసీ అయ్యేంతవరకు అందరూ వినియోగదారుల నుండి ఈ కేవైసీ తీసుకోవడం జరుగుతుందని , రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు సిలిండర్ ల పంపిణీ కోసం కాదనీ, వినియోగదారులు గమనించగలరని,. ఎటువంటి నియమ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంకా విడుదల కాలేదని,.ఏజెన్సీ వద్ద 12 గంటల లోపు తీసుకున్న టోకెన్ దారులు అందరికీ ఈ కేవైసీ చేయటం జరుగుతుందని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.ఏజెన్సీ నిర్వహిస్తున్న ప్రాంతం సింగిల్ రోడ్డు ,, ఈ ప్రాంతం రద్దీగా ఉంటుంది. కాబట్టి వినియోగదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేసిన గ్యాస్ కంపెనీ నిర్వాహకుడు శ్రీనివాస్ తెలిపారు.

## మహా నగరాలకు దీటుగా..

# అత్యాధునికంగా నీజెన్ డయాగ్నోస్టిక్స్

- రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా, ప్రపంచ స్థాయి వ్యాధి నిర్ధారణ వ్యవస్థ
- ఏపీలో మొట్టమొదటి ఆధునిక రిఫరల్ ల్యాబ్
- రోజుల తరబడి వేచిచూసే పరిస్థితి లేకుండా 24 గంటల్లోనే టెస్ట్ రిపోర్టులు
- స్పెషాలిటీ ల్యాబ్స్, జినోమిక్స్ ద్వారా కచ్చితంగా, సమగ్రంగా వ్యాధి నిర్ధారణ
- ఈ నెల 30న నీజెన్ డయాగ్నోస్టిక్స్ ప్రారంభోత్సవం




**విజయవాడ, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** మహా నగరాలకు దీటుగా, అత్యున్నత శ్రేణి డయాగ్నోస్టిక్ సేవలు అందించేందుకు నీజెన్ డయాగ్నోస్టిక్స్ రూపుదిద్దుకుంది. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా, ప్రపంచ స్థాయి వ్యాధి నిర్ధారణ వ్యవస్థగా నీజెన్ సేవలందించనుంది. ఏపీలో మొట్టమొదటి అత్యాధునిక రిఫరల్ ల్యాబ్ నీజెన్ ప్రత్యేకతల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. నీజెన్ లోని డయాగ్నోస్టిక్స్ స్పెషలిటీ ల్యాబ్స్, జినోమిక్స్.. రాష్ట్ర వైద్య రంగంలో నూతన అధ్యాయాన్ని ఆవిష్కరించనున్నాయి. ఈ నెల 30వ తేదీ ఆదివారం ప్రకాశం రోడ్డులో నీజెన్ డయాగ్నోస్టిక్స్ ప్రారంభోత్సవం జరుగుతుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ ప్రకాష్ తెలియజేశారు. స్థానిక గ్రాండ్ విజయవాడ హోటల్లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో, నీజెన్ డయాగ్నోస్టిక్స్ విశిష్టతలను ఆయన వివరించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ఫలితాల కోసం రోజుల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, మహా నగరాల్లోని డయాగ్నోస్టిక్ కేంద్రాలకు దీటుగా అత్యాధునిక సాధనా సంపత్తి, నిష్ణాతులైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, క్లినికల్ బృందాలతో నీజెన్ ను తీర్చిదిద్దామని చెప్పారు. నమూనాలు తీసుకున్న 24 గంటల వ్యవధిలోనే అన్ని రకాల టెస్టు రిపోర్టులను అందజేస్తామని, దీని ద్వారా అత్యవసర స్థితిలో ఉన్న పేషెంట్లకు త్వరితగతిన చికిత్సలు అందించేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. అన్ని రకాల పరీక్షా ఫలితాలను నిర్దిష్ట కాల వ్యవధిలోగా పూర్తి కచ్చితత్వంతో అందిస్తామని చెప్పారు. నీజెన్ లోని జినోమిక్స్ విభాగం ద్వారా, జన్యు సంబంధిత విశ్లేషణలు జరిపి భవిష్యత్తులో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను ఇప్పుడే తెలుసుకోవచ్చని వెల్లడించారు. జినోమిక్స్ పరీక్షల ద్వారా పేషెంటుకు అనుకూలమైన ఔషధాలను మాత్రమే సూచించే అవకాశం వైద్యులకు లభిస్తుందని, తద్వారా ఔషధాల దుష్ప్రభావాలకు లోనవ్వకుండా పేషెంట్లకు రక్షణ లభిస్తుందని వివరించారు. అన్ని పరీక్షలకు కచ్చితమైన ఫలితాలు, సమగ్ర రోగ నిర్ధారణ సేవలకు చిరునామాగా నీజెన్ నిలుస్తుందని డాక్టర్ రామ్ ప్రకాష్ విశ్వాసం వ్యక్తం చేశారు. నీజెన్ డయాగ్నోస్టిక్స్ నందు.. జెనెటిక్స్, జినోమిక్స్, ఫార్మాకోజినోమిక్స్, మైక్రో బయాలజీ, మాలిక్యులర్ బయాలజీ, రేడియాలజీ, బయో కెమిస్ట్రీ, పాథాలజీ, హెమటాలజీ ఫ్లోసైటోమెట్రీ, ఇమ్యూనాలజీ, యాంటీ నేటల్, ప్రీ నేటల్, న్యూబోర్న్ స్క్రీన్ తదితర రెండు వేల రకాలకు పైగా పరీక్షలు అందిబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఆదివారం ఉదయం 9 గంటలకు నీజెన్ ప్రారంభోత్సవం జరుగుతుందని.. పవర్ మెక్ ప్రాజెక్ట్ సీఎండీ సజ్జా కిషోర్ బాబు, రెయిన్ బో హాస్పిటల్స్ సీఎండీ రమేష్ కంచర్ల నీజెన్ డయాగ్నోస్టిక్స్ ను లాంఛనంగా ప్రారంభిస్తారని డాక్టర్ రామ్ ప్రకాష్ ప్రకటించారు. ఈ సమావేశంలో వ్యాధి నిర్ధారణ సాధనా సంపత్తిని అందించే పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొని, అత్యున్నత శ్రేణి డయాగ్నోస్టిక్ సేవలను ప్రజలందరికీ అందుబాటులో తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వచ్చిన నీజెన్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

## సబ్ జోన్ వ్యాయమ ఉపాధ్యాయుల సమావేశం



**నూజివీడు జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** ఎస్ ఆర్ ఆర్ జెడ్పిఎస్ బాయ్స్ నూజివీడులో సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశము ప్రధానోపాధ్యాయుని హేమలత అధ్యక్షత న నిర్వహించడం జరిగినది. ముసునూ రు, ఆగిరిపల్లి, చాట్రాయి, నూజివీడు మండల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల పరిధిలో బాలుర ఆటల పోటీల వేదికలు కేటాయించడం జరిగినది. ముసునూరు మండల స్థాయి ఆటల పోటీలు ముసునూరు జిల్లా పరిషత్ హైస్కూలో, ఆగిరిపల్లి మండల స్థాయి ఆటల పోటీలు ఆగిరిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లోనూ, నూజివీడు మండల స్థాయి ఆటల పోటీలు యస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లోనూ, చాట్రాయి మండల స్థాయి ఆటల పోటీలు మర్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లోనూ జరుగును. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని హేమలత మరియు ఫస్ట్ అసిస్టెంట్ అప్పారావు సబ్ జోన్ ప్రెసిడెంట్ లక్ష్మి, సెక్రటరీ సుగుణ రావు ,ట్రెజరర్ సతీష్ నాలుగు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జూలై 4వ తేదీన నూజివీడులో

## మామిడి రైతులు, అధికారులు తదితరులతో సమావేశం

**నూజివీడు, జూన్, 29 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు పరిసర ప్రాంతాల్లో రైతులకు, వ్యాపారస్తులకు ఉపయోగపడే విధంగా మామిడి మార్కెట్ ఏర్పాటు, మామిడి ఎగుమతులకు గల అవకాశములను చర్చించుటకుగాను జూలై, 4వ తేది గురువారం నూజివీడు మార్కెట్ యార్డ్‌లో సమావేశం ఏర్పాటు చేయడమైనదని నూజివీడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నూజివీడు, ఆగిరిపల్లి, విసన్నపేట, తిరువూరు, మైలవరం, ముసునూరు, చాట్రాయి, రెడ్డిగూడెం, నున్న, ఏ.కొండూరు, పరిసర ప్రాంత మామిడి రైతు సోదరులు మరియు మామిడి ఎగుమతి దారులతో జూలై, 4వ తేదీ ఉదయం 11.00 గంటలకు నూజివీడు మార్కెట్ యార్డ్ లో గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి వారి ఆధ్వర్యములో రైతులు, వ్యాపార స్తులు, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమావేశము ఏర్పాటు చేయడమైనదన్నారు. కావున పరిసర ప్రాంత మామిడి రైతు సోదరులు, ఎగుమతిదారులు, అధికారులు సమావేశమునకు హాజరయి మామిడి మార్కెట్ ఏర్పాటుకు తమ యొక్క సూచనలు సలహాలు అందించవలసినదిగా కోరారు.

## లోక్ అదాలత్‌లో 57 కేసులు పరిష్కారం

**: జడ్జి శివ పార్వతి**



**మైలవరం, జూన్ 29: (ఆంధ్రపత్రిక) :** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ పిలుపుమేరకు మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మైలవరం కోర్టు పరిధిలో జరిగిన లోక్ అదాలత్ లో 57 కేసులు పరిష్కారం అయ్యాయని సంస్థ చైర్మన్, మైలవరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎం.శివ పార్వతి తెలిపారు. రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంక్ కేసులు రాజీ చేసుకుని సమయం డబ్బు ఆదా చేసుకున్న కక్షిదారులకు ఆమె అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏడి ప్రసాద్, వీటి కిషోర్ సీనియర్ న్యాయవాదులు, మైలవరం సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ పిఎసిఎస్ చైర్ పర్సన్ వెంకటేశ్వర రెడ్డికి ఘన సన్మానం



**ఎ.కొండూరు జూన్ 29 (ఆంధ్రపత్రిక)** ఎ.కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామ పిఎసిఎస్ ఛైర్ పర్సన్ తుమ్మూ రు వెంకటేశ్వరరెడ్డి ఈనెల 19న తన అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. శనివారం సహకార పర పతి సంఘంలో సీఈఓ పురం కోటేశ్వరరావు, సిబ్బంది వెంకటే శ్వర రెడ్డికి దుశ్శా లువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఈఓ కోటేశ్వరావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సంఘ అభివృద్ధికి కృషి చేసిన ఛైర్ పర్సన్ వెంకటేశ్వర రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



## స్వర్ణాభరణ భూషితముగా దర్శనమివ్వనున్న
# మల్లేశ్వర స్వామి వారు



**ఇంద్రకీలాద్రి జూన్ 28 (ఆంధ్రపత్రిక) :** జయ భేరి టెంపుల్ వీధి, నార్సింగి సర్వీస్ రోడ్, హైదరాబాద్‌కు చెందిన మాగంటి సత్యనారాయణ మూర్తి, మధురావు మరియు కుటుంబసభ్యులు శ్రీ మల్లేశ్వర స్వామి వారికి అలంకరణ నిమిత్తం కానుకగా సుమారు 40 లక్షల పైగా విలువజేయు రాగి రేకు మీద బంగారు తాపడం వేసిన నాగా భరణం, జఠాఝూటం, నాగ పడగ, పానమట్టం, ధారా పత్రం, మకర తోరణం మరియు ఇతర ఆభరణములను ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామరావుని కలిసి దేవస్థానమునకు అందజేసి నారు. ఆలయ అధికారులు దాత కుటుంబమునకు శ్రీ అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో గారు దాత కుటుంబమునకు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేసినారు. ఈ ఆభరణములకు ఆలయ ఈవో గారి సమక్షంలో శాస్త్రోక్తముగా ఆలయ వైదిక సిబ్బందిచే శుద్ధి కార్యక్రమములు నిర్వహించి స్వామి వారికి అలంకరణ చేయుట జరిగినది.

## శాఖాపరంగా రావలసిన ఇన్సూరెన్స్ తక్షణమే విడుదల చేయాలని
# విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశం

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి మంత్రి కొలుసు పార్ధసారధి



**నూజివీడు, జూన్ 28 (ఆంధ్రపత్రిక) :** బాధితుల కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార శాఖ మంత్రి మంత్రి కొలుసు పార్ధసారధి భరోసా ఇచ్చారు. ఈదులగూడెం గ్రామానికి చెందిన పండుబోయిన నాగేశ్వరరావు (43) గత వారం 22 వ తేదీన తన కౌలుభూమిలో పొలంపని నిమిత్తం వెళ్లి ప్రమాద వశాత్తు విద్యుత్తు షాక్ గురయి అక్కడికక్కడే మరణించాడు . తనపొలంలో విద్యుత్ స్తంభాల వైర్లు వేలాడి ఉండడంతో ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగింది. నాగేశ్వరరావు కి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు పాప శిరీష పెళ్లికాగా కుమారుడు నాగబాబు ఉన్నారు కుటుంబాన్ని శుక్రవారం సాయంత్రం పరామర్శించిన మంత్రివర్యులు బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యుత్ శాఖ అధికారులను పిలిపించి శాఖ పరమైన తప్పిదాలపై ,అజాగ్రత్తపై మండిపడి గట్టి గా హెచ్చరించారు. తదనంతరం శాఖాపరంగా రావలసిన ఇన్సూరెన్స్ తక్షణమే విడుదల చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

## విజిలెన్స్ విచారణ జరగాలి
# అలసత్వం, నిర్లక్ష్యం సహించేది లేదు

– జీజీహెచ్‌లో కాంట్రాక్టుల నిర్వహణపై
పెమ్మసాని ఆగ్రహం విచారణ జరిపించాలని కలెక్టర్‌కు ఆదేశాలు



**గుంటూరు, జూన్ 29 (ఆంధ్రపత్రిక) ;** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలు, తదితర కాంట్రాక్టుల పై విజిలెన్స్ విచారణ జరగాలి. ఏ స్థాయిలో తప్పు జరిగిందనేది వెలికి తీయాలి. ఆసుపత్రిలో సౌకర్యాలు, పార్కింగ్, సి. టి స్కాన్ సమస్యలకు పరిష్కారం చూపాలి.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కలెక్టర్ నాగలక్ష్మి కి సూచించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని నాట్కో క్యాన్సర్ సెంటర్ లో గల సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, వైద్యులు, అధికారులతో పెమ్మసాని శనివారం సమావేశం అయ్యారు. కార్యక్రమంలో ముందుగా ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డ్, క్యాజువాలిటీ, ఎం.ఆర్.ఐ విభాగం, ఐ.సి.యు, అడ్వాన్స్ ఐ సి యు విభాగాలను ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడి సౌకర్యాల, సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ వార్డు రిస్ట్రక్చర్, ఈ.సీ.జీ యంత్రాల అదనపు అవసరాలను వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ పార్కింగ్ ప్రాంగణం విస్తరించాలని, రోగుల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని కోరారు. సమావేశంలో భాగంగా పలు సౌకర్యాల గురించి మాట్లాడుతూ సి.టి స్కాన్ పనితీరుపై వైద్యులను కేంద్ర సహాయ మంత్రి వివరాలు అడిగారు. కాగా గడిచిన ఏడాది కాలంగా సి.టి స్కాన్ పనిచేయడం లేదని, సంబంధిత వ్యక్తులకు సమాచారం అందించినా స్పందించడం లేదని సూపరిండెంట్ డా. కిరణ్ కుమార్ వివరించారు. దీనిపై పెమ్మసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది నుంచి సి.టి స్కాన్ పనిచేయకపోతే, నేటికీ కారణాలు చెబుతూన్న అధికారుల తీరుపై ఆయన సీరియస్ అయ్యారు. తక్షణమే సి.టి స్కాన్ యంత్రాలకు రిపేర్లు పూర్తి చేయించాలని, లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మితమవుతున్న నిర్మాణాలకు సంబంధించి సమావేశంలో ఆయన అధికారులను వివరాలు అడిగారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్ భవనం నిర్మించాలని గతంలో నిర్ణయాలు జరిగాయి. అందుకు తగ్గట్టుగానే మాజీ ఎంపీ గల్లా జయదేవ్, దాతల నిధులను సమకూర్చారు. అయితే ఎన్ని గడుస్తున్నా ఆ నిర్మాణాలు నేటికీ పూర్తి కాకపోవడంపై సమావేశంలో పెమ్మసాని విస్మయం వ్యక్తం చేశారు. అప్పటి డి.పి.ఆర్ లకు అనువుగా నిధులు విడుదలై ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తి కాకపోవడం, అందుకు అధికారులు చెప్పిన సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో, నిర్మాణాల కాంట్రాక్టులపై విజిలెన్స్ విచారణకు కలెక్టర్ కు ఆయన ఆదేశించారు. తప్పు చేసింది నిజమే అయితే కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ స్థాయిలో తప్పు జరిగిందో పూర్తి వివరాలను వెలికి తీయాలని కలెక్టర్ కు కేంద్ర సహాయ మంత్రి ఈ సందర్భంగా సూచించారు. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీని త్వరలోనే ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఆధ్వర్యంలోనే జీజీహెచ్ లో సౌకర్యాలలేమి, లోపాలు, సమస్యలపై విచారణ జరిపించాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వపత్రిలోని సౌకర్యాల లేమి, నిర్వహణ లోపాలపై పలు వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలపై వైద్యాధికారులను కేంద్ర మంత్రి ప్రశ్నించారు. ఏ.సీలు, రోగులకు ఉపయోగపడే లిఫ్ట్ లు, పనిచేయకపోవడం వంటి సమస్యలకు గల కారణాలపై వివరాలు అడిగారు. తక్షణమే సమస్యలకు పరిష్కారాలు చూపించాలని ఆదేశించారు. పలు ఘటనల్లో వైద్యులపై ఆసుపత్రి సిబ్బందిపై జరుగుతున్న దాడులను కూడా నియంత్రించాలని, అవసరమైతే భద్రత సిబ్బందిని మరింత పెంచుకోవాలని సూచించారు. అలాగే మహాప్రస్థానం వాహనాలను రాత్రి వేళలో కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరిన అధికారుల వినతులపై కేంద్రమంత్రి పెమ్మసాని సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలోఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్ అహ్మద్, పిడుగురాళ్ల మాధవి, బోర్ల రామాంజనేయులు తెనాలి శ్రావణ్ కుమార్ తోపాటు ఆసుపత్రి అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## జులై 1 నుండి
# ఇంజనీరింగ్ ప్రవేశాల ప్రక్రియ

నోటిఫికేషన్ విడుదల చేసిన కన్వీనర్ డాక్టర్ నవ్య
జులై 19 నుండి రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభం

**విజయవాడ, జూన్ 29, (ఆంధ్రపత్రిక) :** ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్దేశించిన ఎపి ఈఎపిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియ జులై 1 నుండి ప్రారంభం అవుతుం దని సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ప్రక్రియను విద్యార్థులు జులై ఒకటి నుండి జులై ఏడవ తేదీ లోపు పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. జులై 4 నుండి 10 వ తేదీ వరకు సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ఉంటుందని, 8 నుండి 12 వరకు 5 రోజుల పాటు ఆప్షన్ల ఎంపిక పూర్తి చేసుకోవాలని కన్వీనర్ స్పష్టం చేసారు. ఐచ్చికాల మార్పుకు 13వ తేదీ నిర్దేశించామని, 16 వతేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని తెలిపారు. సెల్ఫ్ జాయినింగ్, కళాశాలలో రిపోర్టింగ్ కోసం జులై 17 నుండి 22 వరకు ఆరురోజుల పాటు అవకాశం ఉంటుందని, అయితే జులై 19వ తేదీ నుండే తరగతులు ప్రారంభం అవుతాయని డాక్టర్ నవ్య వివరించారు. బిఫార్మసీ అడ్మిషన్ల కు సంబంధించి ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల కానుంది.

## పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు ధర్మపురి శ్రీనివాస్(డి.ఎస్)కు
# ఘన నివాళులు
## విజయవాడ నగర కాంగ్రెస్ కమిటీ



**విజయవాడ, జూన్ 29, (ఆంధ్రపత్రిక) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు సార్లు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగానూ, రాష్ట్ర మంత్రివర్యులుగా, కృష్ణాజిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులుగా పనిచేసిన ధర్మపురి శ్రీనివాస్ (డి.ఎస్.) ఉదయం గుండెపోటుతో కాలం చేసినందున ఆయన జీవిత కాలంలో కాంగ్రెస్ పార్టీకి చేసిన ఎనలేని సేవలకు కృషికిగాను నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించిన విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు ఏఐసీసీ సభ్యులు వలిబోయిన గురునాథం పిసిసి సభ్యులు షేక్ అబ్దుల్ అన్సారి ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర నాయకులు వేముల శ్రీనివాస్ విజయవాడ నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొట్టుపల్లి రేణు నాగ ఉమా మహేశ్వర రావు రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు కండెల వరప్రసాదరావు టి.విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ నెగిటివ్ రొమ్ము క్యాన్సర్‌కు
# ఏవోఐలో విజయవంతంగా చికిత్స



**విజయవాడ, జూన్ 28 (ఆంధ్రపత్రిక) :** గుంటూరుకు చెందిన 42 ఏళ్ల మహిళ తీవ్ర స్థాయి రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు గుర్తించడంతో పాటుగా ఆమెకు విజయవంతమైన చికిత్సను చేసినట్లు మంగళగిరిలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏవోఐ) వెల్లడించింది. గత ఆరు నెలలుగా కుడి రొమ్ములో క్యాన్సర్ కణితితో ఆమె ఇబ్బంది పడుతున్నారు. ఆమెను పరిశీలించిన తర్వాత, బయాప్సీ నిర్వహించారు. అక్కడ ఆమెకు డక్టల్ కార్సినోమా, ఒక రకమైన రొమ్ము క్యాన్సర్ అని నిర్ధారణ అయింది. తీవ్రస్థాయి స్టేజి 3బి ట్రిపుల్-నెగటివ్ బ్రెస్ట్ క్యాన్సర్ కారణంగా, రోగి కణితిని తగ్గించడానికి, శస్త్రచికిత్స అనంతర ప్రతిస్పందనను అంచనా వేయడానికి నియోఅడ్జువాంట్ కెమోథెరపీని ప్రారంభించారు. కీమోథెరపీ తర్వాత అల్ట్రాసౌండ్ లో ఎటువంటి కణితి లేదని వెల్లడైంది.

ఇటీవల, రోగి కుడి రొమ్ము కు మాడిఫైడ్ రాడికల్ మాస్టెక్టమీని చేయించుకున్నారు. శస్త్రచికిత్స అనంతర నివేదికలో ఎటువంటి అవశేష కణితి లేదని సూచించింది. ఇది రోగి కోలుకోవటానికి బలమైన సూచిక. రోగి ప్రస్తుతం అడ్జువాంట్ రేడియేషన్ థెరపీని పొందుతున్నారు. ఆమె ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ఏవోఐ మంగళగిరిలో మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సృజన జోగా మాట్లాడుతూ "అన్ని ట్రిపుల్ నెగటివ్ బ్రెస్ట్ క్యాన్సర్‌లు ఒకే విధమైన చికిత్స విధానం కలిగి ఉండవు. ఈ సందర్భంలో, కీమోథెరపీ, శస్త్రచికిత్స తర్వాత రోగి యొక్క పూర్తి ప్రతిస్పందన మంచి రోగ నిరూపణను నిర్ధారిస్తుంది. మా ఇన్‌స్టిట్యూట్‌లో అందించబడిన అధునాతన, వ్యక్తిగతీకరించిన సంరక్షణకు నిదర్శనంగా ఈ చికిత్స నిలుస్తుంది" అని అన్నారు. ఏవోఐ మంగళగిరి ఆర్సీవోవో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ కేసులో మా వైద్య బృందం ప్రదర్శించిన నైపుణ్యం, అంకితభావం అసాధారణమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి" అని అన్నారు.

## కొరతలేకుండా రైతులకు
# వరివిత్తనాలు సరఫరాచేయాలి

**కె.కోటపాడు, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** కొరత లేకుండా మండలంలోని రైతులందరికీ సరిపడా విత్తనాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి వనము సూర్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలో రైతులందరూ వరి విత్తనాలు నాటడానికి నారుమడులు తయారు చేసుకుని సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే మండలంలో విత్తనాలు కొరత ఉందని, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకొని రైతులందరికీ విత్తనాలు అందించాలని కోరారు. సరిపడా విత్తనాలు సరఫరా చేయకపోతే ఇదే అదునుగా ప్రైవేట్ వ్యాపారస్తులు విత్తనాల రేట్లు పెంచుకొని అమ్మకం చేస్తారన్నారు. విచ్చల విడిగా రైతులను మోసం చేసే వ్యాపారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ వ్యాపారులవద్ద రైతులు విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తే ప్రభుత్వ రేటు ప్రకారం అమ్మకం జరిగేలా అధికారులు చూడాలని సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## గంపలగూడెం మండలంలో నెలకొన్న సమస్యలను
# సత్వర పరిష్కారానికి కృషి చేస్తా !
## ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు




**తిరువూరు (గంపలగూడెం,) జూన్ 29 (ఆంధ్రపత్రిక) ;** ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేస్తాం, తదుపరి ఐదేళ్లు అభివృద్ధికి పనిచేస్తామని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడిశ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ నందు ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, మండలాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తానన్నారు. నెలలో ఒకటి, రెండు సార్లు ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడ ప్రజల చేత సమస్యలు తెలుసుకుంటానని చెప్పారు. పెండింగు సమస్యలైన, కొత్త సమస్యలైన తమ ముందు ఉంచినట్లయితే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని, ఈ సమస్య తన దృష్టికి ఎవరు తెచ్చారు.? అన్నది అవసరం లేదన్నారు. నియోజకవర్గంలో తన సేవలు వినియోగించుకోవాలని ఉద్ఘాటించారు. ఈ విధంగా నాలుగు మండలాలను అభివృద్ధి తిరువూరును చూడాలన్న పరిస్థితులను కల్పిస్తానని చెప్పారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, మంచినీరు,వ్యవసాయం తదితర అన్ని అంశాలకు ప్రాతినిధ్యం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యుడు కె శామ్యూల్ నెమలిలో జడ్పీ ఉన్నత పాఠశాలకు కాంపౌండ్ కావాలని, ఐసిడిఎస్ కేంద్రం శిథిలావస్థకు చేరినందున పునర్నిర్మాణం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి తప్పనిసరిగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గాదవారిగూడెం సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామంలో రూపాయి నిధులు లేక ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు ప్రధానంగా పునరుద్ధరించాలని కోరగా, పునరుద్ధరిస్తామన్నారు. ఊటుకూరు గ్రామ సర్పంచ్ బొల్లెపోగు రేణుక పంచాయతీ కార్యదర్శి ఐ శివ నాగమణి అనేక గ్రామాలకు అధికారి అయినందున ఊటుకూరుకు న్యాయం చేయలేని పరిస్థితులు ఉన్నాయని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. పది రోజుల్లో ఈ విషయమై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని తెలపడంతో, ప్రత్యేకంగా ఒకరోజు ఊరంతా తిరిగి సమస్యలు పరిష్కారానికి అంచనాలు వేద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారుల నుండి ఉన్న సమస్యలపై లిఖితపూర్వకంగా అర్జీలు ఎమ్మెల్యే స్వీకరిం చారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు ముందుగా వచ్చి రిజిస్టర్ లో సంతకాలు చేసి, ఎక్కువ మంది గైర్హాజరవ్వడాన్ని ఎమ్మెల్యే గుర్తించి, ఎంపీపీని మీ సభ్యులంతా ఏరమ్మ అంటూ, శాసనసభ్యులు అడగడం కొసమెరుపు.

**ఐఐటి ఫౌండేషన్ కు తర్ఫీదు ఇప్పిస్తా..**

మొదటగా స్థానిక కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల నుంచి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కొలికపూడిశ్రీనివాస్ మాట్లాడుతూ, పదవ తరగతిలో రానున్న ఏడాది 575 మార్కులు టార్గెట్గా పెట్టుకోవాలని చెప్పారు. ప్రత్యేక ప్రోత్సాహకాలను అందజేస్తామని తెలియజేస్తూ. ఇంగ్లీషు మ్యాస్ సైన్స్ ప్రత్యేక ప్యాకల్టీని ఏర్పాటు చేసి ఐఐటి ఫౌండేషన్కు తరఫున హామీ ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ మోక్షగుండం వెంకటలక్ష్మి 300 మంది పైగా విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు డ్రైనేజీ సౌకర్యం కావాలని, పాఠశాల ఆవరణలో విద్యార్థులు చదువుకునేందుకు ఉన్న ప్లాట్ఫారాన్ని కాంక్రీట్ తో పునరుద్ధరించాలని అర్జీ అందజేశారు. ఈ విషయాలను రెండు నెలల్లో పూర్తి చేస్తామని కూలికపూడి హామీ ఇచ్చారు.

### గ్రామ పంచాయితీ కార్యాలయం, లోడిదలంక, కలిదిండి మండలం

ఆర్వోసి : /2024 — **టెండర్ నోటీస్** — తేది : 14-3-2024

ఏలూరుజిల్లా కలిదిండి మండలం, లోడిదలంక పంచాయితీ ఏరియాలో ఈ క్రింది తెలిపిన పనులు చేయుటకు కాంట్రాక్ట్ లేబరు పద్ధతి పై ముగ్గురు వ్యక్తులు ఒక సంవత్సరం ది. 1-04-2024 నుండి 31-03.2025 వరకు పనులు చేయుటకు లోడిదలంక పంచాయితీ కార్యాలయం నందు ది.20.03..2024. ఉదయం 11.00 గంటల నుండి 12గం టల వరకు కు టెండర్స్ స్వీకరించబడును. ఆ విదముగా రాబడిన టెండర్లు అదే రోజు 12.30 నిమి లకు టెండరుదారుల సమక్షములో తెరవబడును, మిగిలిన విషయములు కార్యాలయ పని వేళల యందు కోరి పొందవచ్చును.

| వ నెం | టెండర్ దారుని పేరు | ధరవత్తు |
|---|---|---|
| 1. | స్వీపర్ (ఒక వ్యక్తి సేవలు) | రూ. 1000/- |
| 2. | ట్యాంక్ వాచర్ (ఒక వ్యక్తి సేవలు) | రూ. 1000/= |
| 3. | ఎలక్ట్రిషియన్ (ఒక వ్యక్తి సేవలు) | రూ. 1000/- |

నోటీస్ :- పూర్వం అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత యివ్వబడును. 2. గ్రామపంచాయితీ నిధులను బట్టి జీతాలు ఇవ్వబడును 3. టెండర్లు స్వీకరించుటకు తిర్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారం కలదు.

(సం) శ్రీ బండి సత్యనారాయణ
సర్పంచ్
లోడిదలంక గ్రామ పంచాయితీ,
కలిదిండి మండలం,

(సం) శ్రీ.ఎ. చిరంజీవిరావు
పంచాయితీ కార్యదర్శి
లోడిదలంక గ్రామ పంచాయితీ,
కలిదిండి మండలం,

# రిసార్టులకు అనుమతులు తప్పనిసరి చేయాలి

## పర్యాటకుల భద్రతలో భాగస్వాములను చేయాలి - అనుమతులు లేని రిసార్టులను ఆపేయాలి - నిబంధనలు తప్పక పాటించాలి





**బాపట్ల/చీరాల జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** ఇటీవల కాలంలో బాపట్ల చీరాల సముద్రతీర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రాణ నష్టం వలన అధికారులు తీరంలో అనుమతులను తాత్కాలి కంగా నిషేధించారు. ప్రస్తుతము సముద్రం ఉన్న వాతావరణ పరిస్థితుల్ని అంచనా వేసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారు లు చెబుతున్నారు. నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పూర్తిగా అధ్యయనం చేసి పర్యాటకులను సముద్రంలో అనుమతి ఇస్తామని వెల్లడించారు. బాపట్ల చీరాల సముద్ర తీర ప్రాంతాలు పర్యాటక కేంద్రాలుగా ఉన్నాయి.బాపట్ల సూర్యలంక ,చీరాల రామాపురం బీచ్ ల వద్ద పర్యాటకుల కోసం అనేక రిసార్టులు ఏర్పడ్డాయి. ఈ రెండు ప్రాంతాలకు పరిసర జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ హైదరాబాద్ నుంచి వేలమంది పర్యాటకులు నిత్యం వస్తు వెళుతుంటారు. ప్రస్తుతము సముద్రతీరంలో అనుమతి లేనందున పర్యాటకుల సంఖ్య తగ్గుముఖం పట్టింది.

**రిసార్ట్ల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి చేయాలి:** ఇక్కడ ఏర్పాటు చేసే రిసార్టులకు అనుమతులు తప్పనిసరి చేయాలని పర్యాటకులు కోరుతున్నారు. ప్రభుత్వ అనుమతులతో నిర్వహించే రిసార్టుల వలన జవాబుదారితనం ఉంటుందని వారు అనుభవంతో చెబుతున్నారు. రిసార్టులకు అన్ని రకాల అనుమతులు ఉంటే వారు నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తారు అని అంటున్నారు. అలాగే ప్రభుత్వానికి విధిగా జీఎస్టీ చెల్లిస్తారు. దీనివలన ప్రభుత్వానికి ఆదాయం పెరిగి , రక్షణ చర్యలు తీసుకునేందుకు వెసులుబాటు ఉంటుంది.

**పర్యాటకుల భద్రతలో భాగస్వాములను చేయాలి :** రిసార్ట్ నిర్వాహకులను పర్యాటకుల భద్రతలో భాగస్వాముల్ని చేయాలని కోరుతున్నారు. సముద్రంలో పర్యాటకులు జలకాలాడేందుకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు సూచనలు చేయాలి. అలాగే వారికి స్విమ్మింగ్ జాకెట్లు అందించాలి. స్విమ్మర్లను ఏర్పా టు చేసి రక్షణగా పెట్టాల్సిన అవసరం ఉంది. బాపట్ల సూర్యలంక బీచ్, అలాగే రామాపురం వాడరేవు బీచ్ లలో అనుమతులు లేని రిసార్ట్ లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. వీరి వలన అటు ప్రభుత్వానికి, ఇటు పర్యాటకులకు తీవ్ర నష్టం కలుగుతుంది. వారాంతపు సెలవు రోజుల్లో పర్యాటకుల నుంచి వీరు అధిక సొమ్ము వసూలు చేస్తున్నారు అని ఆరోపణలు ఉన్నాయి. గత్యంతరం లేని పరిస్థితు ల్లో పర్యాటకులు అధిక మొత్తం చెల్లించి ఈ రిసార్టులోనే బస చేయాల్సిన పరిస్థితి. ఇలా హోటల్, రిసార్టుల నిర్వాహకులు తీసుకునే డబ్బు నేరుగా వారి జేబుల్లోకి వెళుతుంది. ఎటువంటి రసీదులు బిల్లులు ఉండవు. దీనివలన జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి లక్షల ఆదాయం రాకుండా పోతుంది. కావున అనుమతులు లేని రిసార్టులు వెంటనే ఆపేయాలి.

**సముద్ర తీర ప్రాంతాల్లో రిసార్టుల ఏర్పాటుకు విధివిధానాలు :** బాపట్ల జిల్లాలో సూర్యలంక , వాడు రేవు రామాపురం సముద్ర తీర ప్రాంతాల్లో సుమారు 100 వరకు చిన్న పెద్ద రిసార్ట్లు ఉన్నాయి. అయితే వీటిలో షుమారు పది రిసార్టులకు మాత్రమే పూర్తిస్థాయిలో అనుమతులు ఉన్నాయి. అనుమతులు ఉన్న వారు ఒక్కొక్కరు నెలకు సుమారు పది లక్షల వరకు ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో చెల్లిస్తున్నారు. అంటే పదిమందికి కలిపి నెలకు షుమారు కోటి రూపాయల వరకు ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుంది. మిగతా 90 రిసార్ట్ ల వల్ల ఆదాయం రాకుండా పోతుంది. ప్రభుత్వానికి ఆదాయం లేకుండా పోతే మౌలిక సదుపాయాల కల్పన చేయటం కష్టంగా మారుతుంది. అదే ఆదాయం వచ్చినట్లయితే ప్రభుత్వము తీర ప్రాంతాల్లో గట్టి భద్రత ఏర్పాట్లు చేసే పరిస్థితి ఉంటుంది.

**నిబంధనలు తప్పక పాటించాలి:** సముద్రతీర ప్రాంతాల్లో రిసార్టులు ఏర్పాటు చేయాలంటే సి ఆర్ జెడ్ అనుమతులు తీసుకోవాలి. 200 మీటర్ల లోపు అయితే తాత్కాలిక నిర్మాణాలు చేయాలి. 200 మీటర్ల నుండి 500 మీటర్ల వరకు జి ప్లస్ వన్ వరకు నిర్మించుకునే వెసులుబాటు ఉంటుంది. సముద్ర తీరానికి 500 మీటర్లు దాటిన తర్వాత నిర్మాణాల కోసం బుడా అనుమతులు తీసుకోవాలి.

కానీ ఈ ప్రాంతాల్లో చిన్న చిన్న రేకు కంటైనర్ల లో రూముల్లో తయారుచేసి వేలకు వేలు దండుకుంటున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని, పూర్తిస్థాయి అనుమతులతో రిసార్ట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.

# బాపట్ల విజయవాడ రహదారిని జాతీయ రహదారిగా మార్చాలి

## కేంద్రమంత్రి గడ్కరిని కోరిన ఎంపీ - ఈ ప్రాంతం అభివృద్ధికి ఇది అవసరం



**బాపట్ల , జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల నుండి విజయవాడకు వెళ్లే 65 కీలో మీటర్ల స్టేట్ హైవే ను,జాతీయ రహదారిగా మార్చాలని బాపట్ల ఎంపీ తెన్నేటి.కృష్ణ ప్రసా ద్ కోరారు. ఈ విషయమై ఇటీవల డిల్లీలో కేంద్ర రోడ్లు,రవాణా,రహదారుల మం త్రి నితిన్ గడ్కరీ నీ కలసి ప్రపోజల్ చేశారు.దీనికి సంబంధించిన వినతి పత్రం మంత్రికి సమర్పించారు.ఇలా జరిగితే నిజాంపట్నం పోర్ట్, సెజ్, బాపట్ల చీరాల బీచ్ లు, చీరాల లోని టెక్స్టైల్ పార్క్ కు , బాపట్ల నందు ఏర్పాటు కాబోయే ఐటీ హబ్, బయోటెక్ సిటీ లకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఇది కనుక నిజమైతే బాపట్ల జిల్లా డెల్టా ప్రాంతంలోని ముఖ్య పట్టణాలు ,చీరాల,బాపట్ల పొన్నూరు లు వేగంగా అభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయి.అలాగే గతంలో బాపట్ల గుంటూరు రొడ్డును నాలుగు లైన్ ల రొడ్డుగా విస్తరణ చేయాలనీ కొణిజేటి రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే.... ప్రభుత్వం భావించింది.కారణాలు ఏవైనా ఇంత వరకు విస్తరణ జరుగ లేదు.ప్రస్తుతం చీరాల నుంచి బాపట్ల వరకు జాతీ య రహదారి ఉన్న నేపథ్యంలో, బాపట్ల నుండి గుంటూరు బై పాస్ వరకు రోడ్డు విస్తరణ చేసి అనుసంధానం చేస్తే చీరాల,బాపట్ల,రేపల్లె, పొన్నూరు ప్రాంతాల ప్రజలకు మరింత సౌకర్యంగా మారుతుంది. ఈ ప్రాంత అభివృద్ధికి ఆస్కారం ఉంటుంది.మరో వైపు తెనాలి నుంచి వచ్చే వారికి నారా కోదూరు మీదుగా జాతీయ రహదారి అనుసంధానం అవుతుంది.బహుళ ప్రయోజనకారిగా ఉన్న రహదారి విస్తరించి జాతీయ రహదారిగా మార్చాల్సిన అవసరం ఉంది.

# ప్రభుత్వానికి ప్రజానీకానికి వారధిగా పనిచేయాలి



**గుంటూరు : జూన్ 29( ఆంధ్రపత్రిక ):** ప్రభుత్వానికి ప్రజానీకానికి వారధిగా పనిచేయాలని తెలుగు యువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావి పాటి సాయి కృష్ణ మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా తెలుగుయువత కు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ప్రజానీకానికి వారధిగా తెలుగుయువత పనిచేయాలని గుంటూరు తెలుగుయువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఇప్పటివరకు ఇటీవల వరకు వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపైన వివిధ రూపాలలో పోరాడామని ఇకనుండి తెలుగుదేశం ప్రభుత్వం చేయబోతున్న ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్తామని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలియజేసారు.

# ఎన్.పి.టి.ఈ.ఎల్ ఫలితాలలో వివిఐటి విద్యార్థుల ప్రతిభ



**గుంటూరు , జూన్ 29( ఆంధ్రపత్రిక ):** భారత ప్రభుత్వము సాంకేతిక విద్య పురోగాభివృద్ధి కొరకు అంతర్జాలము నందు శిక్షణ ను ఇచ్చి నిర్వహించు ఎన్.పి.టి.ఈ.ఎల్ (నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ టెక్నాలజీ ఎన్హాన్స్మెంట్ లెర్నింగ్) పరీక్ష నందు వివిఐటి విద్యార్థులు. అధ్యాపకులు ఉత్తమ ప్రదర్శన చూపి సర్టిఫికెట్లు పొందినట్లు కళాశాల చైర్మెన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. అధునాతన పద్ధతులను విద్యార్థులకు, అధ్యాపకులకు పరిచయము చేస్తు దేశ ప్రతిష్ఠాత్మక సంస్థలైన ఐఐటి, ఐ.ఐ.ఎస్.సి వంటి సంస్థలలో నిష్ణాతులైన అధ్యాపకులచే అంతర్జాలము నుండి శిక్షణను ఇచ్చి తదనంతరము నిర్వహించు ఎన్.పి.టి.ఈ. ఎల్ పరీక్ష నందు ఉత్తమ ప్రదర్శన కనబరచిన 61 మంది కంట్రీటాపర్ లుగా నిలవగా, 1592 మంది వివిఐటి విద్యార్థులు, 16 మంది అధ్యాపకులు సర్టిఫికెట్లు పొందారని వివరించారు. ప్రస్తుతము అందుబాటులో ఉన్న సిలబస్ తోపాటు అధునిక సాంకేతిక కోర్సులలో విద్యార్థులు శిక్షణ పొందటము వలన సాంకేతికత నందు మెరుగైన ఫలితాలు పొందవచ్చని అన్నారు.

సర్టిఫెకెట్లు పొందిన విద్యార్థులను, అధ్యాపకులను వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపాల్ డా.వై.మల్లిఖార్జునరెడ్డి, జాయింట్ సెక్రటరీ మామిళ్లపల్లి శ్రీకృష్ణ, ఎన్.పి.టి.ఈ. ఎల్ సంధానకర్త డా. కేదార్ మల్లిక్ అభినందించారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 70 కేసులు పరిష్కారం



**బాపట్ల,జూన్ 29 (ఆంధ్రపత్రిక):** మండల న్యాయ సేవాధికార సంస్థ, బాపట్ల ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కోర్టుల సముదాయము నందు శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో మొత్తము 70 కేసులను పరిష్కరించడం జరిగింది . మొత్తం రూపాయలు 55,10, 000/- లావాదేవీలు జరిగినవి. ఈ జాతీయలోక్ అదా లత్ కు చైర్మన్ గా కే.పీ. బాలాజీ, చైర్మన్, మం డల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆరవ అదనపు జిల్లా జడ్జి, చైర్మన్ గ వ్యవహరించడం జరిగింది.

ఈ జాతీయ లోక్ అదాలత్ లో కె.పి.బాలాజీ, ఆరవ అదనపు జిల్లా జడ్జి, మిస్. జి.వాణి. ప్రిన్సి పల్ సీనియర్ సివిల్ జడ్జ్, జీ.రుక్మిణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, బాపట్ల వార్లు కేసులను పరిష్కరించారు.

ఈ జాతీయ లోక్ అదాలత్‌కు ఎం. పవన్ కుమార్. అదనపు సీనియర్ సివిల్ జడ్జి, శ్రీ మహేంద్ర నాథ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, విన్న కోట సత్య ప్రసాద్ , ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ భీమా లీలా కృష్ణ, సి.ప్రేమ్ చంద్, డి.కిరణ్ కుమార్, సీనియర్ న్యాయ వాదులు జూనియర్ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మేట డాప్ గ్రోవేబి ఉత్పత్తులు ప్రారంభం



**గుంటూరు, జూన్ 29 (ఆంధ్రపత్రిక):** రైతాంగానికి అత్యవసరమైన మేట డాప్ , గ్రోవిబే ఉత్పత్తిలు ప్రారంభించడం గురించి ఏ ఎం ఎం జాకీర్ తో కలిసి సేంద్రీయ ఉత్పత్తుల వినియోగాన్ని వివరించినట్లు నిర్వాహకులు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ పి.రవి, రైతులకు సులభమైన వ్యవసాయం గురించి వివరించి కొత్త సాంకేతికతలు, రుణాల గురించి రైతు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సదస్సులో హెచ్ ఎన్ ఐ రైతులు, స్టోర్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# అదర్శనీయులు బాపట్ల కమీషనర్ శ్రీకాంత్

## ప్రభుత్వ వైద్యశాలలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన కమిషనర్ సతీమణి



**బాపట్ల,జూన్ 29 (ఆంధ్రపత్రిక):** పురపాలక సంఘం కమిషనర్ శ్రీకాంత్ తన భార్యకు స్థానిక ఏరియా వైద్యశాలలో కాన్పు చేయించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు చేయించడానికి ఇష్టపడని ఈ రోజుల్లో బాపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ భార్య గర్భవతి కావడంతో ప్రభుత్వ వైద్యశాలలో వైద్యురాలు విజయలక్ష్మి ద్వారా కాన్పు చేయించారు.పండంటి ఆడబిడ్డకు కమిషనర్ శ్రీకాంత్ బార్య జన్మనిచ్చారు.

సహజంగా ప్రభుత్వ ఉద్యోగం చేసే చిన్నపాటి ఉద్యోగి కూడా తన భార్యను ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్న ఈ రోజుల్లో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ సాధారణ వ్యక్తిలా ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు చేయించి ఆదర్శ అధికారిగా పేరు పొందారు. ఇప్పటికే బాపట్ల జిల్లాలోనే లంచాలకు తావు లేకుండా మున్సిపల్ కమిషనర్ గా పని చేస్తున్న ఏకైక సిన్సి యర్ అధికారిగా ఆయన పేరు పొందారు. ఇటువంటి నేపథ్యంలో సాధారణ ప్రభుత్వ వైద్యశాలలో ఆయన భార్యకు కాన్పు చేయిం చడంతో శభాష్ శ్రీకాంత్ అంటూ పలువురు వైద్యులతో పాటు, ఉద్యోగులు ఆయన్ని అభినందిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తూ బాపట్ల ఏరియా వైద్యశాలలో కాన్పు చేయించడంతో ఎందరో పేదలలో బాపట్ల ఏరియా వైద్యశాలలో మెరుగైన వైద్యం అందుతుందని నమ్మకం కలుగుతుంది.

# 50 శాతం సబ్సిడీపై వరి విత్తనాల పంపిణి



**పొన్నూరు, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** 50 శాతం రాయితీ పై వరి విత్తనాలను పంపిణీ చేశామని మండల వ్యవసాయధికారి దేగల .వెంకట్రామయ్య తెలిపారు.శనివారం పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో ఈ వ్యవసాయ ఖరీఫ్ సీజన్ కోసం గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా వరి ఎంపిక చేసిన రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నారుమడి తయారీ విధానం గురించి, వెద పద్ధతిలో భూమి తయారీ గురించి తెలియజేయడం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం ద్వారా రైతులు వారికి కావలసిన విత్తనాన్ని వారే తయారు చేసుకోవచ్చని తెలియజేశారు.జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రామకోటేశ్వరి , జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు , గ్రామ పార్టీ ప్రెసిడెంట్ షేక్ షఫూర్ , దాసరి సురేష్, దాసరి బుల్లిబాబు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ కెమెరా దినోత్సవం



**బాపట్ల ,జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** భావపురి ఫోటోగ్రాఫర్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యంలో శనివారం జాతీయ కెమెరా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా కెమెరా పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటా నికి పూలమాలలు అలంకరించి కేక్ కటింగ్ చేసారు . అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధూ మాట్లాడుతూ కెమెరా రాకముందు ఒక చిత్రం రూపంలో ఒక భావం చెప్పాలంటే చిత్రకారులు కొన్ని రోజులు శ్రమించి ఒక చిత్రాన్ని గీసేవారు. అయినా అది ఒక్కొక్కసారి బాగా వచ్చేది ఒక్కొక్కసారి బాగా వచ్చేది కాదు. దాని కోసం చాలా శ్రమించాల్సి వచ్చేది . కెమెరా వచ్చిన తరువాత అందరికి సులభతరంగా మారి మనం చెప్పాలనుకున్నది ఒక చాయచిత్ర రూపంలో చూపిస్తున్నాము. ఇప్పుడు అందరికి సులభతరంగా మారింది . అందుకే జూన్ 29 కెమెరా దినోత్సవం గా జరుపుకుంటున్నాము. ఫోటోగ్రఫీ అనేది ఇప్పుడు వృత్తిగా, అభిరుచిగా మారింది అన్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యక్షుడు శేషగిరిరావు , కార్యదర్శి , షేక్ జాని , సహాయ కార్యదర్శి దాసి నాగేశ్వరావు , కోశాదికారి , యన్ శ్రీనివాసరావు , మరియు ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు ,

# జూలై 1న నేషనల్ గోర్ బంజారా సమ్మేళన సభ



**గుంటూరు, జూన్ 29( ఆంధ్రపత్రిక):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జూలై 1న నేషనల్ గోర్ బంజారా సమ్మేళన సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవసోత్ చంద్రనాయక్ శనివారం మీడియా ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్ర నాయక్ మాట్లాడుతూ లంబాడి బంజారా తండాలు గ్రామ పంచాయతీలకు శివారుగ ఉండడం వల్ల తమ వర్గం లోని ఎక్కువ మంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందరి ద్రాక్షాలా మారాయని దేశానికి స్వాతంత్రం వచ్చి76 సంవత్సరాల్లో అవుతున్న సరే తమ జాతులకు మాత్రం స్వాతంత్రం రాలేదన్నారు.18 కోట్ల మంది మాట్లాడే లంబాడి బంజారాల మాతృభాష అయిన గోర్ బోలీ నీ 8వ అధికార భాషగా ప్రభుత్వాలు చేర్చాలని ఈ సందర్భంగా సభవతు తావులాల్ నాయక్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాణావత్ విక్రమ్ నాయక్, రాతల ధావుర్య నాయక్, నేణవతు దేవా నాయక్, ఎస్. బాలు నాయక్, ఆర్ భాష నాయక్ పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని కలిసిన భీమ్ భారత్ నాయకులు



**గుంటూరు , జూన్ 29( ఆంధ్రపత్రిక ):** కోడిగుడ్డు సత్రం హాస్టల్ పనులు పూర్తి చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు వసుమతి కల్పించాలని హాస్టల్ ను గురుకుల విద్యాలయంగా మార్చి అన్ని హంగులతో భవనాన్ని వాడుకులోకి తీసుకురావాలని అదేవిధంగా ఎ.సీ. కళాశా ఎదురుగా ఉన్న డా,,బి.ఆర్. అంబేద్కర్ భావననం పనులు పున ప్రారంభించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు గ్రూప్ 1 గ్రూప్ 2 ఎగ్జామ్ లకు ప్రిపేర్ అవ్వటానికి శిక్షణ ఇచ్చే విధముగా భవనాన్ని ప్రారంభించి వాడుకులోకి తీసుకురావాలని. అదేవిధంగా సమ్మర్ పేట వద్ద క్రిస్టియన్ భవన్ నిర్మాణం చేసి ప్రారంభించకుండా పనులు మధ్యలో నిలిపివేసి నిరుపయోగంగా ఉన్న భవనాన్ని పరిశీలించి పనులు ప్రారంభించి వాడుకులోకి తీసుకురావాలని. అదేవిధంగా దళిత క్రైస్తవులకు ఆనంద పేట వద్ద స్మశాన వాటికలో చనిపోయిన వారిని పూడ్చుటకు ఇబ్బంది పడుతున్న క్రమంలో 2013లో ఆనాటి ప్రభుత్వం గోరంట్ల వద్ద 11 ఎకరాల భూమిని కేటాయించగా ఆ భూమి దళితులకు అసైన్ చేసి పట్టాలు ఇచ్చిన కారణంగా ఆ భూమి వివాదంలో ఉన్న కారణంగా గుంటూరు నగరంలోని దళితులు చనిపోయిన వారిని పూడ్చుటకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని గుంటూరు స్వర్ణభారతి నగర వద్ద స్మశాన స్థలాన్ని కేటాయించి గుంటూరు దళిత క్రైస్తవులను అన్ని విధాలుగా ఆదుకోవాలని శనివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని కలిసి విన్నతి పత్రని అందజేస్తున్న భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ బీసీ మహాజన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు. బహుజన నాయకులు డెన్నిస్ రాయ్.చార్వాక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్. బిసి బహుజన ఫ్రంట్ నాయకులు.

# వారాహి అమ్మవారి సేవలో...

**కొండగట్టు, జూన్ 29 (ఆంధ్రపత్రిక):** ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు అంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో స్థానికులు ఆలయానికి తరలివచ్చారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరిన పవన్‌కు.. మార్గమధ్యలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. తుర్కపల్లి క్రాస్ రోడ్స్ వద్ద జనసేన నాయకులు గజమాలతో ఆయనను సత్కరించారు. పవన్ రాక నేపథ్యంలో.. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డుమార్గంలో శనివారం ఉదయం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమానులు ఘనస్వాగతం పలికారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు. తుర్కపల్లి నుంచి బయల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కల్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులిచ్చారు. అనంతరం అభిమానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు నిష్ఠతో ఈ దీక్షను పాటించనున్నారు.

ఈ క్రమంలోనే తమ ఇలవేల్పు అయిన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రచారం మొదలుపెట్టిన పవన్ కల్యాణ్.. తన వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారాహి విజయయాత్రను నిర్వహించారు.

## ఏయూలో అక్రమాలు, అన్యాయాలు

(మొదటిపేజీ తరువాయి)

పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిపై కూటమి ప్రజాప్రతి నిధులు ధ్వజమెత్తారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అనకాప ల్లి ఎంపీ సీఎం రమేష్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ దక్షిణం వంశీకృష్ణ శ్రీనివాస్ లు శనివారం ఆంధ్రా విశ్వ విద్యాలయాన్ని సందర్శించిన అనంతరం సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. విచారణ చేసి శిక్షించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. రాజీనామా చేసినంత మాత్రాన ప్రసాదరెడ్డితో పాటు ఆయన అరాచకా ల్లో భాగస్వామ్యులైన వాళ్లని ఎవరినీ వదిలిపెట్టేది లేదని వెల్లడించారు. పవిత్రమైన ఆచార్య వృత్తిలో ఉంటూ వైసీపీ కార్యకర్తగా జగన్మోహన్ రెడ్డి చెప్పింది చెప్పినట్టు అమలు చేసి, విశ్వవిద్యాలయాన్ని వైసీపీ ఆఫీసు గా మార్చేశారని విమర్శించారు. రూ. 100 కోట్ల నిధులను దుర్విని యోగం చేశారని, అర్హత లేకపోయినా నచ్చిన వాళ్లకి వందల సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చి పునరావాస కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రీ రీవేల్యుయేషన్ విధానం ప్రవేశపెట్టి వైసీపీ పార్టీ వ్యక్తులకు పీజీ పట్టాలు ఇచ్చారని తెలిపారు. ఏయూ నుంచే వైసీపీ జెండాలు, నగదు పంపిణీ జరిగిందన్నారు. సిబ్బందిని, విద్యార్థులను ప్రసాదరెడ్డి వేధించారని, భద్రత పేరుతో ఎవరూ రాకుండా కట్టడి చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో ఏయూలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి పూర్వ వైభవం తీసుకువస్తామని చెప్పారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత ధర్మపురి శ్రీనివాస్ మృతి

**హైదరాబాద్,జూన్ 29 (ఆంధ్రపత్రిక):** డీఎస్ రాజకీయాలకు అతీతమైన వ్యక్తి అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొనియాడారు. డీఎస్ పార్థివ దేహానికి ఆయన నివాళి అర్పించారు. మిత్రులు డి.శ్రీనివాస్ మృతి చెందారని తెలిసిచాలా బాధపడ్డానన్నారు.ఎంతో అనుభవం ఉన్న నాయకుడిని ప్రజలు కోల్పోయారననారు. ఆనాటి రాజకీయ నేతల్లో మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి డీఎస్ అని అన్నారు.ఏ మాత్రం గర్వం లేకుండా అందర్నీ కలుపుకుపోయేవారన్నారు. డీఎస్ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్న వెంకయ్యనాయుడు.. డీఎస్ కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతి తెలిపారు. ప్రస్తుతం ఆయన భౌతికకాయాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంట్లో ఉంచారు. ప్రస్తుతం ఆయనను చూసేందుకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తరలివస్తున్నారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. అయితే.. డి.శ్రీనివాస్ మృతి పట్ల రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. టీపీసీసీ తరుపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు నివాళులు అర్పించారు. డీఎస్ పార్థివదేహంపైన కాంగ్రెస్ పార్టీ జెండా కప్పిన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబులు నివాళులు అర్పించారు. మాజీ మంత్రి డి.శ్రీనివాస్ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారన్నారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తుచేసుకున్నారు. డి.శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.శ్రీనివాస్ 1948 సెప్టెంబర్ 27న నిజామాబాద్ జిల్లాలో జన్మించాడు. నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేశాడు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. 1989లో కాంగ్రెస్ పార్టీ తరపున రంగంలోకి దిగి నిజామాబాద్ అర్బన్ నుంచి తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

## రేషన్ మాఫియాకు అడ్డాగా కాకినాడ

నిర్వహిం చిన సమీక్షలో ఆయన మాట్లాడారు. కాకినాడ పోర్టు నుంచి ఇతర దేశాలకు రేషన్ సరుకులు వెళ్తున్నాయని తెలిపారు. రేషన్ మాఫియా అక్రమాలపై సీఐడీ విచారణ కోరతామన్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. “టోలేట్ల వద్ద సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా విచారణ జరుపుతాం. కాకినాడలో తొలిరోజు తనిఖీల్లో 6 గోదాముల్లో లోపాలు గుర్తించాం. రేషన్ బియ్యం అక్రమ నిల్వలు గుర్తించాం. 7615 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేశాం. కాకినాడలో ఒక వ్యవస్థీకృత మాఫియా ఏర్పడింది. ఇక్కడి రేషన్ మాఫియా సొంత నౌకనే ఏర్పాటు చేసుకునే స్థాయిలో ఉంది. కాకినాడ పోర్టు అంటేనే అందరూ భయపడుతున్నారు. నిన్నటి తనిఖీల్లో ఆరు సంస్థల పాత్రను గుర్తించాం. వీటిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం” అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## రేపటి నుంచి కాకినాడలో జనసేనాని పర్యటన

### గొల్లప్రోలులో పెషన్లు పంపిణీ చేయనున్న డిప్యూటీ సీఎం



**కాకినాడ, జూన్ 29 (ఆంధ్రపత్రిక):** కాకినాడ జిల్లాలో పర్యటించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ షెడ్యూల్ సిద్ధం అయ్యింది. అందుకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అయింది. జులై 1వ తేదీ నుంచి 3 రోజుల పాటు పవన్ కళ్యాణ్ పర్యటన ఉండబోతుందని ప్రకటించారు. తొలి రోజు గొల్లప్రోలులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత పిఠాపురం జనసేన నేతలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అలాగే, జూలై 2వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులతో సమీక్ష డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే, జులై 2వ తేదీన సాయంత్రం జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఇక, జులై 3న ఉదయం ఉప్పాడ కొత్తపల్లి సముద్ర ప్రాంతాన్ని పరిశీలించ నున్నారు. ఆ తర్వాత సాయంత్రం పిఠాపురంలో వారాహి కృతజ్ఞతా సభలో ఆయన ప్రసంగించనున్నారు.

## నాన్నా, నీవే నా హీరో..

### భావోద్వేగానికి గురైన ఎంపి అర్వింద్

**హైదరాబాద్, జూన్ 29 (ఆంధ్రపత్రిక):** తండ్రి డిఎస్ తన నిజజీవిత హీరో అని ఆయన కుమారుడు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ భావోద్వేగానికి లోనయ్యారు. నాన్న నువ్వు ఎప్పటికీ నాతోనే ఉంటావు.. ఎప్పటికీ నాలోనే ఉంటావంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'అన్నా.. అంటే నేనున్నా అని.. ఏ ఆపదలో అయినా ఆదుకునే శీనన్న ఇక లేరు. ఐ విల్ మిస్ యూ డాడీ!.. నా తండ్రి, నా గురువు అన్నీ మా నాన్నే. ఎదురొడ్డు, పోరాడు, భయపడకు అని నేర్పింది మా నాన్నే. ప్రజలను ప్రేమించు, ప్రజల కొరకే జీవించు అని చెప్పింది మా నాన్నే. నాన్నా! నువ్వు ఎప్పటికీ నాతోనే ఉంటావు. ఎప్పటికీ నా లోనే ఉంటావు' అంటూ పోస్ట్ చేశారు. 1948 సెప్టెంబర్ 27న నిజామాబాద్‌లో జన్మించిన డీఎస్.. నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తిచేశారు. విద్యార్థి సంఘ నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్‌లో పనిచేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. తొలిసారిగా 1989లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల బరిలో దిగిన ఆయన.. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో గెలుపొందారు. అనంతరం 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. 1989 నుంచి 1994 వరకు గ్రామీణాభివృద్ధి, ఐ అండ్ పీఆర్ మంత్రిగా, 2004 నుంచి 2008 వరకు ఉన్నతవిద్య, అర్బన్ లాండ్ సీలింగ్ శాఖ మంత్రిగా పనిచేశారు. 2004లో అప్పటి టీఆర్ఎస్‌తో పొత్తుకుదుర్చుకోవడంలో కీలకపాత్ర పోషించారు. 2013 నుంచి 2015 మధ్య ఎమ్మెల్సీగా సేవలందించారు. తెలంగాణ ఆవిర్భావంత తర్వాత మండలి విపక్ష నేతగా పనిచేశారు. రెండోసారి ఎమ్మెల్సీగా అవకాశం రాకపోవడంతో 2015లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ అంతర్ రాష్ట్ర వ్యవహారాల సలహాదారుగా పనిచేశారు. 2016 నుంచి 2022 వరకు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. అయితే బీఆర్ఎస్‌తో విభేదించిన ఆయన తన పదవీ కాలం ముగిసే వరకు పార్టీకి దూరంగా ఉన్నారు. అనంతరం ఆ పార్టీకి రాజీనామాచేసి సొంతగూటికి చేరారు. అయితే మరోవైపు అనారోగ్య సమస్యలతో డీఎస్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.



## నేరుగా ప్రజల నుంచి వినతులు స్వీకరణ

(మొదటిపేజీ తరువాయి)

వినతులు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ప్రజల వినతులు చూస్తుంటే గత ఐదేళ్లలో ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుస్తోందని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం సరిగా పనిచేయకపోవడం వల్లే ప్రజలకు ఇన్ని సమస్యలు ఉన్నాయని చంద్రబాబు చెప్పారు. ప్రజల ఇబ్బందులు చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. ఇకపై తెదేపా రాష్ట్ర కార్యాలయంలోనూ వినతులు స్వీకరిస్తానని తెలిపారు. గత ప్రభుత్వం దెబ్బతిన్న రహదారులపై కనీసం గుంతలు కూడా పూడ్చలేదని ధ్వజమెత్తారు. ఇప్పుడు వర్షాకాలం రావడంతో ప్రజలు రోడ్లపై తిరగలేక అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేయిస్తా మని తెలిపారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతులు వెల్లువెత్తాయి. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లిన చంద్రబాబు నాయుడుని వందల మంది కలిసి వినతులు సమర్పిం చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సామాన్య ప్రజలు, కార్యకర్తలు ముఖ్యమంత్రిని కలిసి తమ బాధలు చెప్పుకున్నారు. తమ వ్యక్తి గత సమస్యలను విన్నవించి సాయం అర్థించారు. ఓపిగ్గా అందరి నుండి వినతి పత్రాలు తీసుకున్న చంద్రబాబు నాయుడు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. భారీగా తరలి వస్తున్న ప్రజలను కలిసేందుకు ఇకపై ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని పార్టీ నేతలకు సూచించారు.

## మోదీ ముందు భారీ డిమాండ్

**పట్నా, జూన్ 29:** ఏపీలో అత్యధిక ఎంపీ సీట్లు సాధించిన టీడీపీ, ఇటు బిహార్‌లో గణనీయ సంఖ్యలో ఎంపీ స్థానాలు గెలుచుకున్న జేడీయూ సాయంతో మూడోసారి ఎన్డీయే పగ్గాలు చేపట్టింది. దీంతో ఏపీ సీఎం చంద్రబాబు, బిహార్ సీఎం నితీశ్ కుమార్ ప్రధాని మోదీ ముందు పెద్ద కోరికలే కోరే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చలు జరిగాయి. వీటిని నిజం చేస్తూ నితీశ్ కుమార్.. మోదీ ముందు భారీ డిమాండ్ ఉంచారు. అదే ప్రత్యేక హోదా. ఏపీ లాగే ఎన్నో ఏళ్ల నుంచి బిహార్ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేక హోదా అడుగుతోంది.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో తాము కీలకంగా ఉన్నామని భావిస్తున్న జేడీయూ ఇదే అదనుగా భావిస్తూ ప్రత్యేక హోదా అంశాన్ని మళ్లీ తెరపైకి తెస్తోంది. బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) డిమాండ్ చేసింది. హోదా లేకుంటే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని కోరింది. ఎన్డీయేలో భాగస్వామ్యంగా ఉన్న ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసింది. తీర్మానంలో రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధిలో వెనుకబడి ఉండటాన్ని ప్రస్తావించింది.

ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరమని, దీర్ఘకాలంగా ఉన్న ఈ డిమాండ్‌ను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతోపాటు ఈ మధ్యే రిజర్వేషన్లను 65 శాతానికి పెంచిన కోటాను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. న్యాయ పరిశీలన, రక్షణ కోసం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ కోటాను చేర్చాలని జేడీయూ ప్రతిపాదించింది. అలాగే ఈ కోటాను నిరంతరాయంగా అమలు చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. ఇదే సమావేశంలో ఆ పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం సంజయ్ ఝాను నియమించారు. నితీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కోర్ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో రెండు ముఖ్యమైన ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. అవి ఒకటి సంజయ్ ఝా నియామకం. రెండు జేడీయూ.. ఎన్డీయే కూటమిలోనే కొనసాగడం. ఈ నిర్ణయాలకు సభ్యులు ఆమోదం తెలిపారు.

## ఢిల్లీలో వరదనీటి ప్రమాదం

### - అండర్ పాస్‌ల వద్ద మునిగి వృద్ధుడు, ఇద్దరు బాలల మృతి

**న్యూఢిల్లీ, జూన్ 29:** దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు కూడళ్లలో ఉన్న అండర్‌పాస్‌లు నీటితో నిండాయి. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓఖ్లాలోని అండర్‌పాస్‌లో నిలిచిన నీటిలో మునిగి వృద్ధుడు మరణించాడు. మృతుడ్ని 60 ఏళ్ల దిగ్విజయ్ కుమార్ చౌదరిగా గుర్తించారు. స్కూటీ నడిపిన ఆయన అక్కడి నీటిలో పడి చనిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే ఔటర్ నార్త్ ఢిల్లీలోని సమయ్‌పూర్ బద్లీ ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం అండర్‌పాస్‌లో నీటిలో మునిగి ఇద్దరు బాలురు, మరోచోట ఇద్దరు పిల్లలు చనిపోయారు. కాగా, ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) బేస్‌మెంట్ ప్రాంతం శనివారం కూడా వరద నీటితో నిండింది. ఆపరేషన్ థియేటర్, ట్రామా సెంటర్ కూడా నీట మునిగాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ వైద్య సేవలు నిలిపివేసినట్లు ఎయిమ్స్ అధికారి తెలిపారు. అయితే విద్యుత్ పునరుద్ధరణ తర్వాత పరిస్థితి సీరియస్‌గా ఉన్న నలుగురికి శస్త్రచికిత్సలు జరిగాయని చెప్పారు. నిలిచి ఉన్న నీటిని మోటార్ పంపుల ద్వారా తోడినట్లు వెల్లడించారు.

## శంసాబాద్‌లో అమెరికన్ డాలర్లు స్వాధీనం

**హైదరాబాద్,జూన్ 29 (ఆంధ్రపత్రిక):** :శంషాబాద్ విమానాశ్రయంలో విదేశీ కరెన్సీ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఓ విదేశీ ప్రయాణికుడి నుంచి రూ.67.11 లక్షలు విలువైన అమెరికన్ డాలర్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందుకున్న ఆఖీఎ స్లీత్‌లు దుబాయ్‌కి వెళ్లే ప్రయాణికుడిని విమానాశ్రయంలో ఆపి, బ్యాగేజీని తనిఖీ చేశారు. సదరు ప్రయాణికుడు అక్రమంగా దేశం నుంచి తరలించేందుకు ప్రయత్నిస్తున్న రూ.67, 11,250కి సమానమైన అమెరికన్ డాలర్లను అధికారులు గుర్తించారు. కస్టమ్స్ చట్టం 1962 నిబంధనల ప్రకారం విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకుని, ప్రయాణికుడిని అరెస్టు చేస్తారు. దీని వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను గుర్తించేందుకు తదుపని ఇన్వెస్టిగేషన్ కొనసాగిస్తున్నారు.

## సరిహద్దుల్లో ఐదుగురు జవాన్లు మృతి

**లద్దాఖ్, జూన్ 29:** చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ సమీపంలో గల న్యో మా-చుషుల్ ప్రాంతంలో భారత సైన్యం విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ ఘటనలో ఐదుగురు జవాన్ల ప్రాణాలు కోల్పోయారు. లేహ్‌కు 148 కిలోమీటర్ల దూరంలోని బోధి నదిలో శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విన్యాసాల్లో భాగంగా యుద్ధ ట్యాంకులతో నదిని దాటుతుండగా ఈ వరదలు సంభవించాయి. దీంతో నదిలో నీటి ఉధృతి పెరిగి టీ-72 ట్యాంక్ మునిగిపోయింది. అందులోని ఐదుగురు జవాన్లు నదిలో కొట్టుకుపోయారు. అప్రమత్తమైన సైన్యం వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. జవాన్ల కోసం నదిలో గాలించింది. అయితే, దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయినట్లు రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. ఐదుగురి మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. మృతుల్లో జూనియర్ కమిషన్డ్ అధికారి కూడా ఉన్నారు. ప్రమాదంపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ట్యాంక్‌తో నదిని దాటుతుండగా జరిగిన దురదృష్టకర ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోవడం విచారకరం. దేశం కోసం మన సైనికుల అపార సేవను ఎప్పటికీ మర్చిపోలేం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ క్లిష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుందని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ధర్మపురి శ్రీనివాస్ మృతికి చంద్రబాబు సంతాపం

**అమరావతి, జూన్ 29 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, ఉమ్మడి రాష్ట్ర పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మృతిపట్ల సీఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న డీఎస్ మంత్రిగా, ఎంపిగా తనదైన ముద్ర వేశారని చంద్రబాబు అన్నారు. ఆయన మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. శ్రీనివాస్ ఎప్పుడూ హుందాగా రాజకీయాలు చేసేవారని.. తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు ప్రార్థించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్, కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తు చేసుకున్నారు. డి.శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## 1న ఉదయమే పెన్షన్ల పంపిణీకి ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇంటికి వెళ్లి పెన్షన్లను తన చేతుల మీదుగా అందజేయనున్నారు. దేశ చరిత్రలో లబ్దిదారుల ఇంటికి వెళ్లి సీఎం పెన్షన్ పంపిణీ చేయడం ఇదే తొలిసారి. పేదింటి మహిళకు సీఎం స్వయంగా పెన్షన్ అందచేయడం ఇదే ప్రథమం. సీఎం పర్యటనతో పెనుమాక వచ్చి అధికారులు పరిశీలించారు. పెన్షన్ లబ్దిదారుల జాబితా అధికారులు సేకరించారు. అయితే మంగళగిరి నియోజకవర్గం పెనుమాక గ్రామంలో సుగాలి తండాకు చెందిన తండ్రి, కూతుళ్లకు జూలై నెల 1న ఇంటికి వెళ్లి సీఎం చంద్రబాబు పెన్షన్ ఇవ్వనున్నారు. పెనుమాక గ్రామానికి చెందిన ఇస్లావత్ సాయికి ఒంటరి మహిళా పెన్షన్ కింద పెంచిన రూ.1000తో కలిపి రూ.4000 వేలు ఏప్రిల్, మే, జూన్‌లో పెంచిన పెన్షన్ రూ.3 వేలు కలిపి మొత్తం రూ.7వేలు స్వయంగా అందించనున్నారు. ఆమె తండ్రి బానావత్ పాములుకు పెంచిన వెయ్యి రూపాయిలతో కలిపి రూ. 4 వేలు ఏప్రిల్, మే, జూన్ నెలలను కలిపి మొత్తం మొత్తంగా రూ.7 వేలు స్వయంగా అందజేస్తారు.కాసేపు బానావత్ పాముల ఇంటి వద్దే ఉండి అక్కడ నుంచి అంగన్వాడీ కేంద్రానికి కాలినడకన చేరుకోనున్నారు. అంగన్వాడీ కేంద్రం ముందున్న చెట్టు వద్ద నిలబడి గ్రామస్థులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. సీఎం గ్రామస్థులతో మాట్లాడే ప్రాంతానికి ప్రజావేదికగా నామకరణం చేశారు. ప్రజల సమస్యలు వినే ప్రజావేదికను మాజీ సీఎం జగన్ కూల్చేసిన విషయం తెలిసిందే. పెనుమాక గ్రామంలో ప్రజలతో మాట్లాడే ప్రాంతానికి ప్రజావేదికగా సీఎం చంద్రబాబు నాయుడు నామకరణం చేయనున్నారు.

## 1575 ఎకరాలు నోటిఫై

**అమరావతి, జూన్ 29 (ఆంధ్రపత్రిక):** అమరావ తి ప్రాంతంలో చేపట్టనున్న ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలను నోటిఫై చేస్తూ గెజిట్ జారీ చేశారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు నిర్మించనున్నారు. ప్రభుత్వ కాంప్లెక్స్ ప్రాంతమైన 1575 ఎకరాల ప్రాంతాన్ని సీఆర్డీఏ నోటిఫై చేసింది. మాస్టర్ ప్లాన్లో భాగంగా జోనింగ్ నిబంధనల ప్రకారం నోటిఫై చేస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. సీఆర్డీఏ చట్టం సెక్షన్ 39 ప్రకారం బహిరంగ ప్రకటనను జారీ చేసింది. రాయపూడి, నేలపాడు, లింగాయపాలెం, శాఖమూరు, కొండమరాజుపాలెం సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాన్ని నోటిఫై చేసినట్లు సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ వెల్లడించారు.

## మొదలైన అమర్‌నాథ్ యాత్ర

జమ్ము, జూన్ 29: భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న అమర్ నాథ్ యాత్ర శనివారం మొదలయింది. పవిత్ర గుహలో శివలింగ దర్శనానికి భక్తులు భారీ ఎత్తున్న రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 48 కిమీ. నున్వాన్-పహల్గామ్ మార్గం, 14 కిమీ. బల్తాల్ మార్గం గుండా యాత్రికుల మొదటి బ్యాచ్ కదిలింది. రెండు మార్గాలల్లోని యాత్రికుల బ్యాచ్‌లను సంబంధిత డిప్యూటీ కమిషనర్లతో పాటు పోలీసు, సివిల్ అధికారులు సాగనంపారు. జమ్మూలోని భగవతి నగర్‌లోని యాత్రి నివాస్ బేస్ క్యాంపు నుంచి 4603 భక్తుల మొదటి బ్యాచ్‌కు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ సిన్హా జెండా ఊపి పంపారు. 1881 మంది యాత్రికులు ఉన్న రెండో బ్యాచ్‌ను కూడా భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి పంపారు. భక్తుల రక్షణ కోసం పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండో-టిబెటన్ బార్డర్ పోలీసులను మోహరించారు. వైమానిక నిఘా కూడా పెట్టారు. ఇదిలావుండగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పవిత్ర యాత్రకు ఉపక్రమించిన యాత్రికులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పరమశివుడి ఆశీస్సులతో భక్తులందరూ వర్ధిల్లాలని కోరారు.

## కేజ్రీవాల్‌కు మరోమారు షాక్

**న్యూఢిల్లీ, జూన్ 29:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు 3 రోజుల సీబీఐ కస్టడీ శనివారం పూర్తయింది. కస్టడీ ముగియడంతో సీబీఐ అధికారులు.. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచారు. విచారించిన రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీకి మరో 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తీర్పు వెలువరించింది. జులై 12 వరకు ఆయన రిమాండ్‌లో ఉండనున్నారు. కోర్టు తీర్పుతో కేజ్రీకి, ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలినట్టైంది.

కేజ్రీవాల్‌ని మరి కాసేపట్లో తీహార్ జైలుకు తరలించనున్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని బీజేపీని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా శనివారం ఢిల్లీలోని దిన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదుట ఆప్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఆ క్రమంలో బీజేపీకి వ్యతిరేకంగానినాదాలు చేశాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగం, నియంత పాలన అంతం.. కోసం అంటూ పార్టీ శ్రేణులు ప్లకార్డులను ప్రదర్శించాయి. మరోవైపు బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద అనుమతి లేదంటూ ఆప్‌కి చెందిన ఆందోళనకారులను పోలీసులు నిలిపివేసే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

## ప్రతిపక్షాల ఆరోపణలు సరికాదు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'విమానాశ్రయ టెర్మినల్ కూలిన ఘటనపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. ఇది నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. వారు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. కూలిన భవనం 15 ఏళ్ల క్రితం అంటే 2009లో ప్రారంభించారు. ప్రధాని మోదీ ప్రారంభించిన టెర్మినల్ వేరు. ఇలాంటి ఫేక్ న్యూస్‌లు ప్రచారం చేయడం సరికాదు' అని రామ్మోహన్ పేర్కొన్నారు. పైకప్పు కూలిన ఘటనపై తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నానని ఎక్స్‌లో వెల్లడించారు.

టెర్మినల్ వన్ వద్ద ఉన్న ప్రయాణీకులందరికీ సహాయం వెంటనే అందించాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. ఘటనలో ఒకరు చనిపోగా.. మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు.

## పోలవరాన్ని అందరూ కలసి దెబ్బతీసారు

(మొదటిపేజీ తరువాయి)

ఎకరాలకు సాగునీరు ఇవ్వడం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయమని గుర్తుచేశారు. ట్విట్టర్ వేదికగా ఎన్డీఏ ప్రభుత్వం, మాజీ సీఎం జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. పంతాలు పట్టింపులకు పోయి జీవనాడిపై ఇన్నాళ్లు జరిగింది రాజకీయ దాడి తప్ప మరొకటి కాదని విమర్శించారు. విభజన సమయంలో పోలవరానికి కాంగ్రెస్ జాతీయ హోదా ఇస్తే... మోదీ సర్కార్ ఆ బాధ్యత పదేళ్లు విస్మరించి నిధులు ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమ చూపించిందని మండిపడ్డారు.

కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్ట్‌ను తానే కడతానని చెప్పి పోలవరం, సోమవారం అంటూ హడావిడి తప్ప చంద్రబాబు మొదటి ఐదేళ్లలో చేసింది శూన్యం. రివర్స్ టెండరింగ్ పేరుతో మాజీ సీఎం జగన్ అంచనా వ్యయం పెంచాడే తప్పా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది.

రూ.10 వేల కోట్లతో కాంగ్రెస్ హయాంలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసి... అక్షరాల 76 వేల కోట్లు పెంచారు. ప్రాజెక్ట్ కట్టాలంటే మరో ఐదేళ్లు పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. కేంద్రాన్ని శాసించే అధికారం మీ దగ్గరుంది కాబట్టి త్వరగా పూర్తి చేయాలి. పూర్తి స్థాయి నిధులు తెచ్చి, రాష్ట్రంపై ఆర్థిక భారం పడకుండా చూడాలి. పోలవరం త్వరగా పూర్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

# కాలువలపై ఆక్రమణలు తొలగించి పూడిక తీయండి

## కమిషనర్ అదితిసింగ్




**తిరుపతి,జూన్ 29,(ఆంధ్రపత్రిక):** తిరుపతి నగరంలోని కాలువలపై ఆక్రమణలను తొలగించి పూడిక తీసే పను లు వేగవంతం చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఆదేశాలు జారీ చేసా రు. తిరుపతి నగరంలోని వివి మహల్ రోడ్డు, భవానీ నగర్, రైల్వే కాలనీ, సాయిరామ్ వీధి ప్రాంతాల్లో శనివారం విస్తృతంగా కమిషనర్ పర్యటించి శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. వివి మహల్ రోడ్డుకు ఇరువైపుల వెలుతున్న ప్రధాన కాలువలపై ఆక్రమణలు తొలగించి, అటు తరువాత పూర్తి స్థాయిలో సిల్ట్ తొలగించి, ఎలాంటి ఆంటకాలు రాకుండా కాలువల్లోని మురికి నీరు ప్రవహించేలా తగు చర్యలు చేపట్టాలన్నారు.

దేవేంధ్ర థీయోటర్ ప్రక్కన వెలుతున్న ప్రధాన కాలువలో కేబుల్ వైర్లు, ఇతర పైప్ లైన్లు మురుగు నీటి ప్రవాహానికి అడ్డుగా వుండడం గమనించి, వాటినన్నింటిని క్రమబద్ధికరించి మురుగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా కాలువలపై ఆక్రమణలు నిర్మించుకోవడమే కాకుండ వ్యర్ధనాలను నేరుగా కాలువల్లోకి వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలన్నారు. కాలువల్లో పేరుకు పోయిన చెత్తను, ప్లాస్టిక్ బాటిల్లను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొంచించాలన్నారు.

కాలువల్లో వ్యర్ధలు వేయకుండా ప్రజలకి అవగాహన కల్పించాలని, ప్రతిరోజు నిర్ణిత సమయాల్లో చెత్తను సేకరించేందుకు పారిశుధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలన్నారు. తిరుపతి పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని, నగర పరిశుభ్రతకు అందరం కలిసి శ్రమిద్దామని ఈ సందర్భంగా కమిషనర్ అదితిసింగ్ ప్రజలనుద్దేశించి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ శ్రావణి, శానిటరి సూపర్ వైజర్ చెంచెయ్య పాల్గొన్నారు.

## విష్ణు కార్స్ సీఈవో నవీన్ కుమార్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తిరుమల హరినాథ్



**ఐరాల జూన్ ,29 (ఆంధ్రపత్రిక):** ఐరాల మండలం విష్ణు కార్స్ సీఈవో నవీన్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేదగిరి వారి పల్లి జనసేన పార్టీ ఉప సర్పంచ్ తిరుమల హరినాథ్. శనివారం తిరుపతి నందు విష్ణు కార్స్ నవీన్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేదగిరి వారి పల్లి జనసేన పార్టీ వైఫ్ సర్పంచి తిరుమల హరినాథ్, కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రసాదాలు, కందువా అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చిరంజీవి రాజేష్ కుమ్మరేషన్ శంకర్ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల విశాఖ శారదా పీఠంకు 30 సంవత్సరాల పాటు స్థలం లీజుకు ఇవ్వబడింది : టీటీడీ

**తిరుపతి,జూన్ 29,(ఆంధ్రపత్రిక):** శ్రీ విశాఖ శ్రీ శారదా పీఠం తిరుమలలో మఠం నిర్మించుకోవడానికి 5000 చదరపు అడుగుల స్థలంను టీటీడీ లీజుకు ఇచ్చింది. తిరుమలకు వచ్చే యాత్రికులకు సేవలందించేందుకు 2005వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో 30 సంవత్సరాల పాటు స్థలం లీజుకు ఇవ్వడానికి టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించింది. శ్రీ శారద మఠంకు ప్రక్కనే ఉన్న 4,817 చ.అ.ల స్థలాన్ని మఠం అధికారులు వినియోగించుకుంటున్నారు. 2019 లో ఈ అదనపు స్థలాన్ని క్రమబద్ధీకరించి మరియు అదనపు గదులు నిర్మించడానికి అనుమతించబడిన అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైనది. ప్రస్తుతం ఈ అంశం గౌరవ ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన న్యాయ స్థానం పరిధిలో ఉందని టిటిడి ఒక ప్రకటనలో తెలిపింది.

## నా గూడును కాపాడండి... నిరుపేదరాలైన మైమూన్ ఆవేదన





**రేణిగుంట: జూన్ 29, (ఆంధ్ర పత్రిక):** గత 15 సంవత్సరాలుగా రేణిగుంట మండలం గురవరాజు పల్లి పంచాయతీ పరిధిలో పూలు అమ్ముకుంటూ టిఫిన్ అంగడి నడుపుకుంటూ జీవనం కొన సాగిస్తున్న మైమున్(60) మరియు ఆమె కుమార్తె షాహిదా(37) లను మానసికంగా వేధిస్తూన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మేస్త్రి ఖాదర్ బాషా..15 సంవత్సరాల క్రితం అప్పటి కాంగ్రెస్ పార్టీ తిరు పతి ఎంపీ శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంలో ఒకటిన్నర సెంటు స్థలంలో ఇల్లు నిర్మించు కోమని కేటాయించారు. అయితే తె.దే.పా కార్యకర్త మేస్త్రి ఖాదర్ బాషా నిత్యం వారిది వేధిస్తూ,ఇల్లు నిర్మాణానికి అడ్డుతలుగుతూ, ఈ స్థలం నాదే నని, పంచాయితీలో నీకు అనుమతులు ఎలా వస్తుందో నేను చూస్తాననీ బెదిరించడం జరిగింది.ఈ విషయమై ఎంపీడీవో, మరియు సచివాలయ సెక్రటరీ సంతోష్ ని కలసి ఎన్ఓసి, హౌస్ టాక్స్ ఇవ్వమని అర్జీ పెట్టుకున్న ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మై మూన్ ఆవేదన వ్యక్తం చేశారు.ఖాదర్ బాషా పలుకుబడితో మండల స్థాయి నాయకుల నుండి సెక్రటరీకి ఫోన్ చేయించి పంచాయితీ అనుమతులు రాకుండా అడ్డు తగులుతున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గురువ రాజు పల్లి సచివాలయంలో ఉన్నా కూడా సెక్రటరీ అందుబాటులో లేరు.తనకు తన కుమార్తెకు మేస్త్రి ఖాదర్ బాషా అతని అనుచరుల వల్ల ప్రమాదం ఉందని మీడియాని ఆశ్రయించి తన గోడును వెళ్లగక్కారు.

## నూతన అధ్యక్షులుగా మహేంద్ర బాబు ఏకగ్రీవంగా ఎన్నిక



**ఎమ్మిగనూరు. జూన్ 29 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని ఫర్టిలైజేర్స్. పెస్టిసైడ్స్. సీడ్స్ డీలర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మహేంద్ర బాబు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం నూతనంగా ఏర్పాటు కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు అధ్యక్షులుగా మహేంద్ర బాబు. గౌరవ అధ్యక్షులుగా మహేష్ కుమార్. ఉపాధ్యక్షులుగా దయాసాగర్. వీరారెడ్డి. కార్యదర్శిలుగా నాగరాజు. శేషిరెడ్డి. నరసింహ రావు. ట్రెజరరీగా చంద్ర శేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం

### నవోదయ విద్యాలయాలకు ఎంపికైన 48 మంది విశ్వం విద్యార్థులు



**తిరుపతి,జూన్ 29,(ఆంధ్రపత్రిక):** జాతీయ స్థాయిలో 2024-2025 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో 11వ తరగతిలో ప్రవేశము కొరకు నిర్వహించిన ఫలితాల్లో విశ్వం విద్యార్థులు ఎం.యశ్వంత్, ఆర్.మహిత, ఏ.యుగంధర్, పీ.సాత్విక, పీ.లక్ష్మి నారాయణ లు సీట్లు సాధించి విజయభేరి మోగించారు, వీరితో పాటు 6వ మరియు 9వ తరగతి ఫలితాల్లో పీ.గంగా జైదీప్ రెడ్డి,వీ.లాస్య,ఎన్.లిఖిత,పీ. ఉదయ శ్రీ, జీ.లక్ష్మి శ్రీ,ఎన్.కేతన్ భాస్కర్, ఎన్.జ్యోష్న, ఏ.గౌతం కుమార్, హేమంత్, కేథన్, ఎం.హాసిని తదితరులతో పాటు మొత్తం 48 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపా ధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్. విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్. విశ్వనాథ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి, కరస్పాండెంట్ యన్.తులసీ విశ్వనాథ్ లు విద్యార్థులను అభినం దించారు. ఈ సందర్భంగా విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత 34 సంవత్స రాలుగా జాతియ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు, ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాధిస్తునట్ల తెలియచేశారు.

## శ్రీవారి లడ్డు ప్రసాదం నాణ్యత మరింత పెంచడానికి చర్యలు తీసుకోవాలి: టీటీడీ జె.శ్యామలరావు



**తిరుపతి,జూన్ 29,(ఆంధ్రపత్రిక):** వారి లడ్డు ప్రసాదాలు మరింత రుచిగా, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ ఇఓ జె. శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో శనివారం ఇఓ కార్యాలయంలో టీటీడీ అధికారులు, డైరీ నిపుణులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ, మరింత నాణ్యమైన నెయ్యిని ఎలా కొనుగోలు చేయాలి, కొనుగోలు చేసిన నెయ్యిని ప్రస్తుతం పరీక్షిస్తున్న విధంగా కాకుండా మరింత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎలా పరీక్షించాలి తదితర అంశాలపై, అందుకు తీసుకోవలసిన మార్పులను తెలియజేయాలని ఆయన నిపుణులను కోరారు.

తరువాత ప్రముఖ డైరీ నిపుణులు విజయభాస్కర్ రెడ్డి, సురేంద్రనాథ్ లడ్డు నాణ్యత పెంచేందుకు ఎస్ఎస్ఐ నిబంధనల ప్రకారం నాణ్యమైన నెయ్యిని ఎలా తయారు చేస్తున్నారు, ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా అగ్ మార్క్, టీటీడీ నిబంధనల ప్రకారం నెయ్యి నాణ్యత ఎలా ఉండాలనే విషయమై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారు వివరించారు. నాణ్యమైన నెయ్యి యొక్క ప్రామాణిక విలువల గురించి వారు తమ పిపిటిలో తెలిపారు. త్వరలో లడ్డు నాణ్యత మరింత పెంచడానికి అవసరమైన నెయ్యి సమకూర్చుకోవడానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ సమావేశంలో జెఇఓ గౌతమి, ఎస్వి గోశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డి, కొనుగోలు జిఎం మురళీకృష్ణ, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అదిమ సామాజిక కళగా ఉన్న డప్పు వృత్తిని భుజానేసుకున్న వారితో పాటు దళిత వృత్తులన్నింటికి బతుకు భరోసా నివ్వాలి

### ఎపిడికెయస్ రాష్ట్ర అధ్యక్షులు యం డి ఆనంద్ బాబు




**కర్నూలు జూన్ 29(ఆంధ్రపత్రిక):** మానవ సమాజం అభివృద్ధి చెందుతున్న క్రమంలోనే ఆవిర్భవించిన అదిమ సామాజిక కళ డప్పు కళ అని ఆ డప్పు వృత్తిని భుజానేసుకున్న వారితో పాటు దళిత వృత్తిదారులందరికి బతుకు భరోసా కల్పించాల్సిన భాధ్యత ప్రభుత్వానిదేనని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం డి ఆనంద్ బాబు తెలియజేసారు.వారు

శనివారం కోసిగి మండల కేంద్రమైన కోసిగిలోని ఓ ప్రైవేట్ గృహం పైన కెవిపియస్ కోసిగి మండల కార్యదర్శి రామకోటి హనుమంతు అధ్యక్షతన దళిత వృత్తిదారుల కోసిగి మండల స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.సమావేశాన్ని ఉద్దేశించి ఎపిడికెయస్ రాష్ట్ర అధ్యక్షులు యం డి ఆనంద్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు గర్జి అంజి ఎం చిన్న మారయ్య.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా సామాజిక వృత్తులన్నీ పాలకుల నిర్లక్ష్యానికి గురవుతూ వస్తున్నాయన్నారు. డప్పు చర్మ వృత్తులకు సంఘం పెట్టి కొంత సాధించినా స్మశానంలో వృత్తిని చేసే కాటికాపరులను నేటికి వృత్తిగా గుర్తించడం గానీ వారి సమస్యలపై దృష్టి పెట్టడం గాని జరగలేదన్నారు.డప్పు కళాకారులకు చర్మకారులకు వృత్తి పెన్షన్ 2019.లో సాధించుకుంటే అణిచివేతలకు గురైన ఈ వృత్తి పెన్షన్ను సమాజంలో ఇచ్చే ఇతర పెన్షన్లతో కలిపి తిరిగి వివక్ష పాటిస్తున్నారన్నారు.వృత్తి పెన్షన్లు 6000.వేలకు పెంచాలని డప్పు పెన్షన్ వయసును 45.సంవత్సరాలకే తగ్గించాలని కాటికాపరులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి బృతిని కల్పించాలన్నారు.ఆకలితో అంటరానితనంతో పౌష్టికాహార లేమితో అపరిశుభ్రాల మధ్య జీవిస్తున్న దళిత వృత్తిదారులందరికీ ప్రభుత్వమే ప్రత్యేక భీమా సౌకర్యం కల్పించాలన్నారు.

సమస్యల పరిష్కారం కోసం జూలై 4.న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి సమావేశంలో మరింత చర్చించి ప్రభుత్వం ముందు ఉంచుతామన్నారు. పరిష్కరిం చకపోతే ఉద్యమించేందుకు సిద్ధం కావాలని వారు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల అధ్యక్ష కార్యదర్శులు పూజారి శ్రీనివాసులు గౌడ్ వీరేష్ కోసిగి మండల మత్స్య కార్మికుల సంఘం నాయకులు నాగేంద్ర పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

ఈ సమావేశంలో కెవిపిఎస్ మంత్రాలయం మండల అధ్యక్షులు ఈరన్న కౌతాళం మండల కార్యదర్శి తాయన్న చర్మకారుల సంఘం మంత్రాలయం మండల కార్యదర్శి రాజు కోసిగి డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పెద్ద హనుమంతు ముక్కురన్న కోసిగి కాటికాపర్ల సంఘం మండల కార్యదర్శి ఫిలిప్ కోసిగి చర్మకార వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు జేజప్ప పాల్గొని మాట్లాడారు సమావేశంలో కోసిగి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి మరో 40.మంది దళిత వృత్తిదారులు హాజరైయ్యారు.

## ఇంటింటికి సచివాలయ సిబ్బందికి పెన్షన్ పంపిణీ

### మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు



**శ్రీకాళహస్తి ,జూన్ 29 (ఆంధ్ర పత్రిక):** ఇంటింటికి సచివాలయ సిబ్బందికి పెన్షన్ పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకముగా చేపడుతున్న ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ కార్యక్రమము వచ్చే నెల ఒకటివ తేదీ నుండి ఇంటింటికి సచివాలయ సిబ్బంది చే పెన్షన్ పంపిణ కార్యక్రమమునునిర్వహించబడుతుందని తెలియజేశారు.

ఈ సందర్భముగా మునిసిపల్ కమిషనరు ఎం. రమేష్ బాబు పింఛను పంపిణీ సిబ్బందిచే ప్రత్యేక సమావేశ ము ఏర్పాటు చేసి పలు సూచలను జారీ చేయడమైనది. సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చి నెలవారీ పెన్షన్ రూ. 4,000/-, ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలురూ. 3,000/- మొత్తము రూ. 7,000/- లు పింఛను చెల్లించబడునని తెలియజేశారు. పింఛను పంపిణీ కార్యక్రమమును నోడల్ ఆఫీసర్స్ పర్యవేక్షించడము జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సి ఆర్ ఎస్ ఖ్యాతిని పెంచిన అభిలాష్





**రేణిగుంట:జూన్ 29,(ఆంధ్రపత్రిక):** జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం నిజంగా అభినందనీయమని సిడబ్ల్యూఎం దైవసహాయం తెలిపారు.బాడీ బిల్డర్ నా ఊపిరి- ఇంటర్నేషనల్ లో గోల్డ్ మెడ సాధించడమే ధ్యేయంగా కఠోర కృషి చేశానని గోల్డ్ మెడల్ గ్రహీత బాడీ బిల్డర్ అభిలాష్ తెలియజేశారు.ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే సౌత్ సెంట్రల్ రైల్వే రేణిగుంట టిఆర్ఎస్ లో ఉద్యోగం చేసుకుంటూ బాడీ బిల్డర్ పోటీలో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం నిజంగా అభినంద నీయమని,అభిలాష్ సిఆర్ఎస్ ఖ్యాతిని పెంచాడని సిడబ్ల్యూఎం దైవసహాయం కొనియాడారు.జూన్ 23వ తేదీ ఆదివారం న్యూఢిల్లీలోని షా స్టేడియంలో వరల్డ్ ఫిట్నెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన హిందుస్థాన్ కప్ నేషనల్ కం ప్రో క్వాలిఫై ఛాంపియన్షిప్ 60 కేజీ కేటగిరీలో నేషనల్ లెవెల్ లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.ఈ మేరకు శనివారం సి.ఆర్.ఎస సమీపంలోని రైల్వే ఇన్స్టిట్యూట్ లో టిఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిడబ్ల్యూఎం దైవ సహాయం ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మనిషి పట్టుదలతో ఏదైనా అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని అభిలాష్ నిరూపించాడన్నారు.ఉదయం 7:30 కే క్రమం తప్పకుండా డ్యూటీకి వస్తూ ఏ సమయంలో వర్కౌట్ చేశాడో తెలియదు గానీ ఎంతో పట్టుదలతో నేషనల్ లెవెల్ లో గోల్డ్ మెడల్ సాధించి ఫలితం చూపించాడన్నారు.ఎంత గొప్ప విజయ ం వెనక అతని భార్య కృషి ఎంతో విలువైనదని పేర్కొన్నారు.ఆమె అన్ని విధాల సహకరించకపోతే ఇంతటి విజయం సాధించడం చాలా కష్టమని ఆయన సూచించారు. రానున్న రోజుల్లో బాడీ బిల్డింగ్ పోటీలలో అభిలాష్ అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్మెల్లర్ సాధిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. అందు కు తమ వంతు సాయం చేసేందుకు తనతో పాటు సిఆర్ఎస్ ఉద్యోగులందరూ సిద్ధంగా ఉన్నట్లు సిడబ్ల్యూఎం పేర్కొన్నారు.అనంతరం ఏడబ్ల్యుఎం,స్పోర్ట్స్ ఆఫీసర్ నవీన్ కుమార్,మాజీ స్పోర్ట్స్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ బాడీ బిల్డర్ పోటీలలోజాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఎవరెవరో ఎక్కడెక్కడో గోల్డ్ మెడల్స్ సాధించారని విన్నాము కాని తమ దగ్గర పనిచేసే ఒక ఉద్యోగి నేషనల్ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధిస్తాడని కలలో కూడా ఊహించలేదన్నారు. బాడీ బిల్డర్ పోటీలలో ఇంతటి గొప్ప విజయం సాధించేందుకు అభిలాష్ కృషి పట్టుదలను ఆయుధంగా మార్చుకుని కష్టపడి ఈ స్థాయికి చేరుకోవడం నిజంగా గొప్ప విషయం అన్నారు.అంతేకాక మా కళ్ళ ముందు అతను బాడీబిల్డర్ ప్రదర్శన చేయడం నిజంగా మా జీవితంలో మొట్టమొదటిసారి లైవ్ లో బాడీ బిల్డర్ ప్రదర్శనను చూడడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.ఒక రైల్వే ఉద్యోగిగా పనిచేస్తూ బాడీ బిల్డర్ పోటీలకు తాను ఏమాత్రం తీసిపోనని, పట్టుదలతో నేషనల్స్ స్థాయిలో గోల్డ్మెల్ కొట్టిన అభిలాష్ ను అందరూ స్ఫూర్తిగా తీసుకొని రాణించాలన్నారు.

### బాడీబిల్డర్ నా ఊపిరి- ఇంటర్నేషనల్ లో గోల్డ్ మెడలే ధ్యేయం

బాడీ బిల్డర్ అన్నది నా ఊపిరి అని,అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ కొట్టరమే నా ధ్యేయమని బాడీ బిల్డర్ అభిలాష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో బాడీ బిల్డర్ లో గోల్డ్ మెడల్ కొట్టాలన్నదే తన కళ అని,కానీ కుటుంబ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగంలో చేరడం జరిగిందన్నారు.ఉద్యోగంలో చేరినప్పటికీ తన ఆశయం చావలేదన్నారు. అనుక్షణం ఎలాగైనా బాడీబిల్డర్ లో ఇంటర్నేషనల్ స్థాయిలో గోల్డ్ మెడల్ కొట్టాలన్నదే తన ఆలోచనగా ఉండేదని పేర్కొన్నారు.ఉదయం 4 గంటలకే లేచి వర్కౌట్ చేసే వాడినని,మళ్లీ డ్యూటీ కి వెళ్లి వచ్చిన తర్వాత సాయంత్రం మళ్లీ తన వర్క్ అవుట్ ను ప్రారంభించే వాడిన అన్నారు. ఇది తన దైనందిన జీవితంలో దినచర్యగా మార్చుకోవడం జరిగిందని తెలిపారు.రోజు రోజుకి తాను ఎలాగైనా బాడీబిల్డర్ గా పేరు తెచ్చుకోవాలనే మరింత బలంగా మార్చుకొని ఎన్నో గంటలు వ్యాయామం చేసే వాడినని సూచించారు. ప్రారంభంలో పాల్గొన్న బాడీబిల్డర్ పోటీలలో చేదు అనుభవం ఎదురైనప్పటికీ పట్టు వదలకుండా కొనసాగించడం జరిగిందన్నారు.ఓడిన ప్రతిసారి తనలో కసి పట్టుదల పెరిగిందే కానీ ఎప్పుడూ తగ్గలేదని ఆ కాన్ఫిడెన్స్ తనని ఇంతటి స్థాయికి తీసుకువచ్చిందని తెలిపారు.నా కాన్ఫిడెన్స్ ని ఏమాత్రం తగ్గనీయకుండా నా భార్య ఇచ్చిన సపోర్ట్ ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోలేనన్నారు.నాయి విజయంలో తన పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.కాని ఒకానొక సమయంలో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందుల్లో ఉన్న తనను ఎంతోమంది ఆదుకున్నారని వారిని ఎప్పటికీ మర్చిపోలేనని,వారి సాయానికి ఎప్పుడూ రుణపడి ఉంటానని ఈ సభాముఖంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రస్తుతం ఆ సపోర్టు మరింత ఎక్కువగా ఆఫీసర్స్ రూపంలోనూ,యూనియన్ నాయకుల రూపంలోనూ,తోటి ఉద్యోగుల రూపంలోనూ ఈ సభాముఖంగా అందడం జరిగిందని,ముందు ముందు ఆ సపోర్ట్ అలానే ఉంటుందని వారు చెప్పడం నిజంగా నాకు కొండంత అండగా ఉందన్నారు. అందరి సహకారంతో రానున్న నేషనల్ బాడీ బిల్డర్ పోటీలలో విజయం సాధించి, ఇంటర్నేషనల్ స్థాయిలో తప్పక గోల్డ్ మెడల్ సాధిస్తానని అభిలాష్ ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం సిఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్,సంఘ్ నాయకులు,యూనియన్ నాయకులు,ఓబీసీ నాయకులు,ఎస్సీ ఎస్టీ నాయకులు,ఉద్యోగులు తదితరులు అభిలాష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ తరఫున రూ.10,000,సంఘ్ రూ.2,000, యూనియన్ రూ.2,000 నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంఈ విజయ్ కుమార్, డిప్యూటీ సీఎంఎం సత్యప్రకాష్, ఏడబ్ల్యుఏఓ గోపాల్ నాయక్, సీనియర్ డిఎంఓ నరసింహ నిశాంత్,పిఈ ఉమాకాంత్, రైల్వే ఉద్యోగస్తులు,పలు యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలు ఉద్యమాల ద్వారా పరిష్కారం: కెవిపియస్




**ఎమ్మిగనూరు : జూన్ 29(ఆంధ్రపత్రిక):** దళితుల సమస్యల పరిష్కారానికి ఐక్యత కూడిన ఉద్యమాలే శరణ్యమని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో కెవిపియస్ మండల జనరల్ బాడీ సమావేశం ఆ సంఘం మండల నాయకులు చిన్నప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కెవిపియస్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు యస్ దేవసహాయం, బి కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడికాయల రాజు, చర్మకార వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి, మండల కార్యదర్శులు సుమల ఆంథోని, సుమాల రాజు, కెవిపిఎస్ సీనియర్ నాయకులు బాలస్వామి, కెవిపిఎస్ మాజీ మండల కార్యదర్శి ఆనంద్ రావులు మాట్లాడుతూ దళితుల సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ లేని పాలకవర్గాలు మన సమస్యలపై దృష్టి పెట్టాలంటే అణగారిన మన సామాజిక తరగతుల్లో ప్రశ్నించే చైతన్యాన్ని పెంచుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లావ్యాప్తంగా దళితులపై దాడులు, దౌర్జన్యాలు నిత్యకృత్యంగా జరుగుతూనే ఉన్నాయన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న డప్పు చర్మకారుల గుర్తింపు, పెన్షన్ సబ్ ప్లాన్ చట్టం వంటి హక్కులు సహితం ఒకొక్కటిగా ధ్వంసం అవుతున్నాయన్నారు. సబ్ ప్లాన్ చట్టం ఉన్నా నిధులేమవుతున్నాయో తెలియదన్నారు.

బతుకు భద్రత కల్పించే అట్రాసిటి చట్టం ప్రకారం అరెస్టైనా స్టేషన్ బెయిలిస్తున్నారనీ గుర్తు చేశారు. పాలించే పాలకులు సామాజిక వర్గాలకు న్యాయం చేస్తామంటూనే పెన్షన్ల విషయంలో వృత్తిదారులైన డప్పు, చర్మ వృత్తి కళాకారులను గుర్తించలేదన్నారు. అలాగే స్మశానంలో గుంతలు తీసే కాటికాపర్లు నిత్యం దుర్వాసనతో పుర్రెలు తీసి స్మశానంలో గుంతలు తవ్వుతు అనారోగ్యాల పాలవుతుంటే ఏ ప్రభుత్వాలు వారి వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని, 75 వేల స్వతంత్ర భారతదేశంలో నేటికీ స్మశానంలో గుంతలు తీసే బేగరులను గుర్తించడం లేదని ఎద్దేవా చేశారు.దళిత వృత్తులు నేటికీ అంటరానితనమును బరిస్తూనే బతుకుతున్నాయని అన్నారు. దళితుల సమస్యల పరిష్కారానికి ఐక్యత, చైతన్యం, పోరాటమే మార్గమన్నారు. అందుకై పల్లె పల్లెనా కెవిపియస్ సంఘాలు ఏర్పడి, బలోపేతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనందు, లక్ష్మన్న, భాస్కర్, కొర్నేలీ, దేవేంద్ర లతో పాటు మరో 60 మంది పాల్గొన్నారు.

# సిబార్ దంత వైద్య కళాశాలలో చిగుళ్ళ వ్యాధులపై జాతీయ సదస్సు







**గుంటూరు : జూన్ 29( ఆంధ్రపత్రిక ):** సిబార్ దంత వైద్య కళాశాలలో చిగుళ్ళ వ్యాధి. నివారణపై జాతీయ సదస్సు –పెరియో – కనెక్ట్" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ సొసైటీ ఆఫ్ పెరియోడాంటాలజీ చీఫ్ సెక్రెటరీ డా ఆశిష్ జైన్, ప్రెసిడెంట్ ఎలక్ట్ డా హెచ్.ఎస్.గ్రోవర్ మరియు సభ్యులు డా అనిల్ మెలత్, డా అర్పిత పాత్ పాల్గొని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డా ఎల్. కృష్ణప్రసాద్ సభను ఉద్దేశించి మాట్లాడుతు, కళాశాలలో ఇటువంటి జాతీయ సదస్సు నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉందని, భవిష్యత్తులో ఇలాంటివి మరెన్నో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఇటువంటి జాతీయ సదస్సుల నిర్వహణ ద్వారా విద్యార్థులకు మరింత జ్ఞానాన్ని పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సదస్సులో చిగుళ్ల వ్యాధులకు సంబంధించిన చికిత్స నివారణ పద్ధతులు అత్యాధునిక సాంకేతి పరిజ్ఞానంతో కూడిన చికిత్స విధానాలు పద్ధతుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జ్ఞాన దంతాల దగ్గర చిగుళ్ళు వాపు గమ్ బ్లీడింగ్ కారణాలు %ు% చికిత్స

చిగుళ్ళలో రక్తస్రావం, డీప్ గమ్ క్లీనింగ్, స్కేలింగ్, రూట్ అరేంజ్, చిగుళ్ల వ్యాధులు చిగుళ్ల ఇన్ఫెక్షన్ వంటి వివిధ రకాల అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లోని సుమారు 10 దంతవైద్య న కళాశాలలోని 500పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ ఛైర్మెన్ డా డి. రవీంద్రనాథ్, దర్గనైజింగ్ సెక్రెటరీ డా బి రామనారాయణ డైరెక్టర్ డా టి. కృష్ణమోహన్, ప్రిన్సిపల్ డా బి.వి.రమణారెడ్డి, వైస్ డీన్ డా బి. నగేష్ మరియు ఇతర ఆర్గనైజింగ్ సభ్యులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా,వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలు విడుదల



**గుంతకల్లు, జూన్ 29 ( ఆంధ్రపత్రిక):**అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాకినాడలో జులై 8,9,10 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా,వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపు

## లేపాక్షి ఆలయ అన్నదాన సత్రానికి భారీగా సరుకుల వితరణ



**లేపాక్షి, జూన్ 29 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రంలోని ప్రసిద్ధి గాంచిన దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయ అన్నదాన సత్రమునకు కర్ణాటక రాష్ట్రం చిక్కబళ్లాపురం ప్రాంతం నుంచి సుమారు 12 మంది కే.ఎల్. నారాయణప్ప మిత్ర బృందం అన్నదాన సత్రానికి కావలసిన బియ్యపు ప్యాకెట్లు బెల్లం కంది బేడలు దాదాపు 40 వేలవిలువచేసే సరుకులను విరాళముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అన్నదాన సత్రం కమిటీ సభ్యులు ,కేఎల్ నారాయణప్ప మిత్ర బృందం పాల్గొన్నారు.

## జగన్ ప్రతిపక్ష స్థాయిని కోరడం సిగ్గు చేటు

### - మదన్ మోహన్ నాయుడు



**శ్రీకాళహస్తి, జూన్ 29 (ఆంధ్ర పత్రిక):** ప్రజాక్షేత్రంలో కనీవినీ ఎరుగని రీతిలో ఘోర ఓటమిని మూటగట్టుకున్న వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిపక్ష స్థాయిని కోరడం సిగ్గు చేటని టీడీపీ సీనియర్ నేత మదన్ మోహన్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఇది ప్రజాతీ ర్పును హేళన చేయడమే అవుతుందని మండిపడ్డారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా, సీఎంగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డికి అసెంబ్లీ నియమావళి తెలియదా అంటూ ప్రశ్నిం చారు. అసెంబ్లీ మొత్తం సభ్యుల్లో పదో వంతు ఉంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందన్న కనీస పరిజ్ఞానం జగన్ కు లేకుండా పోవడం విడ్డూరమంటూ ఎద్దేవా చేశారు. ప్రజాసమస్యలపై మాట్లాడాలంటే ప్రతిపక్ష నేతే కావాల్సిన అక్కర్లేదని తెలిపారు. అధికారం, ప్రతిపక్ష హోదానో లేకపోతే జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి రారా అంటూ విమర్శించారు. నేడు వైసీపీకి 11 అసెంబ్లీ స్థానాలే దక్కాయనీ, జగన్ తీరు మారకుంటే పార్టీ భూ స్థాపితం కావడం ఖాయ మంటూ హెచ్చరించారు.

## ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్‌గా మహంత్ రెడ్డి



**ఆత్మకూరు,జూన్ 29 (ఆంధ్రపత్రిక):** ఆంధ్ర విద్యార్థి సంఘం ఆంధ్రప్రదేశ్ (ఏవీఎస్) ముఖ్య నాయకుల సమావేశంలో (ఏవీఎస్) ఆంధ్ర విద్యార్థి సంఘం ఆత్మకూరు నియోజ కవర్గ కన్వీనర్ గా మహంత్ రెడ్డి ని ఏవీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మల్ల వరపు అశోక్ రెడ్డి నియమించారుఈ సందర్భంగా నూతనంగా ఆంధ్ర విద్యార్థి సంఘం ఆత్మకూరు నియోజకవర్గ నూతన కన్వీనర్ గా నియమితులైన మహంత్ రెడ్డి మాట్లాడుతూలి నా మీద నమ్మకంతో ఏవీఎస్ నెల్లూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించినటువంటి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ తురకా ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు అశోక్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ రెడ్డి గార్లకు మరియు విద్యార్థి నాయకులకు పెద్దలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. దేశం కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, సంస్కృతి సాంప్రదాయాల కోసం (నేషన్, ఎడ్యుకేషన్, కల్చర్) ముందుకు సాగుతున్న ఆంధ్ర విద్యార్థి సంఘం తరుపున సోషల్ మీడియా వేదికగా నేను నావంతు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఏవీఎస్ ఆత్మకూరు నియో జకవర్గ కన్వీనర్‌గా నియమితులైన మహంత్ రెడ్డి కి పలువురు విద్యార్థి నాయకులు,విద్యార్థులుఅభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

# మిర్చి ఫ్యాక్టరీ పై విచారణ చేస్తాం



**బాపట్ల, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** సింథైట్ మిర్చి ఫ్యాక్టరీ నుంచి వెలువడే కోర్, దుర్గంధం నియంత్రణపై కమిటీ వేసి విచారణ జరిపిస్తామని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ హామీ ఇచ్చారు. కొరిశపాడు మండల కార్యాలయంలో ప్రజా అభిప్రాయం, ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అధ్యక్షతన శనివారం జరిగింది. ప్రమాదకరమైన ఉద్గారాలు ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్నందున మిర్చి ఫ్యాక్టరీని ఎత్తివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పర్యావరణ అనుమతులతోనే ఫ్యాక్టరీని నడుపుతున్నామంటూ సదరు కంపెనీ ప్రతినిధులు ఇంఛార్జి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడకు చేరుకుని ఫ్యాక్టరీ వలన కలిగే నష్టాలను వివరిస్తూ లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. అధికారులు, గ్రామస్తులు, సదరు కంపెనీ ప్రతినిధుల నుంచి ఇంఛార్జి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు, పర్యావరణానికి ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ చెప్పారు. మిర్చి ఫ్యాక్టరీలో ఎండుమిర్చి నుంచి నూనె ఉత్పత్తి చేసే క్రమంలో కోర్ వెలువడుతుందని గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే ఉద్గారాలపై పరిశీలిస్తామన్నారు. మిరపకాయల పిప్పి వాడకం ద్వారా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారనే అంశంపై కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తామన్నారు. గ్రామస్తుల సమక్షంలోనే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు విచారణ జరిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్యాక్టరీ పనిచేసే సమయంలోనే సమగ్ర విచారణ జరుపుతామన్నారు. తదుపరి విచారణ నివేదికను ప్రభుత్వానికి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఇటీవల ఐఐటి నిపుణుల ద్వారా ప్రాథమిక విచారణ జరిగిందని, సాంకేతిక నిపుణుల పరిశీలనతో వాస్తవాలు తెలుసుకుంటామన్నారు. వాగు పోరంబోకు భూములలో నుంచి అక్రమంగా రహదారి నిర్మించారని వచ్చిన ఫిర్యాదులపై విచారిస్తామన్నారు. మిరపకాయల పిప్పి కొలమానాలకు మించి వినియోగంపై సాంకేతిక పరమైన నిపుణుల ద్వారా సమగ్ర విచారణ చేయిస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సింథైట్ మిర్చి ఫ్యాక్టరీ నుంచి మిర్చి నూనె ఉత్పత్తిలో ప్రజలు అవస్థలు పడుతున్నారని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఏఇ భాస్కరవర్మ తెలిపారు. మేదరమెట్ల వద్ద 2013లో ప్రారంభించిన మిర్చి ఫ్యాక్టరీ నుంచి తొలినాళ్లలో 60 టన్నుల ఉత్పత్తి జరిగేదన్నారు. ప్రస్తుతం 100 టన్నుల ఉత్పత్తి చేసేలా యూనిట్ సామర్థ్యాన్ని ఫ్యాక్టరీ యాజమాన్యం పెంచిందన్నారు. ఈ క్రమంలో 40 టన్నుల మిరపకాయల పిప్పి బయటకు వస్తుందన్నారు. మిరపకాయల పిప్పి వినియోగంతోనే కోర్ రావడం, సమీప గ్రామ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. మిరపకాయల పిప్పి వినియోగిస్తున్నారని చెన్నై ఐఐటి బృందం గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయాలను బోర్డ్ ఉన్నతాధి కారులకు నివేదించామన్నారు.మిరప ఫ్యాక్టరీతో మా గ్రామ యువతకు ఉద్యోగాలొస్తాయని ఆశించామని, కానీ ప్రజల ప్రాణా లను బలిగొనేలా ఉందని గ్రామస్తులు మద్దాల సంజీవరావు, మన్నే సుధాకర్, కనుమూరి ప్రసాదరావు, లక్ష్మణ స్వామి, శ్రీనివాసరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, అంకారావు, సురేష్ బాబు తెలిపారు. మిర్చి నుంచి ఉత్పత్తి చేసే నూనె లీకేజ్ అవడం, కోర్ అధికంగా ఉండడంతో 20,000 మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటూ ఫిర్యాదు చేశారు. కాలుష్యం అధికంగా వస్తుందని ఫిర్యాదు చేసిన వారిపై ఫ్యాక్టరీ యాజమాన్యం దాడులు చేస్తుందని ఆరోపించారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే రసాయనాలతో ఎర్రబాలెం చెరువు కలుషితమై జంతువులు మృతి చెందుతున్నాయని వివరించారు. ఫ్యాక్టరీ వెనుక వైపున గుంతలు తీసి రసాయన వ్యర్థాలు బయటకు వదలడంతో సమీపంలోని పంట పొలాలు దెబ్బతింటున్నాయని చెప్పారు. ప్రజలు అవస్థలు పడుతున్నారంటూ ఫిర్యాదులు చేశారు. మెదరమెట్ల వద్ద పర్యావరణం పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో జి సూర్యనారాయణరెడ్డి, తహసిల్దార్ సుశీల, అనుబంధ శాఖల అధికారులు, గ్రామస్తులు, ఫ్యాక్టరీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి చదువుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

### టీడిపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు : జూన్ 29( ఆంధ్రపత్రిక ):** ప్రతి విద్యార్థి చదువుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా నేను బడికి పోతా కార్యక్రమాన్ని చేపట్టిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళా మాధవి తెలిపారు. శనివారం 35వ డివిజన్ పట్టాభిపురం మున్సిపల్ హై స్కూల్ నుంచి నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరై, ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు పట్టాభిపురం మెయిన్ రోడ్డులో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... విద్యార్థులను తిరిగి పాఠశా లల్లో చేర్పించేందుకు 'నేను బడికి పోతా' కార్యక్రమా నికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు బడిలో ఉండాలి రండి నేను బడికి పోతా అంటూ 6 నుంచి 14 సంవత్సరాలలోపు ప్రతి విద్యార్థి పాఠశాలల్లో చదువుకోవటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. అధికారులు ఇంటింటికి వెళ్లి పిల్లలను గుర్తిస్తున్నారు. పిల్లలు చదువుకుంటే కలిగే ప్రయోజనాలు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్,డిప్యూటీ డీయీవో వెంకటేశ్వరావు, ఎమ్ ఈ ఓ జ్యోతి రాణి, వీరబాబు, జెట్టిబాబు, నర్సింహా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కట్టలేరు ధ్వంసమైన బ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు (గంపలగూడెం) జూన్ 29 (ఆంధ్రపత్రిక):** తోట మూల.. వినగడప గ్రామాల మధ్యలో ఉన్న కట్టలేరు వంతెన గతంలో కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది అప్పట్లో వాహనాలు ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారింది అప్పటి వైసిపి ప్రభుత్వం వంతెన నిర్మాణం గురించి పట్టించుకోకపోవడంతో శనివారం తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కట్టలేరు ధ్వంసమైన బ్రిడ్జి ప్రాంతాన్ని అణువణువు క్షుణ్ణంగా పరిశీలించారు. గత వైసిపి ప్రభుత్వం కట్టలేరు బ్రిడ్జి నిర్మాణం పనులు చేపడతామని ప్రగల్భాలు పలికి కట్టలేరు కట్టకుండానే పాతాళంలోకి కట్ట కొట్టుకుపోయిందని ఆయన పేర్కొన్నారు. వంతెన నిర్మాణ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే శ్రీనివాసరావు వెల్లడించారు. వీరి వెంట ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లు ప్రతి ప్రత్యేక ప్రేమకథకు ఖచ్చితమైన సరిజోడి

### అద్భుతమైన ప్లాటినం లవ్ బ్యాండ్‌లతో మీ సంబంధాల మైలురాళ్లను జరుపుకోండి



**గుంటూరు , జూన్ 29( ఆంధ్రపత్రిక ):** ప్రతి ప్రేమ కథ ప్రత్యేకమైనది, తనదైన స్వంత భావోద్వేగాలు మరియు జ్ఞాపకాల కథను అల్లుకుని అది ఉంటుంది. మీ ప్రేమ ప్రామాణికతతో పాతుకుపోయినా, తిరుగులేని మద్దతుతో నిర్వచించబడినా, అసంపూర్ణతతో వేడుక జరుపుకున్నా, లేదా సాహసంతో వృద్ధి చెందినా, మీ బంధాన్ని ప్రతిబింబించేలా మరియు దానిని వేడుక జరుపుకునేలా రూపొంది ంచబడిన ప్రత్యేక ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ఉన్నాయి. ప్రేమ కు ప్రతిరూపంగా నిలిచే మెటల్‌తో కాకుండా ప్రత్యేకమైన ప్రేమ కథను జరుపుకోవడానికి మంచి మార్గం ఏముంటుంది ? 95% స్వచ్ఛ మైన మరియు అరుదైన ప్లాటినం, ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రేమకు అత్యుత్తమమైన చిహ్నంగా నిలు స్తాయి. వ్యక్తిత్వాన్ని గౌరవించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం, సాంప్రదాయ పాత్రలను అధిగమించడం వంటి ఆధునిక విలువలను కలిగి ఉంటుంది. 'మెటల్ ఆఫ్ లవ్' అని పిలవబడే ప్లాటినం, ప్రేమ మరియు ఐక్యత కు సంబంధించి యువతరం యొక్క వివరణను నిర్వచించే కొత్త–యుగం విలువలతో ప్రతిధ్వనిస్తుంది. ఈ సీజన్‌లో, ప్లాటినం లవ్ బ్యాండ్‌లు హృదయాలను ఆకర్షిస్తాయి మరియు ట్రెండ్‌లను సెట్ చేస్తున్నాయి. శాశ్వతమైన అందం, సాటిలేని మన్నికకు ప్రసిద్ధి చెందిన ప్లాటినం కలకాలం చక్కదనం మరియు సమకాలీన శైలిని కోరుకునే జంటల అవసరాలను తీరుస్తుంది. ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లను ఎంచుకోవడం అంటే సంప్రదాయం మరియు ఆధునికత యొక్క సమ్మేళనాన్ని స్వీకరించడం, మీ ప్రేమ చిహ్నాన్ని జీవితాంతం రమణీయంగా ఉండేలా చూసుకోవడం. ప్లాటినమ్‌లో సెట్ చేయబడిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌ల విషయానికి వస్తే, తాజా ధోరణులను గురించి ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ,"గ్లోబల్ ట్రెండ్‌ల ప్రభావంతో, ఎంగేజ్‌మెంట్ రింగ్‌లలో ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రాచుర్యం పొందాయి. కీలకమైన ట్రెండ్‌లలో సౌందర్యం, సంప్రదాయ మరియు సమకాలీన డిజైన్‌లను మిళితం చేసే ఆధునిక వింటేజ్ శాశ్వతమైన ప్రేమకు ప్రతీకగా ఉండే 'త్రీ స్టోన్' లేదా 'ట్రినిటీ' రింగ్‌లు మరియు సన్నిహిత సంబంధాల కోసం రెండు రత్నాలను జత చేయడంతోపాటు ప్రముఖులు ఇష్టపడే 'టోయ్ ఎట్ మోయి' శైలి కూడా రత్నాలను ఎంచుకుంటున్నారు. వజ్రాలకు మించి, వివిధ కట్‌లు, రంగులు మరియు డిజైన్‌లను అన్వేషించడం కూడా ఇటీవలి కాలంలో నగరవాసులు చేస్తున్నారు అని అన్నారు.

# జష్నే తాలీం ద్వారా ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు కృషి



**బాపట్ల, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** జష్నే తాలీం ద్వారా ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు కృషిచేయాలనీ బాపట్ల జిల్లా ఉర్దూ ఇన్స్పెక్టర్ నజ్మా ఖాతూన్ అన్నారు.బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఉర్దూ మీడియం పాఠశాలలో మైనార్టీ విద్యార్థులను చేర్పించడం కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం కోసం మూడు అంచెల విధానాన్ని సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.మైనారిటీ విద్యార్థుల గృహాలను సందర్శించి ,బడి ఈడు పిల్లలను గుర్తించి,విద్యకు గల ప్రాధాన్యత పై అవగాహన కల్పించి పాఠశాలలో చేరి విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం



**పొన్నూరు, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమా శంకర్ నేతృత్వంలో తన్నీరు కోటేశ్వరరావు జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు తన్నీరు రవీంద్ర సహకారంతో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని రైల్వే స్టేషన్, జనసాంద్రత ఉన్న ప్రదేశాలలో యాచకులకు, నిరాశ్ర యులకు అన్నదానం చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గుడివాడ పవన్ సంస్థ సభ్యులు చిలకపాటి సింహాద్రి, పండిటి గోపి భాస్కర్, వంశి, కృష్ణవేణి వాటర్ ప్లాంట్ అధినేత మల్లె పోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ప్రభుత్వంలో చదువుకు పెద్ద పీట



**బాపట్ల, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** తెలుగు దేశం ప్రభుత్వంలో చదువుకు పెద్ద పీట వేసి విద్యార్థులకు అన్నీ రకాలుగా సహకారం అందిస్తామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన వర్మ అన్నారు.శనివారంబాపట్ల మున్సిపల్ హై స్కూల్ నందు స్టూడెంట్స్ కీట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. భవిషత్తు రోజుల్లో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ లు నిరంజన్,ప్రసాద్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించమే లక్ష్యం



### రక్షిత మంచినీటి పథకం పరిశీలన - ప్లాంట్ నిర్వహణ పై ఎమ్మెల్యే ఆగ్రహం



**పొన్నూరు, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** పొన్నూరు పట్టణం నిడుబ్రోలు రక్షిత మంచినీటి పథకాన్ని శనివారం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ పరిశీలించారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 100 ఎక రాల విస్తీర్ణంలో మంచి నీటి చెరువును ఏర్పాటు చేయడం జరిగింది.గత కొంత కాలంగా సమ్మర్ స్టోరే జ్ పథకం నిర్వాహణ లో లోపం కనిపిస్తుంది. మంచినీటి ప్లాంట్ నిర్వహణలో సిబ్బంది పని తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.నాణ్యమైన తాగునీటిని పట్టణ ప్రజలకు అందించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు.మంచినీటి పథకంపై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని అదేశిం చారు.

# రసాయనిక సాగు వద్దు.. సేంద్రియమే ముద్దు

## విచ్చలవిడిగా ఎరువులు, పురుగు మందుల వాడకం పర్యావరణానికి చేటు




**తొట్టంబేడు, జూన్ 29( ఆంధ్రపత్రిక ):** వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, పురుగుమందులు విచ్చలవిడిగా వినియోగించడం వల్ల పర్యావరణానికి చేటు జరుగుతుందని.. భావితరాల భవిష్యత్తు నాశనం అవుతుందని వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (చిత్తూరు జిల్లా పి.కొత్తకోట) కళాశాల విద్యార్థులు పోతు గుంట అర్చన, సౌమ్య, భాగ్యలక్ష్మి అన్నారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు కింద కళాశాల విద్యార్థులు తొట్టంబేడు మండలం ఎగువ కొణతనేరిలో శనివారం పలువురి రైతుల పొలాల్లో పురుగు మందుల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. భారతదేశానికి పట్టు కొమ్మలైన పల్లె సీమల్లో ఎక్కువ శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. గతంలో సాంప్రదాయ పద్ధతుల్లో వ్యవసాయం జరిగేదని, ఇప్పుడు ఆధునికత వైపు రైతులు మళ్లడం శుభపరిణామమన్నారు. అయితే సాగులో రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం గత కొంతకాలంగా ఎక్కువైపోయిందని.. ఇది భూమి, జల, వాయు కాలుష్యానికి కారణం అవుతోందన్నారు. వీటి కారణంగా జీవవైవిధ్యంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని, జీవరాశుల పునరుత్పత్తి పైనా తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఇలాగే కొనసాగితే ముందు తరాల ఉనికే ప్రశ్నార్థకమవుతుందని, మానవ మనుగడే ప్రమాదంలో పడుతుందని చెప్పారు.

మన పూర్వీకులు వృక్ష సంబంధ వ్యర్థాలను ఉపయోగించి సేంద్రీయ ఎరువులు తయారు చేసి వాడేవారని, అప్పట్లో పండించిన పంటలను తిన్న ఆ తరాలన్నీ నిండు నూరేళ్ల ఆయుష్షుతో జీవనం సాగించారన్నారు.

కానీ ఇప్పుడు పండుతున్న ధాన్యం, కూరగాయలు, పండ్లు ఇలా అన్నింటి పైనా పురుగుమందుల అవశేషాలు ఉండటం వల్ల.. అవి జీవుల శరీరం లో తీవ్ర దుష్ప్రభావాలను చూపుతున్నాయన్నారు. అనూహ్యమైన రోగాలు, 60 ఏళ్లు నిండకుండానే మరణాలు సంభవిస్తుండటం ప్రమాద సంకేతాలను తెలియజేస్తోందన్నారు. రైతులు సేంద్రియ సాగు వైపు మళ్లాల్సిన అవసరాన్ని వారు గుర్తు చేశారు. అనంతరం రైతులకు జీవామృతం, సేంద్రియ ఎరువు సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 5న మంత్రి రాంప్రసాద్ రెడ్డి చౌడేపల్లికి రాక

## - టిడిపి జెండా ఆవిష్కరణకు శ్రీకారం



**చౌడేపల్లి, జూన్29 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఈనెల 5న చౌడేపల్లికు రానున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి(చిట్టి ) ఆధ్వర్యంలో విజయవంతం కోసం సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక మండల పరిపాలనా భవనంలో ఆయ న ప్రసంగిస్తూ, చౌడేపల్లి బస్టాండ్ నందు తెలుగుదేశం పార్టీ జండా ఆవిష్కరణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్, ఆధ్వ ర్యంలో నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తెదేపా నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాది రాజు ప్రదీప్ రాజు, లక్ష్మీపతి రాజు, ఆవుల రామ చంద్రయ్య, శ్రీధర్ రాజు (గిరి,) వేలూరు సుబ్రహ్మణ్యం, పంజానిపల్లి బాబునా యుడు, రెడ్డి ప్రసాద్, హరి, కార్తీక్, కరముల రాజేష్, కుమార్ రెడ్డి, మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజనాల పండుగపై సత్య ప్రమాణాల జోరు

## - దొంగలించబడ్డ సొత్తు లభ్యం





**చౌడేపల్లి,జూన్29(ఆంధ్రపత్రిక):**సత్యప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండపై శనివారం ప్రమాణాలతో మార్మోగింది. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి, ఆధ్వర్యంలో ప్రసన్న ఆంజనేయస్వామి, లక్ష్మీ నరసింహస్వామి లకు విశేష పూజలు అలంకరణ గావించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రమాణాలు చేసే వారితో బండ నిండింది పలు వురు ప్రమాణాలు చేయ గా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. కర్ణాటక రాష్ట్రం, సోమయాజులపల్లికి చెందిన భాస్కర్, ఇంట్లో గత 20 రోజుల క్రితం 25 గ్రాముల బంగారం దొంగలిం చబడింది. స్వామి వారి మహిమలు తెలుసుకున్న ఆయన అను మానితులను రాజనాల బండకు తీసుకొచ్చారు. స్వామివారి మహి మ తెలుసుకున్న అను మానితుల్లో ఒకరు ఎవరికి తెలియకుండా బంగారాన్ని భాస్కర్ ఇంట్లో పడేశారు. దీంతో స్వామివారి మహిమగా గుర్తించిన భాస్కర్ తన కుటుంబ సభ్యులతో వచ్చి ప్రసన్న ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు.

# పార్టీని బలోపేతం చేసేందుకు నడుమ బిగించాలి

## -వైసీపీ విస్తృత స్థాయి సమావేశం





**ఎమ్మిగనూరు. జూన్ 29 (ఆంధ్రపత్రిక):** నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా నడుమ బిగించాలని మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి. మాజీ పార్లమెంటు సభ్యులు వైసిపి నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వైస్సార్సీపీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి. వైసీపీ నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక ఆధ్వర్యంలో వైస్సార్సీపీ నాయకులు. కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుట్టా నీలకంఠ. వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ వై రుద్ర గౌడ్. మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి. బుట్టా ప్రతుల్. మాజీ రాష్ట్ర శాప్ నెట్వర్క్ ఛైర్మన్ మాచాని వెంకటేష్. మున్సిపల్ ఛైర్మన్ రఘు. వైస్ ఛైర్మన్. నజీర్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే. వైసీపీ నియోజకవర్గ ఇంచార్జీ మాట్లాడుతూ ప్రజాదరణతోనే వైఎస్సార్సీపీ కి 40 శాతం ఓట్లు వచ్చాయని పార్టీ శ్రేణులు ఎవరు అధైర్య పడ వద్దని అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. ప్రత్యర్థుల కూటమి తప్పుడు ప్రచారం మోస పూరిత హామీలను ప్రజలను మభ్యపెట్టి అధికారాన్ని చేపట్టారని విమర్శించారు. నాయకులు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. ఏ సమస్య వచ్చినా అండగా నేనున్నానన్నారు. అబద్ధపు ప్రచారం నమ్మ వద్దన్నారు.

అబద్ధ హామీలతో చంద్ర బాబు గద్దెనెక్కారన్నారు. టిడిపి కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చక పోతే ప్రజల పక్షాన నిలబడి తెలుగుదేశం పార్టీ అరాచకాలను ఎండగట్టి రానున్న స్థానిక ఎన్నికల్లో విజయఢంకా మ్రోగించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు. కో ఆప్షన్ మెంబర్, కౌన్సిలర్లు, ఇన్ ఛార్జులు, మైనార్టీ నాయకులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో తీర్పు..సుప్రీంకోర్టు తీర్పుతో సమానం

## 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్



**శ్రీకాళహస్తి ,జూన్ 29 (ఆంధ్రపత్రిక):** లోక్ అదాలత్ లో తీర్పు.. సుప్రీంకోర్టు తీర్పు తో సమానమని 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు.హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ధర్మారావు , అన్ని శాఖల ఉన్నతాధికారులు, బ్యాంక్ సిబ్బంది , పారా లీగల్ వాలంటరీలు, కోర్ట్ సిబ్బంది మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ... లోక్ అదాలతో ఇచ్చే తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని దీనికి తిరిగి అప్పీల్ లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్ష దారులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కోర్ట్ యందు పెండింగ్ లో ఉన్న అన్ని రకాల రాజీపడని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, లేబర్ కేసులు, సివిల్ కేసులు , కోర్టు వరకు వెళ్లని రాజీ పడదగిన తగాదాలు లోక్ అదాలత్ తో పరిష్కరించుకోవచ్చు అన్నారు.లోక్ అదాలత్ అవార్డు అప్పీలు లేని అంతిమ తీర్పు అని తెలిపారు.

# విద్యుత్ షాక్‌కు గురై పాడి ఆవు మృతి



**చౌడేపల్లి, జూన్ 28 (ఆంధ్రపత్రిక):** విద్యుత్ షాక్కు గురై ఆవు మృతి చెందిన సంఘటన చౌడేపల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మండలంలోని పంచాయతీ కేంద్రం ఆమిణిగుంట, చెందిన నాగమ ణికి, పాడి ఆవు ఉంది. ఈ క్రమంలో గ్రామంలోనే మంచినీటి సరఫరా చేసే స్కీం బోరుకు అమర్చి ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద పాడావు మేస్తూ ప్రమాదవశాత్తు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందింది. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవించే తమకు రూ 70000 విలువ చేయు పాడవు మృతి చెందడంతో, అపార నష్టం జరిగినట్లు బాధ్యత మహిళా రైతు నాగమణి వాపోయింది.

# భారత్ క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన ఆదిశంకర విద్యార్థులు



**గూడూరు,జూన్ 28 (ఆంధ్రపత్రిక):** స్థానిక ఆదిశంకర పాఠశాల విద్యార్థులు శనివారం భారతదేశ సౌతాఫ్రికా క్రికెట్ టీం తో ఫైనల్ మ్యాచ్ ఆడుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశా రు. పాఠశాల విద్యార్థులు ఆల్ ద బెస్ట్ ఆకారంలో ఏర్పడి భారత్ క్రికెట్ టీం శనివారం టి20 ప్రపంచ కప్ ను గెలవాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూపవతి మాట్లా డుతూ టి20 ప్రపంచ కప్ ఫైనల్లో సౌత్ ఆఫ్రికా పై భారతదేశం గెలిచి భారతదేశం త్రివర్ణ పతాకం ప్రపంచ పటం పైన మరోసారి వెలగాలని ఆకాంక్షించారు.

విద్యార్థులందరూ భారత్ క్రికెట్ టీంకు ఆల్ ద బెస్ట్ తెలియజేశారు. కెప్టెన్ రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ భార త ఆటగాళ్లందరూ బాగా ఆడి భారతదేశానికి టి20 ప్రపంచ కప్ తీసుకురావాలని 140 కోట్ల భారతీయుల కలను నెరవేర్చాలని ఆకా ంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లి కార్జున, ప్రశాంత్ , పాఠశాల పీఈటి మనోహర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా

# రూ. 1.16 కోట్ల ఆదాయం





**చౌడేపల్లి, జూన్29 (ఆంధ్రపత్రిక):** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయానికి హుండీ ద్వారా రూ. 1,16,21,723లు ఆదాయంగా సమకూరినట్లు ఆలయ ఈవో చంద్రమౌళి తెలిపారు. 65 రోజులకు గాను హుండీ లెక్కింపును నిర్వహించారు. నగదు తో పాటు 60 గ్రాముల బంగారం, ఒక కేజీ 220 గ్రాములు వెండిని, భక్తులు అమ్మవారికి కానుకలుగా సమర్పించారన్నారు. అదేవిధంగా రణభేరి గంగమ్మ ఆలయంలోని హుండీ ద్వారా రూ. 78,829లు ఆదాయంగా సమకూరిందన్నారు. వీటితో పాటు పలు విదేశీ కరెన్సీని భక్తులు అమ్మవారికి సమర్పించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ టెంపుల్స్ ఈవో మునిరాజా, ఆలయ అధికార, అర్చక సిబ్బంది, పోలీసు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం



**గూడూరు జూన్29(ఆంధ్రపత్రిక):** ప్రజా పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారమని సి.పి. ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జయ చంద్ర , వెంకటేష్ లు పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని సి.పి. ఎం కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సి.పి. ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జయచంద్ర, వెంకటేష్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రజా సమస్యల పరిష్కారా నికి అనునిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఎం అన్నారు. పాలక వర్గాల తప్పుడు విధానాలను ప్రజలలో ఎండగడుతూ దేశంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మా ద విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల ని దేశ సార్వభౌ మాధికారాన్ని రక్షించాలని పోరాడుతున్నామని తెలిపారు. పెరిగిన ధరలను నియంత్రించాలని సామా న్యులకు అందుబాటులో నిత్యవసర సరుకుల ధరలు ఉండేల చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ శ్రేణులను మరింత ప్రజా ఉద్యమాలలో ప్రజలకు అండగా ఉండేందుకు కార్యకర్తల్లో చైతన్యం నిం పేందుకు ఈ రాజకీయ తరగతులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశం లో గూడూరు సి.పి. ఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివ కుమార్ , సి. ఐ.టి.యు పట్టణ కార్యదర్శి సురేష్, సి.పి. ఎం సీనియర్ నాయకులు టి. వెంకటరామి రెడ్డి, అడపాల ప్రసాద్ , చంద్రయ్య, గుర్రం రమణయ్య, పాల్గొన్నారు.

# రాజీయే .. రాజ మార్గం..

## - ప్రిన్సిపల్ సివిల్ న్యాయ మూర్తి సులోచనా రాణి




**గూడూరు జూన్29(ఆంధ్రపత్రిక):**చట్ట ప్రకారం రాజీ చేసుకోగలిగిన కేసులన్నింటినీ మెగా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందని ప్రిన్సిపల్ సివిల్ న్యాయమూర్తి సులోచనా రాణి తెలిపారు.గూడూరు పట్టణంలోని కోర్టు భవన సముదాయ ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ అద్వర్యంలో మెగా లోక్ అదాలత్ జరిగింది. గూడూరు రెండో పట్టణ పరిధిలోని కోర్టు భవన సముదాయ ప్రాంగణంలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ అద్వర్యంలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ లో పలు కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి సులోచనా రాణి మాట్లాడుతూ..మెగా లోక్ అదాలత్ ద్వారా అనేక రకాల కేసులు పరిష్కరిస్తున్నామన్నారు. తద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం అందుతోందని తెలిపారు. ఇది గుర్తించి లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వీలైనంత వరకు కక్షి దారులు కేసులు పరిష్కరించుకోవాలని ఆమె వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ లోక్ అదాలత్ లో న్యాయమూర్తి లోక్ నాదం, న్యాయ వాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిదులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి





**రేణిగుంట: జూన్ 29,(ఆంధ్రపత్రిక):** శనివారం రేణిగుంట పట్టణం,లోని జ్యోతి నగర్ నందు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి పలు ప్రాంతాల్లో పర్యటించారు, ముఖ్యంగా పంచాయతీ పారిశుద్ధ్యం పై ఆమె దృష్టి పెట్టారు. రాబోవు వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్త వహించాలని మండల అధికారులతో ఆమె సమీక్షించారు. ముఖ్యంగా కాలువలు, రోడ్లు, వీధి దీపాలు ను పరిశీలించి వెంటనే మరమ్మత్తులు చేయాలనీ ఎంపీడీఓ కు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో చిరంజీవి, తెదేపా నాయకులు డిపి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాగేశ్వరరావు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ వల్ల ఫ్రిడ్జ్ పేలి అగ్ని ప్రమాదం

# లక్ష రూపాయల నష్టం





**యాదమరి, జూన్,29: (ఆంధ్రపత్రిక):** మండలంలోని కీనాటం పల్లి హరిజనవాడలో రాజగోపాల్ కు చెందిన ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం వల్ల ఫ్రిడ్జ్ పేలి అగ్ని ప్రమాదం సంభవిం చింది. శనివారం ఉదయం కీనాటం పల్లి పంచాయితీ కీనాటం పల్లి హరిజనవాడలో రాజగోపాల్ అనే వ్యక్తి ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం వల్ల ఫ్రిడ్జ్ పేలి ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మంటలు చెలరేగడంతో ఇంటిలోని వస్తువులు బీరువా, మంచం, గుడ్డలు కాలి బూడిదయ్యాయి. ప్రమాదంలో బీరువాలో దాచి ఉంచిన రూ, 20వేల నగదు తోపాటు వస్తువులు సామాగ్రి మంచం లక్ష రూపాయల వరకు నష్టం వాటిలినట్లు, ప్రభుత్వం ఆదుకోవాలని ప్రమాద బాధితుడు రాజగోపాల్ వాపోయాడు, స్థానికులు స్పందించి వెంటనే మంటల ఆర్పి, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో చిత్తూరు అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ తో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తి ఆర్పి వేసి అదుపులోకి తెచ్చారు.

# సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తి

## -విద్యార్థులకు పుస్తకాలు పంపిణి




**ఎమ్మిగనూరు. జూన్ 29 (ఆంధ్రపత్రిక):** మానవ సేవే మాధవ సేవా సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తి దాయకమని వైసిపి నాయకులు బుట్టా ప్రతుల్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కస్తూరిబా పాఠశాలల్లో 10వ తరగతిలో చదువుతున్న విద్యార్థినీలకు బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు బుట్టా ప్రతుల్ చేతుల మీదుగా 40 మందికి పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ ఎందరో అనాథ.పేద పిల్లలకు సహాయ సహకారాలు అందించడం వల్ల దేవుని ఆశీస్సులు వుంటాయన్నారు.

మానవత్వంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరో సేవలు అందించేందుకు ముందుకు రావాలి పేద విద్యార్థుల ముఖాల్లో సంతోషాన్ని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టా ఫౌండేషన్ మేనేజర్ చరిత, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

జ్యోతులను కలిసిన గుమ్మళ్ళదొడ్డి యువత

ఇథనాల్ ఇండస్ట్రీ

# ఉద్యోగాలు మాకే ఇవ్వండి



గోకవరం, జూన్ 29 (ఆంధ్రపత్రిక) : గోకవరం మండలం గుమ్మళ్ళ దొడ్డి గ్రామంలో నిర్మించిన ఇథనాల్ ఇండస్ట్రీ నందు స్థానిక యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రాధాన్యత కల్పించాలని ఆవిధం గా చర్యలు తీసుకోవాలని గుమ్మళ్ళదొడ్డి గ్రామ నిరుద్యోగ యువత జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తనయుడు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. శనివారం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాల యం నందు గుమ్మడిదొడ్డి గ్రామ టిడిపి నాయకులతో ఆయ నను కలిసి యువత తమ సమస్యలను విన్నవించారు. గ్రామంలో ఎంతో మంది నిరుద్యోగ యువత ఉన్నారని ఇథనాల్ ఇండస్ట్రీ నందు ఉపాధి అవకాశాలు కల్పించే పరిస్థితిలో తమ గ్రామానికి ప్రాధాన్యత ఇవ్వాలని, సంబంధిత ఇండస్ట్రీ యాజమాన్యంతో చర్చించి మేలు చేసే చర్యలు తీసుకోవాలని యువత కోరారు. ఈవిషయమై జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ, అక్కడున్న పరిస్థితులు తెలుసుకొని చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కోట సూరిబాబు, బొడ్డేటి శివాజీ, ఈది అశోక్, పెంటుమేను చిన్ని, జనసేన మండల కార్యదర్శి ఓరుగంటి సాయి నాయకత్వంలో గుమ్మళ్ళదొడ్డి గ్రామానికి చెందిన యువత చక్కిడాల పండు, బొడ్డేటి ప్రసాద్, గెడ్డం సుబ్రహ్మణ్యం, ఆళ్ల నగేష్, సూరిశెట్టి నరేంద్ర, ఏగి అప్పలరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో అక్రమాలు..

రికార్డులు తీసుకుని రావాల్సిందే..!!
సీతానగరం ఎండిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే
బత్తుల బలరామకృష్ణ తనిఖీ
జగన్ జక్కంపూడి ఫోటోలు ఉండటంపై మండిపాటు
తొలగించి.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
ఫోటోలు పెట్టాలని ఆదేశాలు



కోరుకొండ / సీతానగరం, జూన్ 29 (ఆంధ్రపత్రిక) : సీతానగరం మండలంలో పంచాయతీల్లో అక్రమా లపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతానగరం ఎండిఓ కార్యా లయం ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయన అధికారులు తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పలు పంచాయతీల్లో అవినీతి అక్రమాలు జరిగినట్లు తమకు సమాచారం ఉందని, అస్తవ్యస్తంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్వరం పంచాయతీలకు సంబంధించిన రికార్డులు తీసుకుని ఐదు రోజుల్లో నిర్వహించే సమీక్ష సమావేశానికి రావాలని ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో ఎండిఓ కార్యాలయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లో ఫోటోలు లేకపోవడాన్ని చూసి ఎమ్మెల్యే బత్తుల అధికారులను నిలదీశారు. ప్రభుత్వం మారినప్పటికీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాలపై ఫోటోలు ఏమిటని విమర్శించారు. తక్షణం జగన్, జక్కంపూడి రాజాల ఫోటోలు తొలగించి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు వలవల రాజా పలువురు నాయకులు ఉన్నారు.

సి ఏం చంద్రబాబుని కలిసిన

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప క్రిష్ణ



కొత్తవలస, జూన్ 29 ఆంధ్రపత్రిక: ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోంప క్రిష్ణ, శనివారం ఉదయం అమరా వతిలో తన అనుచరులతో కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రాబునాయుడుని, మంత్రి నారా లోకేష్ నీ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపినట్లునట్లు చరవానిలో పత్రికా విలేఖరులకు తెలిపారు.

జూలై 1వ తేదీ జరిగే

## పెన్షన్ల పంపిణీలో పాల్గొనండి

తెలుగుదేశం పార్టీ శ్రేణులకు బొడ్డు పిలుపు



కోరుకొండ, జూన్ 29 (ఆంధ్రపత్రిక): జూలై 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి పిలుపునిచ్చారు. మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్చార్జ్లు, అన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొనాలని తమ నియోజకవర్గంలోని అన్ని ఏరియాలలో కవర్ అయ్యే విధంగా కనీసం 10 గ్రామాలు వార్డులలో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసి (టెస్ట్ మోనియల్స్) సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు. జూలై 1వ తేదీ సోమవారం మొత్తం నాయకులందరూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపైనే ఉండాలని సూచించారు.

సొంత ఖర్చులతో

## ఉచిత యూనిఫామ్ అందచేత



అయినవిల్లి, జూన్ 29 ఆంధ్రపత్రిక : నరహరిశెట్టి వెంకట్రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల, మొదటి సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ దేవరపు శ్రీనివాసరావు, సివిక్స్ లెక్చరర్ బి. సామ్ అబెల్, తెలుగు లెక్చరర్ కె స్వర్ణ కుమారి సొంత ఖర్చులతో ఇవ్వడం జరిగింది, ఈ ఉచిత యూనిఫామ్ను డా. బి. ఆర్. అంబెడ్కర్ కోనసీమ జిల్లా డి. ఐ .ఇ .ఓ (వనము సోమశేఖర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి) చేతులు మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు ఇవ్వటం జరిగింది, ఈ కార్యక్రమంలో డి. ఐ .ఇ .ఓ మాట్లాడుతూ, ఈ కళాశాలలో ఉచిత యూనిఫామ్ గత 8 సంవత్సరా లు నుండి విద్యార్థినీ విద్యార్థులకు అందిస్తున్నారు. అని మరియు అదే విధంగా జిల్లా లో ప్రభుత్వ కళాశాలలో ఈ కళాశాలలో ఎక్కువ మొదటి సంవత్సర ప్రవేశాలు జరిగాయి అని అన్నారు కళాశాలలో ప్రధమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విదార్థులు, అనెం సాయి దుర్గ, కాలాడి దుర్గ భవాని, గిడ్ల సింధులను అభినందిచారు, ఈ కార్యక్రములో, కళాశాల ప్రిన్సిపాల్ దేవరపు శ్రీనివాస రావు, సివిక్స్ లెక్చరర్ బి. సామ్ అబెల్, తెలుగు లెక్చరర్ కె స్వర్ణ కుమారి, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రాజానగరం నియోజకవర్గ వైకాపా సమావేశం



కోరుకొండ, జూన్ 29 (ఆంధ్రపత్రిక) : రాజానగరం నియోజకవర్గ వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ సమా వేశం ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి రాజానగరం ఎమ్ ఎఫ్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించనున్నారు. ఈసమావేశం తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో జరగనుంది. రాజానగరం నియోజక వర్గం సంబంధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రాజానగరం నియోజక వర్గానికి సంబంధించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, హాజరు కావాలని రాజానగరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

## దినేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్కు విరాళం



అయినవిల్లి, జూన్ 29 (ఆంధ్రపత్రిక): తెనాలి-పెదరావూరు వాస్తవ్యులు దవులూరి బ్రహ్మ లక్ష్మి మరియు కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారిని దర్శించి శ్రీ విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్టనకు రూ. 1,00,101/-లు విరాళముగా ఇచ్చినారు. వీరికి అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామివారి చిత్రపటమును, ప్రసాదములను అందజేసినారు.

శ్రీరంగపట్నం బురద కాలువ పనులు

## పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల



కోరుకొండ, జూన్ 29 (ఆంధ్రపత్రిక) : రైతాంగానికి సాగునీరు సకాలంలో అందించి, వ్యవసాయాన్ని పండగ చేయడమే తన లక్ష్యమని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఉద్ఘాటించారు. శనివారం శ్రీరంగపట్నం బురద కాలువ పనులను ఆయన పరిశీలించారు. కాలువ పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అన్నదాతలు ఎటువంటి ఇబ్బందులు, కష్టాలు పడకూడదన్నదే తన ఉద్దేశం అన్నారు. బురద కాలువ పనులను వేగవంతంగా చేసేలా అధికారులకు ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎన్డీఏ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ

## అభినందన సభకు ఎమ్మెల్యే బత్తుల



కోరుకొండ / సీతానగరం, జూన్ 29 (ఆంధ్రపత్రిక) : సీతానగరం మండల విద్యాశాఖ అధికారి 2 తాతపూడి ముత్యాలు ఉద్యోగ విరమణ సత్కార సభకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా అభినందన సభలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా విద్యా రంగానికి విశిష్ఠ సేవలు అందించి ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంతో పాటు మండల విద్యాశాఖ అధికారిగా ఉపాధ్యాయులందరికీ మార్గదర్శకుడిగా నిలిచిన వారి సేవలను కొనియాడి శాలువాతో ఘనంగా సత్కరించారు. ముత్యాలు ఉద్యోగ విరమణ అభినందన సత్కార సభ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావు, పలువురు అధికారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే వెంట సీతానగరం మాజీ జెడ్పిటిసి వలవల రాజా, కరిచర్ల విజయశంకర్, మట్ట వెంకటేశ్వరరావు, కిమిడి శ్రీరామ్, ఎన్ డి ఏ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## చేయూత సొమ్ము హుష్ కాకేనా?

ప్రభుత్వం మారితే అర్థాంతరంగా పథకం రద్దేనా!
సొమ్ము అందుకున్నవారిలో ఆనందం,అందని వారిలో ఆవేదన.
లబోదిబో మంటున్న చేయూత లబ్ధిదారులు.



వేపాడ,జూన్29(ఆంధ్రపత్రిక): తప్పు ఎవరు చేసినా తప్పే.ప్రభుత్వం అమలు చేసే పథకం అర్హులందరికీ అందాలి.అధికారంలో ఎవరు ఉన్నా ఆ పథకాన్ని అమలు చేసే బాధ్యత వారు తీసుకోవాలి.నిజానికి ఓట్లేసేది పేదలే,ఏ పార్టీని అయినా అధికారంలోకి తీసుకు వచ్చేది పేదల ఓట్లే.ఓట్లున్న ధనికులు డబ్బులు ఖర్చు చేసేందుకు సిద్ధపడతారు తప్ప క్యూ లైన్లో నిలబడి ఓట్లేసేందుకు సిద్ధపడరు.ఇది జగమెరిగిన సత్యం. ఇటువంటి పరిస్థితుల్లో అధికారంలోకి ఏ ప్రభుత్వమైనా పార్టీలకు అతీతంగా పథకాలు అమలు చేయాలి.పేదలకు అండగా నిలబడి న్యాయం చేయాలి.కానీ ప్రస్తుత టీడీపీ ప్రభుత్వంలో ఏం జరుగు తుందో తెలీదు గాని పేదలకు మాత్రం అన్యాయం జరుగుతోందనడంలో సందేహం లేదు. వివరాల్లోకి వెళ్తే వైసీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పథకాలు అమలు చేశారన్న సంగతి అందరికీ తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల ముందు,ఎన్నికల కోడ్ అమలు చేసే ముందు అప్పటి సిఎం జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి మహిళల అభ్యున్నతి కోసం చేయూత పథకం అమలు కోసం బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో రూ 18వేల 750రూపాయలు జమ చేసినట్లు ప్రకటించారు.మహిళలంతా ఎంతగా నో ఆనందం వ్యక్తం చేశారు.కానీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడం,ఓట్ల లెక్కింపు కూడా జరిగి పోవడం, వైసీపీ పార్టీ ఓటమి చెంది టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం అన్నీ చక చక జరిగి పోయిన విషయం అందరికి తెలిసిందే.కానీ జగన్ బటన్ నొక్కి నెలలు గడుస్తున్నా చేయూత పథకం సొమ్ము సగం మందికి మాత్రమే పడడంతో పథకం అందని మహిళలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రజామోదం మేరకు 164 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుని పార్టీలకు అతీతంగా పథకాలు మంజూరు చేయా ల్సిన పాలకులు సగం మందిని సంతోష పెట్టి మిగిలిన సగం మంది లబ్ధిదారులను నిరుత్సాహ పర్చడం ఎవరికీ తగదు.ఇప్పటికైనా పాలకులు స్పందించి మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి మాదిరిగా పార్టీలు చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని చేయూత లబ్ధిదారులు కోరుతున్నారు.

సీతానగరం జడ్పీ హైస్కూల్

## ఎమ్మెల్యే అకస్మిక తనిఖీ



కోరుకొండ / సీతానగరం, జూన్ 29 (ఆంధ్రపత్రిక) : సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో విద్యా ర్థులకు ఏ విధంగా విద్యాబుద్ధులు చెబుతున్నారు? విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు. తరగతి గదులు, మరమ్మతులకు సంబంధించిన అంశాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈసందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రధాన ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను రాజీ పడకుండా అందించాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వంతో భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులు పైన ఉంటుంద న్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఆయన వెంట పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు ఉన్నారు.

పాఠశాల పరిసరాలను

## పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వేపాడ,జూన్29(ఆంధ్రపత్రిక): పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడ కుండా ఉండాలని మండల విద్యాశాఖ అధికారిబాల భాస్కరరావు అన్నారు. మండలంలోని కరక వలస మండల ప్రజా పరిషత్ పాఠశాల,సోంపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యా శాఖ అధికారి పి.బాల భాస్కరరావు శనివారం ఉదయం ప్రార్థన సమయంలో సందర్శించారు. ముందు గా ఆయన కరకవలస ఎంపీపీ పాఠశాల పరిసరాలను పరిశీలించారు.కీటక జనిత వ్యాధులైన మలేరియా,డెంగ్యూ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాఠశాల పరిసరాలను అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.విద్యార్థులు తమ పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు.అనంతరం ఆయన సోంపురం జడ్పీ హై స్కూల్ ను సందర్శించే పాఠశాలలో రికార్డులను తనిఖీ చేశారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించి,వారితో చతుర్విధ ప్రక్రియలను చేయించారు.పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ, ఎన్రోల్మెంట్ డ్రైవ్ తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే వీలుపర్తి గ్రామపంచాయతీలోని వెల్దాం ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలను,సందర్శించి,పాఠశాల పరిసరాలను, విద్యార్థులు ఉపయోగించే టాయిలెట్స్ ను పరిశీలించారు.అదేవిధంగా 5వ తరగతి విద్యార్థుల పఠన ప్రతిభను పరిశీలిస్తూ ఏ దేశమేగినా అనే పాటను చదివించడం జరిగింది.అలాగే విద్యార్థుల ప్రతిపను పరిశీలించారు.అదేవిధంగా మండల విద్యా శాఖ అధికారి 1 జి.జగదీశ్వరరావు నీలకంఠ రాజపురంలోనిఎంపీపీయూ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ రాజు, అధ్యాపకులు బి.రమేష్ తదితర సీఆర్పీలు పాల్గొన్నారు.



# కొంటగట్టును దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్



ఒంగోలులో దక్షిణ బైపాస్ సెంటర్ దగ్గరలోని పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి.



ఒంగోలులోని ప్రకాశం భవనంలో ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తమిమ్ అన్సారియాని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి.

## ఈవీఎం, వీవీప్యాట్లకు కట్టుదిట్టమైన

# భద్రత

### గోదామును తనిఖీ చేసిన సీఈవో ముఖేష్ కుమార్ మీనా, కలెక్టర్ డా.జి.సృజన



**విజయవాడ, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ గోదాము భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. శనివారం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. సమన్వయ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను క్షుణ్నంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్నంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మూడు నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదామును త్రైమా



సిక తనిఖీల్లో భాగంగా నిశితంగా పరిశీలించినట్లు వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తతతో ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈవీఎం, వీవీ ప్యాట్ల గోదాము తనిఖీ ప్రక్రియలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులతో పాటు వై.రామయ్య (తెదేపా)బీ వై. ఆంజనేయ రెడ్డి, ఎల్.శివరామ ప్రసాద్ (వైఎస్ఆ ర్‌సీపీ)బీ బి.కిరణ్ (ఐఎన్‌సీ), వై.కృష్ణకిషోర్ (నవతరం పార్టీ) తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ అనుసంధానం ద్వారా దళారీ వ్యవస్థ నియంత్రణ

### టీటీడీ ఇఓ జె.శ్యామలరావు

**తిరుమల, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** శ్రీవారి భక్తులకు టీటీడీ అందిస్తున్న ఆన్లైన్ అప్లికేషన్ సేవలకు ఆధార్ ను లింక్ చేయడం ద్వారా పారదర్శకతతో పాటు దళారీ వ్యవస్థను నియంత్రించేందుకు వీలవుతుందని టీటీడీ ఇఓ జె.శ్యామలరావు చెప్పారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో శనివారం యుఐడిఎఐ (ఆధార్ సంస్థ) నుండి విచ్చేసిన అధికారులు, టిసిఎస్ జియో, టీటీడీ ఐటి విభాగంతో ఇఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ, ఇదివరకే టీటీడీ దర్శనం, వసతి, ఆర్జిత సేవలు, శ్రీవారి సేవ తదితర సేవలను ఆన్లైన్ ద్వారా భక్తులు బుక్ చేసుకునేందుకు వీలు కల్పిస్తోందన్నారు. అయితే ఈ అప్లికేషన్ల ద్వారా కూడా దళారుల బెడద తప్పడం లేదని, వాటిని నియంత్రించడానికి ఆధార్ లింక్ చేసేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఐటి అధికారులను ఈవో ఆదేశించారు. ఇందుకు సంబంధించి యుఐడిఎఐ అధికారుల సహకారాన్ని తీసుకోవాలన్నారు. ఆధార్ ద్వారా యాత్రికుల యొక్క గుర్తింపు, పరిశీలన, బయోమెట్రిక్ వెరిఫికేషన్ ఎలా చేయాలి, ఆధార్ డూప్లికేషన్ ఎలా నిరోధించాలి తదితర అంశాలపై ఆయన చర్చించారు. అంతకుముందు యుఐడిఎఐ అధికారులు ఆధార్‌ను ఏ విధంగా అప్లికేషన్లకు లింక్ చేయవచ్చు, తదితరాంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో యుఐడిఎఐ డిప్యూటీ డైరెక్టర్ సంగీత, అధికారులు శ్రీనివాస్, రాజశ్రీ గోపాల కృష్ణ, అనుకూర చౌదరి, సంజీవ్ యాదవ్, టీటీడీ జేఈఓలు



వీరబ్రహ్మం, గౌతమి, సివి అండ్ ఎస్ఓ నరసింహ కిషోర్, రవాణా విభాగం జనరల్ మేనేజర్ శేషారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు

### ఘనంగా బిజెపి నాయకులు పోతిన వెంకటేశ్వరరావు

# జన్మదిన వేడుకలు

**విజయవాడ పశ్చిమ , జూన్ 29, (ఆంధ్రపత్రిక) :** బిజెపి సీనియర్ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు శనివారం సాయంత్రం కొత్తపేట దూది ఫ్యాక్టరీ వీధిలోని ఆయన స్వగృహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ఎన్డీఏ కూటమి



నాయకులు,కార్యకర్తలు విచ్చేసి పోతినకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువలతో సత్కరించి అభినంద నలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల మనిషి, రాజకీయ దురంధ రుడైన పోతిన వెంకటేశ్వరరావు నిండు నూరేళ్ల ఆయురారోగ్య ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాం క్షించారు. ఈ సందర్భంగా పోతిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి విజయం తనలో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వై.సుజనా చౌదరి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, అబ్దుల్ ఖాదర్ , దాడి అప్పారావు, దుర్బేసుల హుస్సేన్, ప్రముఖ న్యాయవాదులు గోగుశెట్టి వెంకటేశ్వరరావు, రాంపిళ్ళ శ్రీనివాసరావు, చిట్టినగర్ అమ్మవారి దేవస్థానం కమిటీ గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, రాంపిళ్ళ శ్రీనివాసరావు మాస్టారు, భరత్ ,పోతిన అచ్యుతరావు, పోతిన అవినాష్, దొడ్ల రాజా, బి శివకుమార్ పట్నాయక్, తంగెళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

### సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన

# అచార్య యార్లగడ్డ



**విజయవాడ, జూన్ 29 (ఆంధ్రపత్రిక) :** ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరును పునరుద్ధరించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, పద్మ భూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. అధికారం లోకి వచ్చిన మరుక్షణమే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవటం అభినందనీయమన్నారు. ఈ మేరకు శనివారం విజయవాడలో ఒక ప్రకటన విడుదల చేసారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరును వైఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌గా మార్చడంపై కలత చెంది, నిరసన వ్యక్తం చేస్తూ అధికార భాషా సంఘం చైర్మన్ పదవితో పాటు హిందీ అకాడమీ, తెలుగు అకాడమీ చైర్మన్ పదవులకు లక్ష్మీప్రసాద్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ఎన్టీఆర్‌కు భారతరత్న తీసుకువస్తామన్న సీఎం ప్రకటనను యార్లగడ్డ స్వాగతించారు. ఆరోగ్య విశ్వవిద్యాలయంకు పేరును పునరుద్ధరించటంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై.సత్యకుమార్ సైతం వేగంగా స్పందించారని సంతోషం వ్యక్తం చేసారు. ప్రపంచ వ్యాప్తంగా హిందీ భాష ప్రాముఖ్యతను చాటిచెప్పడంతోపాటు ఐక్యరాజ్యసమితిలో అధికార భాషల్లో ఒకటిగా మార్చడమే విశ్వ హిందీ పరిషత్ లక్ష్యం అని అచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ సందర్భంగా అన్నారు. హిందీ భాషకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు పరిషత్ కృషి చేస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో హిందీని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ తనవంతు సహకారం అందిస్తున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు హిందీ నేర్చుకోవాలని వైఎల్‌పి విజ్ఞప్తి చేసారు. భవిష్యత్తులో హిందీలో కూడా చట్టాలు వస్తాయన్నారు. రాజకీయాల గురించి మాట్లాడు తూ, రాజకీయాల్లో హత్యలు ఉండవు, ఆత్మహత్య లే ఉంటాయన్న ఆర్యోక్తి, వైఎస్సార్‌సీపీ విషయం లో నిజం అయ్యిందన్నారు. స్వయంకృత అపరాధమే ఈ పరిస్థితికి కారణమన్నారు.

**ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరు పునరుద్ధరణపై అభినందన**

**ఎన్టీఆర్‌కు భారత రత్న తీసువస్తామన్న సిఎం ప్రకటన అత్యుత్తమం**

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com